# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

డిసెంబర్ - 2016

సంపుటి- 42 సంచిక : 12



## సంపాదక వర్గం

**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**

**జి.ప్రభాకరవర్మ**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| చెన్నుపాటి ఆశయాలకు... | -05 |
| హోరెత్తిన జంతర్ మంతర్ | -06 |
| విప్లవ యోధుడు ఫైడెల్ కాస్ట్రో | -07 |
| వలస పాలనలో ఉపాధ్యాయుడు | -09 |
| క్లాస్‌రూమ్ | -11 |
| నగదు రహిత వ్యవస్థ.... | -13 |
| ఉద్యోగులు - ఆదాయపు పన్ను | -15 |
| జిల్లాల కౌన్సిల్ సమావేశాలు | -17 |
| ప్రశ్నోత్తరాలు | -19 |
| అవిశ్రాంతి యోధుడు .... | -27 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | -28 |
| సదస్సులు - సమావేశాలు | -30 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -34 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ` 1250-00 |
| 5 సం॥ చందా | : | ` 650-00 |
| సం॥ చందా | : | ` 150-00 |
| విడిప్రతి | : | ` 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBINO534641**



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2573763
Website: www.aputf.org
E-mail: ikyopadhyaya1975@gmail.com


# పెద్దనోట్ల రద్దు ఏవరి కోసమో?

దేశంలో అవినీతి పెరిగిపోయింది. దేశ అభివృద్ధికి ఉపయోగ పడాల్సిన మనీ "బ్లాక్ మనీ"గా మారి విదేశాల్లో మూలుగుతోంది. నల్లధనం వెనక్కి రప్పించి దేశ ప్రజలందరి ఖాతాలో జమ చేస్తాం. ఇది ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ నాయకత్వంలో బిజెపి ఇచ్చిన వాగ్దానం. కాని ఇప్పుడు ప్రజలు తమ ఖాతాలోని తమ సొమ్ము డ్రా చేసుకోవడానికే రాత్రి , పగలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద నోట్లు రద్దు చేస్తూ నవంబర్ 8న ప్రధాని చేసిన ప్రకటన దేశాన్ని కుదిపివేసింది. రోజులు గడిచే కొద్దీ పరిస్థితి మెరుగుపడాల్సింది పోయి, మరింత అధ్వానంగా మారుతోంది. రెండు; మూడు రోజుల్లో పరిస్థితుల సద్దుమణుగుతాయని ప్రధాని ప్రకటిస్తే ఇప్పుడు ఆర్థిక మంత్రి ఒకటి, రెండు త్రైమాసకాలకు సర్దుకుంటుందని చెప్పడం చూస్తే దీని ప్రభావం దీర్ఘకాలమే ఉండేలా కనబడుతోంది.

సాధారణ ప్రజలు రోజువారీ అవసరాలకే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల మొదటి తేదీ జీతాలను చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేసినా ప్రభుత్వంలో స్పందన లేదు. నల్లధనం దాచుకున్న వ్యక్తులు ఎవరు క్యూలలో కనబడటం లేదు. కాని సామాన్య ప్రజలు పనులు మానుకొని, ఉద్యోగులు సెలవులు పెట్టి ఏటిఎంల చుట్టు తిరుగుతున్నారు. క్యూలో నిలుచుని 70మంది దాకా మరరణించినట్లు తెలుస్తోంది.

నోట్ల రద్దు కష్టాలు కొనసాగుతుండగానే ప్రజలు దాచుకున్న బంగారం లెక్కలు చెప్పాలని మరో ప్రకటన ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తోంది.

నా సిఫార్సుతోనే 500,1000 నోట్లు రద్దు చేశారని ప్రకటించి ముఖ్యమంత్రి ప్రజల్లో వ్యతిరేకతను చూపి నగదు రహిత లావాదేవీలు జరపండని ప్రచారం చేస్తున్నారు. ఇది ఒక్క రోజులో జరిగే మార్పుకాదు.

నగదు రహిత లావాదేవీలతో ప్రతి చిన్న వ్యాపారి, సామాన్య ప్రజలు జరిపే లావాదేవీలు బ్యాంకుల ద్వార రికార్డులకెక్కి టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. లక్షల కోట్లు వ్యాపారాలు చేసేవారు, బ్యాంకుల్లో అప్పులు చేసి ఎగవేసిన వారు, కార్పొరేట్ కుబేరులకు ప్రతి యేటా లక్షల కోట్లు రాయితీలు ఇస్తున్నారు. ఏ రూపంలో చూసినా సామాన్యుడే నష్టపోతున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వాలు చేసిన హడావిడి నిర్ణయాల వల్ల ఏర్పడిన సమస్యలకు ఉపశమన చర్యలు చేపట్టాలి. వేతన జీవులకు ప్రత్యేక కౌంటర్ ద్వారా లేదా నగదు రూపంలోగాని చెల్లించాలి. ☯

# జాతీయం అంతర్జాతీయం

## నోట్లరద్దు - సామాన్యుడిపై అప్రకటిత యుద్ధం!

నవంబర్ 8 నుండి 500,1000 నోట్ల రద్దు నల్లధనంపై యుద్ధంగా లేదు, సామాన్యుడిపై అప్రకటిత యుద్ధంగా ఉంది. దీనిపై ప్రొ॥ ప్రభాత్ పట్నాయక్ ఇలా స్పందించారు. "ఒక దున్నపోతు పూల తోటను నాశనం చేస్తున్నట్లుగా ఇది భారత ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తుంది. ప్రపంచ బ్యాంకు అధ్యయనం ప్రకారం నల్ల ఆర్థిక వ్యవస్థ పరిమాణం మొత్తం ఆర్థిక వ్యవస్థలో నాల్గవ వంతు వుంటుంది. అంటే 35 లక్షల కోట్లు. నోట్ల రద్దుతో ఎక్కువలో ఎక్కువగా 3.5లక్షల కోట్లు నిర్వీర్యం అవుతుంది. ఇది నల్ల ఆర్థిక వ్యవస్థకు శరాఘాతం అవుతుందనుకోవడం మూర్ఖత్వం అవుతుంది"

అమర్త్యాసేన్ అయితే దీన్ని "నిరంకుశ చర్య"గా అభివర్ణించారు. కొంతకాలంగా అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థను మోడీ మళ్ళీ వెనక్కి తీసుకెళ్ళారన్నారు. గతంలో నల్లధనాన్ని వెలికి తీసుకు వస్తానన్న మోడీ మాటల్లో పురోగతి లేదు. నోట్ల రద్దు నేపథ్యంలో మోడీ ఇస్తున్న హామీలదీ ఇదే స్థితి అన్నారు. నోట్ల రద్దుతో నల్లధనం బైటకొస్తుందని తాను భావించడం లేదన్నారు.

రోజువారీ కూలిపని చేసుకొని బ్రతికేవాళ్ళు, వ్యవసాయ దారులు, మత్స్యకారులు, చిన్న వ్యాపారులు తదితరులు నగదుపై ఆధారపడి జీవిస్తుంటారు. నగదు దిగ్బంధనంతో వీరంతా గిలగిలలాడి పోతూ వుంటే మోడీ గారు "పేదలు హాయిగా నిద్రపోతున్నారు, ధనవంతులు నిద్ర మాత్రల కోసం వెతుక్కొంటున్నారు" అంటూ జోకేశారు. ఈ ఎకసెక్కానికి నవ్వాలో, ఏడ్వాలో, "ఎవ్వరికోసం ఇదంతా" అని ఎదిరించాలో తేల్చుకొనే తీరికలేక బ్యాంకుల దగ్గర పడిగాపులు కాస్తున్నాడు సామాన్యుడు.

## భారత్‌లో 17%మందే ఇంగ్లీషు మీడియంలో

దేశంలో 17%మంది విద్యార్థులు మాత్రమే ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నట్లు మానవ వనరుల మంత్రి లోకసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇటీవల విడుదలైన English Proficiency Survey భారత్ 22వ స్థానంలో (గతంకంటే రెండు స్థానాలు వెనుక) వున్నట్లు తెల్పిన నేపథ్యంలో మంత్రి జవాబిస్తూ "దేశంలో 49%మంది హిందీ మీడియంలో చదువుకొంటున్నారు. రాష్ట్ర భాషల్లో చదివే విద్యార్థులు 33%మంది వున్నారు. దేశం మొత్తంగా చూస్తే హిందీయే ప్రధాన మీడియంగా వుంది" అన్నారు.

మన దేశంలో తమిళనాడు తప్ప అన్ని రాష్ట్రాల్లో త్రిభాషా సూత్రం అమలవుతోంది. బీహార్‌లో ఇంగ్లీషు మీడియం చదివే విద్యార్థులు తక్కువగా (3%) వున్నారు. జమ్మూ కాశ్మీర్, ఉత్తరాది రాష్ట్రాల్లో ఇంగ్లీషు మీడియం చదివే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా వుంది.

ఇదిలావుండగా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ "శిక్షా సంస్కృతి ఉద్ధన్ న్యాస్" దేశమంతా ఇంగ్లీషు, రాష్ట్ర భాషలు కాకుండా హిందీ మీడియం మాత్రమే ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని నూతన విద్యా పాలసీ కమిటీకు తెలిపింది. అన్ని విదేశ భాషల్ని పాఠ్య ప్రణాళిక నుండి తొలగించాలని కూడా సూచించింది.

## 5,8 తరగతులకు పబ్లిక్ పరీక్షలు - కేంద్రం ఆలోచన

అభ్యసన సామర్థ్యాలు పెంచాల్సిన అవసరం వుందంటూ సర్వేలు తెలుపుతున్న నేపథ్యంలో 5,8 తరగతులకు సంవత్సరాంత పరీక్షలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. 3,5,8,10 తరగతుల విద్యార్థుల అభ్యసన స్థాయిలపై NCERT జరిపిన సర్వే విద్యా ప్రమాణాలు పెంచాల్సిన అవసరాన్ని తెలిపిందని మానవ వనరుల సహాయమంత్రి ఉపేంద్ర కుష్వాహ్ రాజ్యసభలో తెలిపారు. పిల్లల అభ్యసన స్థాయిలు సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధ వాతావరణం, స్కూల్ వసతులు, ట్రైన్డ్ టీచర్లు లాంటి అనేక అంశాల మీద ఆధారపడి వుంటాయని సర్వే తెలిపినట్లు మంత్రి చెప్పారు. విద్యా హక్కు చట్టం ప్రకారం సంవత్సరాంత పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం లేదు. సిసిఇ పద్ధతిలో విద్యార్థిని పరీక్షించాలి. "నాన్ డిటెన్షన్" పాలసీ ప్రకారం 8వ క్లాసు వరకూ ఏ పరీక్షా లేకుండా పాస్ చేయాలి. అయితే అక్టోబరులో CABE (Central Advisory Board of Education) నాన్‌డిటెన్షన్ పాలసీని సవరించి రాష్ట్రాలు 5,8 తరగతులకు పరీక్షలు నిర్వహించుకొనేందుకు అనుమతించింది.

## విద్యాశాఖ కార్యదర్శి బెస్టీ డివోస్ ఆందోళనలో అమెరికా ఉపాధ్యాయ సంఘాలు

అమెరికా కొత్త ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శిగా బెస్టీ డివోస్‌ను నియమించడం పట్ల అక్కడి ఉపాధ్యాయ సంఘాలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకూ ప్రభుత్వ విద్యారంగం సాధించిన విజయాలు ఈ నియామకంతో ఒక పద్ధతి ప్రకారం నాశనం చేయబడతాయని భావిస్తున్నారు. మిచ్‌గాన్ బిలియనీర్ అయిన డివోస్‌కు గతంలో ప్రభుత్వ విద్యకు వ్యతిరేకంగా కార్పొరేట్ విద్యా విస్తరణకు తోడ్పడిన చరిత్ర వుంది. విద్య ప్రైవేటీకరణ కేటాయింపులు తగ్గించి ప్రభుత్వ విద్యను నాశనం చేయడం లాంటి కొత్త ప్రభుత్వ ధోరణికి ఈ నియామకం సంకేతంగా కనిపిస్తోందని AFT అధ్యక్షులు రాండీ పేర్కొన్నారు. ఎక్కువమందికి ఏ మంచి జరుగుతోందో అది కోల్పోయే ప్రమాదముందన్నారు. ఓచర్ల విధానం ద్వారా "స్కూల్ ఛాయిస్" అనే దాన్ని ముందుకు తెచ్చి ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసే పరిస్థితి రానుందన్నారు.

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. ఇందుకోసం **"పాఠకుల అభిప్రాయాలు"** శీర్షికకు మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా ....."ఐక్యఉపాధ్యాయ"**, యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

# ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు


# చెన్నుపాటి ఆశయాలకు పునరంకితమవుదాం




ఎన్.కుమార్ రాజా
ఐక్యఉపాధ్యాయ
ప్రధానసంపాదకులు


సమాజాభివృద్ధికి తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల జయంతులు, వర్ధంతులు జరుపుకొని వారి ఆశయాలను నెమరువేసుకుంటూ ముందుకు సాగడం ఉద్యమాల సాంప్రదాయం. వీటిని కొందరు మొక్కుబడిగా జరుపుతారు. యుటియఫ్ దీనిని కర్తవ్యంగా భావిస్తుంది. వర్తమానంలో ఉద్యమించాలంటే చరిత్ర పరిజ్ఞానం ఉండాలి. వాటి పాఠాలతో గుణపాఠాలతో ముందుకు సాగాలి.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి జీవితం ఉద్యమాలకు అంకితం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినా ప్రభుత్వం అనుమతి లేకుండా ఉపాధ్యాయులు సంఘాలు పెట్టుకోరాదనే చట్టాలను 1952 వరకు అమలు జరిపారు. దానికి వ్యతిరేకంగా చెన్నుపాటి మద్రాసు హైకోర్టులో రిట్ వేశారు. ఆ కోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. సంఘాలు పెట్టుకోవడం రాజ్యాంగపరంగా లభించిన ప్రాథమిక హక్కని, దానికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని తీర్పు చెప్పింది. ఈ తీర్పువల్ల దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంఘం పెట్టుకునే స్వేచ్ఛ లభించింది. అందుకే చెన్నుపాటి ఉద్యమ పితామహుడయ్యాడు. ఆయన వేసిన ఉద్యమ బీజమే నేడు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది.



చెన్నుపాటి 1910 జనవరి 10న గుంటూరులో జిల్లా చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామంలో జన్మించారు. హయ్యర్‌గ్రేడ్ ట్రైనింగ్ పూర్తి అయిన తర్వాత సాధారణ హయ్యరు గ్రేడు టీచరుగా జీవితాన్ని ప్రారంభించారు. నాడు జీతం రూ.15/-లు. ఏ అలవెన్సులూ లేవు. జీతం నెలనెలా వస్తుందనే గ్యారంటీ లేదు. ఉపాధ్యాయులు తాలూకా స్థాయిలోనే మేనేజ్‌మెంట్ వారి సంఘాలు పెట్టుకోవాలి. మేనేజ్‌మెంట్ అనుమతి పొందాలి. ప్రభుత్వాన్ని విమర్శించకూడదు. నిరసన వ్యక్తం చేస్తే ఉద్యోగం ఉండదు. సంఘం గుర్తింపు రద్దు అవుతుంది. ఇటువంటి పరిస్థితులలో 1942లో తాలూకా బోర్డు టీచర్స్ సంఘంలో బాధ్యతాయుత స్థానం స్వీకరించారు. ఉపాధ్యాయ సమస్యలు ఒక ప్రాంతానికే పరిమితం కావని సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే ప్రయత్నాలు ప్రారంభించారు. 1944లో గుంటూరు జిల్లా బోర్డు సంఘాన్ని నిర్మించారు. అప్పటికే తూర్పుగోదావరి జిల్లాలో ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెరేషన్ పేరుతో రాష్ట్ర సంఘ స్థాపన జరిపినప్పటికి, క్రమశిక్షణ పేరుతో ప్రభుత్వ బెదిరింపులు కారణంగా కార్యక్రమాలు నిలిపివేశారు. చెన్నుపాటి వారితో మాట్లాడి 1947లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1500 మంది ఉపాధ్యాయ కార్యకర్తలతో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మొదటి మహాసభ 1947 ఏప్రిల్‌లో గుంటూరులో జరిపారు. చెన్నుపాటి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

నాటి జిల్లా బోర్డులు, పాలకులకు ఇది కంటగింపు అయింది. కార్యకర్తలచే బల వంతపు రాజీనామాలు చేయించారు. జీతాలు ఇవ్వకుండా బాధలు పెట్టారు. 1951లో సంఘాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ చెన్నుపాటి హైకోర్టులో వేసిన రిట్‌పై వచ్చిన చారిత్రాత్మక తీర్పు ఉపాధ్యాయ సంఘాలకే కాక, సంఘ స్వాతంత్రం కోరుకునే అందరికీ రక్షణ కల్పించింది. అందుకే ఆయన అందరికి ఆద్యుడయ్యాడు. ఆయన పట్టుదల, పోరాటం అందరికి ఆదర్శం.

ఉపాధ్యాయులు సమాజంలో భాగంగా ఉండాలని వారి కష్ట సుఖాలతో పాలు పంచుకోవాలని చెన్నుపాటి దిశానిర్ధేశం చేశారు. యుటియఫ్ ఆ సామాజిక స్పృహతోనే పనిచేస్తున్నది. ప్రజా తంత్ర పనివిధానం నుండే సమిష్టి పని విధానం అలవడుతుంది. అందుకే విభిన్న భావాలను కలవారిని ఒక త్రాటిపై నడిపారు. ఉపాధ్యాయుల సమస్యలు పూర్తిగా వినడం, సలహాలు ఇవ్వడం, అర్జీలు వ్రాయించడం, ప్రాతినిధ్యాయలు చేయడం... ఒక సీనియర్ కార్యకర్త లాగా చేసేవారు. ఆదేశాలు జారీ చేయడం ఆయన పద్ధతికి విరుద్ధం. ఆయన పని విధానంలో నాయకుడు, కార్యకర్తల మధ్య విభజన రేఖ కన్పించదు. ఉపాధ్యాయ సమస్యలన్నీ ఆయన సమస్యలే. నిరంతరం నూతన కార్యకర్తల కొరకు చెన్నుపాటి అన్వేషించేవారు. తనకు తారసపడిన ఉత్సాహ వంతులైన యువ ఉపాధ్యాయులను ప్రోత్సహించి, తీర్చిదిద్ది స్థిరంగా పనిచేసేలా నిరంతరం కృషి చేసేవారు.

ఉపాధ్యాయ ఉద్యమం కోసం చెన్నుపాటి ఉద్యోగాన్ని కోల్పోయారు. అనారోగ్యం వెంటాడు తున్నా లక్ష్యపెట్టకుండా సంఘ నిర్మాణం కోసం, రేయింబవళ్ళు శ్రమిస్తూ ఆరోగ్యాన్ని క్షీణింప చేసుకున్నారు. తీవ్ర అనారోగ్యంతో 1968 'డిసెంబర్ 9'న తుది శ్వాస విడిచారు.

ఉద్యమాల ద్వారా గతంలో సంపాదించుకున్న సౌకర్యాలన్నీ నేడు ఒక్కటి ఒక్కటిగా కోల్పోతున్నాం. పాత పెన్షన్ విధానం రద్దు అయింది. ప్రభుత్వరంగం నుండి విద్య క్రమంగా దూరమవుతున్నది. కార్పొరేటీ కరణ ప్రభావం పబ్లిక్ రంగాన్ని కుదిపివేస్తున్నది. ఉపాధ్యాయ ఉద్యమాలు దారి తప్పుతున్నాయి.

చెన్నుపాటి స్ఫూర్తితో ఉపాధ్యాయ ఉద్యమం మరింత పటిష్టం కావడానికి కృషి చేద్దాం. ప్రభుత్వ విద్యాభివృద్ధికి, సామాజికాభివృద్ధికి పాటు పడదాం. వృత్తిపట్ల అంకితభావం కలిగి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు నడుద్దాం. చెన్నుపాటి ఆశయాలకు పునరంకితం అవుదాం.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలంటూ
# హోరెత్తిన జంతర్ మంతర్

లక్షలాదిమంది ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలను వీధి పాలు చేస్తున్న కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానం రద్దు చేయాలంటూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్‌మంతర్ ప్రాంగణం హోరెత్తింది. ఎస్‌టిఎఫ్‌ఐ పిలుపుమేరకు నవంబర్ 29వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమం జరిగింది. సిపిఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో ఆగస్టు నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించాం. అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా నడిచింది.

రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాల నుండి యుటియఫ్ కార్యకర్తలు, సిపిఎస్ ఉపాధ్యాయులు, కుటుంబాలతో సహా ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్‌టిఎఫ్ఐ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా వేలాదిమంది ధర్నాలో పాల్గొన్నారు. ఏపి యుటియఫ్ నుండి 2500మందితోపాటు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రహ్మణ్యం, డా॥ ఎం.గేయానంద్, బి.నాగేశ్వర రావు, ఎంవిఎస్ శర్మ, వై.శ్రీనివాసులురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.




సిపిఎస్ రద్దు చేయాలి – పిఎఫ్ఆర్‌ఏ చట్టం ఉపసంహరించాలి అనే నినాదాలతో జంతర్ మంతర్ వరకు ర్యాలీగా వెళ్ళి ధర్నాలో పాల్గొనడం జరిగింది. ధర్నా ప్రాంగణం అంతా యుటియఫ్ జెండాలతో ఎరుపుమయం కావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు ప్రత్యేక ఆర్షణగా నిలిచారు.

చలో పార్లమెంట్ కార్యక్ర మానికి జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమానికి ఎస్‌టిఎఫ్‌ఐ అధ్యక్షులు అబిజిత్ ముఖర్జీ అధ్యక్షత వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ జనరల్ సెక్రటరీ సిఎన్ భారతి, ఎస్‌టిఎఫ్‌ఐ నాయకులు ఎన్.నారాయణ, కె.సి.హరికృష్ణ, టి.కన్నన్ 26 ఉపాధ్యాయ సంఘాలు 20 రాష్ట్రాల నుండి హాజరయ్యారు.

చలో పార్లమెంట్ కార్యక్రమానికి సిపిఎం, డిప్యూటి ఫ్లోర్ లీడర్ ఎంపి మహమ్మద్ సలీం హాజరై కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఏపి యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కేంద్రంలో పాలిస్తున్న మోడీ నాయకత్వంతోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి తదితర ప్రభుత్వాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల హక్కు అయిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని అమలుచేసి ఉద్యోగుల ఉపాధ్యాయుల జీవితాలతో ఆటలాడు తుంటే చూస్తూ వూరుకునేది లేదని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరిద్ధరించక పోతే తగిన గుణపాఠం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమం ద్వారా చెబుతా మని తీవ్రంగా హెచ్చ రించారు.



**పి.బాబురెడ్డి**
యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జాయింట్ జనరల్ సెక్రటరీ సుభాష్ లాంబా చలో పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

సిపిఎస్ రద్దయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని ఎస్‌టిఎఫ్‌ఐ నాయకత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. ధర్నా కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. ఎర్ర జెండాలతో, నినాదాలతో ఢిల్లీలోని జంతర్ మంతర్ మార్మోగి పోయింది.

## జనవరి 12 మైనేని వర్ధంతి

ఐక్యఉపాధ్యాయ వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు యుటియఫ్ అగ్రనాయకులు అమరజీవి మైనేని వెంకటరత్నం 1990 జనవరి 12న మరణించారు. ఆదర్శ ఉపాధ్యాయుడు గానూ, కవి, సాహితీవేత్త గానే కాక సమర్థుడైన ఉపాధ్యాయ ఉద్యమ నేతగా మైనేని విలసిల్లారు. ఉపాధ్యాయ ఉద్యమానికి ఆయన చేసిన సేవలు స్మరిస్తూ, ఆదర్శాలను పాటించటం కోసం ప్రతి సంవత్సరం జనవరి 12న అన్ని జిల్లా కేంద్రాలలో యుటియఫ్ ఆధ్వర్యంలో మైనేని వర్ధంతి సభలు నిర్వహిస్తున్నారు. అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ 2017 జనవరి 12న మైనేని వర్ధంతి సభను అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని, ఈ సందర్భంగా కవితా గోష్ఠులు, రచయితల సమ్మేళనాలు నిర్వహించి ఐక్యఉపాధ్యాయకు రచయితలను ప్రోత్సహించాలని యుటియఫ్ కోరుతున్నది.

# విప్లవ యోధుడు ఫైడెల్ కాస్ట్రో



సి.హెచ్. శ్రీహరి
ఐక్యఉపాధ్యాయ
సంపాదకవర్గ సభ్యులు

ఫైడల్ కాస్ట్రో! దశాబ్దాలపాటు సామ్రాజ్యవాదానికి కునుకు లేకుండా చేసిన యోధుడు. అమెరికా ముంగిట్లో, తలుపు తెరవగానే ఆకాశమంత ఎత్తున కన్పించే బిగించిన పిడికిలి. సోషలిజానికి చుక్కాని. దోపిడి రాజ్యానికి ప్రత్యామ్నాయం. పీడితుల్ని వెంట నడిపించు వెళ్ళే చిటికన వేలు.

పీడిత ప్రపంచానికి అర్ధశతాబ్దంగా ధైర్యంగా, దిక్కుగా వుండిన క్యూబా విప్లవ ఛీఫ్ కమాండర్ ఫైడెల్ కాస్ట్రో మరణించాడు. అత్యంత విలువైన దానిని ఈ ప్రపంచం పోగొట్టుకొంది. కాలం కన్నీరు పెడుతోంది. ఒక బ్రహ్మరాక్షసి ప్రక్కన తన ప్రజల్ని మూడు తరాలుగా రెక్కల కింద పెట్టుకొని కాపాడిన రక్షకుడు భౌతికంగా నిష్క్రమించాడు. ఆయన వెళ్ళిపోయినా ఆయన నింపిన స్ఫూర్తి, చైతన్యం లాటిన్ అమెరికా దేశాలమీదుగా భూగోళం అంతటా చుట్టుకొని వుంది. సామ్రాజ్యవాదానికి ఎదురునిల్చిన ప్రతి పిడికిలిలోను కాస్ట్రో సంకల్పం ప్రతిబింబిస్తోంది, ప్రతిఘటనలోను కాస్ట్రో ధీరత్వం ప్రతిధ్వనిస్తోంది.

కాస్ట్రో ఆగస్టు 13,1926లో క్యూబాలో బైరన్‌లో జన్మించాడు. నవంబర్ 25,2016న మరణించాడు. కాస్ట్రో జనన మరణాలు అందరిలాంటివే. కానీ జీవించిన జీవితం మహోన్నతమైనది. ఆయన జీవితకాలం వ్యక్తిగతమైనది కాదు, అమెరికా సామ్రాజ్యవాదం నుండి క్యూబా దేశ స్వేచ్ఛా స్వాతంత్రాలను కాపాడిన కాలం. కాస్ట్రో 47 సంవత్సరాలు క్యూబాను పాలించాడు. ఆయన కాలంలో 11మంది అమెరికా అధ్యక్షులు మారారు. ఐసన్ హోవర్, కెన్నడీల నుండి అందరూ క్యూబాను, కాస్ట్రోను కాటెయ్య బుసలు కొట్టిన వారే. చనిపోయిన తర్వాత కూడా ప్రస్తుత ఎన్నికైన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ "ఆరు దశాబ్దాలుగా తన ప్రజల్ని తానే అణగద్రొక్కిన క్రూర నియంత" అని కాస్ట్రోను అనడం అమెరికా దురహంకారానికి ప్రతీక. క్యూబాలో అమెరికా పెట్టుబడిదారుల టెలికాం సంస్థల్ని, ఆస్తుల్ని జాతీయం చేసిన కాస్ట్రో మీద 638సార్లు హత్యాప్రయత్నం జరిగింది.

**విప్లవ పథం:**

న్యాయశాస్త్ర విద్యార్థిగా వుండగా విద్యార్థి ఉద్యమాల్లో కాస్ట్రో చురుగ్గా పాల్గొనేవాడు. కాలేజీలో అల్లర్లు మొదలై తనకు ప్రాణహాని ఉందని తెలిసినా వెనక్కితగ్గక తుపాకీ పట్టుకొని నిలిచాడు. 1948లో విద్యార్థి నాయకుడుగా డొమినికన్ రిపబ్లిక్, కొలంబియా ఉద్యమాల్లో పాల్గొని క్యూబాకు తిరిగివచ్చి పెంచిన బస్ చార్జీల వ్యతిరేక ఉద్యమంతో బాగా పాపులర్ అయ్యాడు. మిర్తాను పెళ్ళి చేసుకోవడం, మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ రచనలు అధ్యయనం చేసి సామాజిక సమస్యల పరిష్కారం విప్లవాల ద్వారా మాత్రమే సాధ్యం అనే అవగాహనకు రావడం ఆ కాలంలోనే జరిగింది. 1950లో న్యాయశాస్త్ర పట్టభద్రు డయ్యాడు. ఆ సంవత్సరమే విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం తో జరిగిన గొడవల్లో అరెస్టు కాబడ్డాడు.


1952లో ఎన్నికల్లో నిలబడ్డాడు. కానీ మిలటరీ కుట్ర ద్వారా అధ్యక్షుడైన బటిస్టా ఎన్నికలు జరగనీయలేదు. అమెరికా అనుకూల బటిస్టా ప్రభుత్వంపై కాస్ట్రో అనేక కేసులు నడిపాడు. అన్నీ నిష్ప్రయోజనం కావడంతో కొంతమందితో కలిసి జులై 26,1953న మొంకాడా బ్యారెక్స్ దాడికి ప్రయత్నించారు. దాడి విఫలం కావడం తో అరెస్టు కాబడి విచారణ జరిగింది. విచా రణలో తనే వాదిం చుకొన్నాడు. ఈ వాదన చారిత్రాత్మకమైనది, అనేక పోరాటాలకు మేనిఫెస్టో వంటిది. "History will absolve me" అనే పుస్తకంగా వచ్చింది. విచారణ అనంతరం కాస్ట్రోకు 15 సంవత్సరాల జైలు శిక్షపడింది. జైలులో మార్క్స్‌తో పాటు షేక్స్పియర్, ఇమ్మాన్యుయేల్ కాంట్, దోస్టో విస్కీ రచనలు చదివేవాడు. "జులై 26 ఉద్యమం" పేరుతో గ్రూపు ఏర్పాటు చేశాడు. 1955లో బటిస్టా ఎన్నికలు జరుప నిర్ణయించడంతో క్యూబన్లు కాస్ట్రో విడుదలకై దేశ వ్యాప్త ఆందోళనలు చేశారు. దరిమిలా మే 15, 1955న జైలు నుండి కాస్ట్రో విడుదలైనాడు.

**క్యూబా విముక్తి పోరాటం :**

జైలు నుండి విడుదలైన తర్వాత బయట పరిస్థితి సంక్షుభితంగా వుండింది. అరెస్టుల నుండి తప్పించు కోడానికి రౌవుల్ కాస్ట్రో, మరికొందమందితో కాస్ట్రో మెక్సికో వెళ్ళాడు. అక్కడ రౌవుల్ మిత్రుడైన అర్జెంటినా డాక్టరు చేగువేరా కలిశాడు. చేగువేరాతో కాస్ట్రో స్నేహం చరిత్రలో కలకాలం నిలిచేది.

81మంది సాయుధులతో కాస్ట్రో మెక్సికో నుండి పడవలో క్యూబా చేరారు. నియంత బటిస్టా సైన్యం దాడికి కేవలం 19మంది మిగిలారు. ఆయుధాల కోసం గెరిల్లా దాడులు జరిపి, బలపడి ఒక్కో







గ్రామాన్ని విముక్తంచేస్తూ, భూములు పంచుతూ కదిలారు. మూడు దళాలుగా విడిపోయి ఒకదానికి తను, రెండవదానికి రౌవుల్, మూడవదానికి చేగువేరా నాయకత్వం వహించారు. ఈ పోరాటంలో చిక్కిన సైనికుల్ని దయతో చూడడంతో ముందుకు కదిలేకొద్దీ సైన్యం విప్లవంలో చేరడంతో ప్రతిఘటన తగ్గింది. విప్లవం విజయవంత మైంది. ఫిబ్రవరి 16,1959లో కాస్ట్రో ప్రధానిగా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. పశ్చిమార్ధ గోళంలో తొలి సోషలిస్టు దేశం అవతరించింది.

విప్లవ అనంతరం అమెరికా ప్రేరిత అంతర్గత శక్తులను అణచివేశాడు కాస్ట్రో. 1961లో Bay of pigs పేరుతో మొదలైన అమెరికా కుట్రను ఎదుర్కొని క్యూబాను రక్షించడంలో కీలక పాత్ర కాస్ట్రోది. టర్కీలో అమెరికా అణ్వాయుధాలు మోహరించడంతో సోవియట్ రష్యాతో కాస్ట్రో జతకట్టి క్యూబా గడ్డపై రష్యా మిసైల్స్ ఏర్పాటు చేయించాడు. అగ్రదేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది. ఇక్కడి నుండి అమెరికాతో క్యూబాకు అన్ని సంబంధాలు తెగిపోయాయి. దీంతో క్యూబా అనేక సంక్షోభాల్ని (నిరుద్యోగ, ఆహార....) ఎదుర్కోవల్సి వచ్చింది.

**దేశాన్ని ముందుకు :**


అమెరికా ఆర్థిక దిగ్బంధనం, అండగా వుండిన సోవియట్ యూనియన్ పతనం, ఆర్థిక సంక్షోభాలు... వీటిని ఏళ్ళకు ఏళ్ళు ఎదుర్కొంటూ కాస్ట్రో దేశాన్ని అనితర సాధ్యంగా ముందుకు నడిపించాడు. స్త్రీ, పురుష సమాన అవకాశాలు, బానిస విముక్తి, సమానహక్కులు, అందరికీ విద్య, వైద్యం వంటి విషయాల్లో ప్రపంచానికి ఆదర్శంగా క్యూబాని నిలిపాడు.

1959 విప్లవానంతరం కాస్ట్రో మొత్తం విద్యా సంస్థల్ని జాతీయ చేశాడు. అన్ని విద్యా సంస్థల్ని ప్రభుత్వమే నడుపుతుంది. క్యూబా కేంద్ర బడ్జెట్‌లో విద్యకు కేటాయింపు 10శాతం. ఇక్కడ ప్రాథమిక విద్య అందరు పిల్లలకు నిర్బంధం. యువతలో నిరక్షరాస్యత '0'శాతం. టీచరు విద్యార్థి నిష్పత్తి 1:12 క్యూబాలో ఎంతమంచి విద్యావ్యవస్థ వుందో పై వివరాలతో అర్థం చేసుకోవచ్చు.

క్యూబా వైద్య వ్యవస్థ ప్రపంచంలో అత్యున్నతమైనది. దేశం మొత్తంమీద ఒక్క ప్రైవేట్ హాస్పిటల్ ఉండదు. క్యూబాలో ప్రతి లక్షమందికి 627 ఫిజీషియన్లు, 94 డెంటిస్టులు వున్నారు. (అమెరికాలో లక్షమందికి 227 ఫిజీషయన్లు, 54 డెంటిస్టులు వున్నారు) ప్రతి 170మందికి ఒక డాక్టరు. ఒక ప్రత్యామ్నాయ వైద్య విధానానికి ప్రపంచమంతా క్యూబా వైపు చూడాల్సిన స్థితి ఈ రోజు వుంది.

**ప్రజాస్వామ్య విప్లవాలకు సంఘీభావం :**

అంగోలా, మొజాంబిక్, దక్షిణాఫ్రికాలో జరిగే పోరాటాలకు కాస్ట్రో తన సైన్యాన్ని పంపాడు. పాలస్తీనా విమోచన సంస్థకు వెన్నుదన్నుగా నిలిచాడు. లాటిన్ అమెరికాలోని చిలి, వెనుజులా, బొలీవియా, నికరాగువా తదితర దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు గైడ్‌గా వ్యవహరించాడు. అలీనోద్యమాన్ని సమర్థవంతంగా నడిపాడు. 20వ శతాబ్దపు ద్వితీయార్థంలో సోషలిజం ఛాంపియన్‌గా నిలిచాడు.



ఆకలి చావుల నిర్మూలనకు జీవితాంతం కృషి చేశాడు. పర్యావరణ విధ్వంసాన్ని ప్రపంచవేదికపైకి తీసుకొచ్చిన వ్యక్తి కాస్ట్రోనే. ఆయన మృతితో చరిత్రలో ఒక శకం ముగిసింది. 1953, మొంకాడా బారాక్స్ దాడి విచారణ సందర్భంగా తన వాదనలో "Condemn me. It does not matter. History will absolve me" అంటాడు. ఔను! చరిత్ర ఈ విశ్వ మానవుడ్ని తనలో ఇముడ్చుకొంది శాశ్వతంగా!!

కవిత

# ఉద్యమాల నీడలో...

–టి. ఆర్కే గణపతిరావు, మామిడికుదురు, తూ॥గో॥ జిల్లా


**ఉద్యమాల నీడలో**
**ఉద్యమించిన తీరిన ॥2॥**
**ఒక్కటైన వేళలో**

**ఎగసింది విప్లవం**
**దూకింది డమరుకం**
**ఉద్యమాల నీడలో**
**ఏకతయే రాగముగ**
**ఐకమత్యమందలమై**
**అవనియంత ప్రాకగా**
**ఉద్యమించి తీరిన**
**॥ఉద్యమాల॥**
**ఒక్కటిగా దూకినా**
**ఎర్రవేడి చూపినా**
**ఉద్యమాల నీడలో**
**సాధించె సమరమై**
**నిలిచిపోయే అమరమై**

**అణువణువున అంకితమై**
**ఇలవెలుగుల వారిధివై**
**ఉద్యమాల నీడలో**
**అరుణోదయ మవతరించి**
**కణకణమున ప్రాకగా**
**సమస్యలనే తీర్చిన**
**సంఘమై....కదిలిన**
**॥ఉద్యమాల॥**
**సమసమాజ స్థాపనకై**
**అడుగులు కదిలించిన,**
**పోరుబాట దారులలో**
**పిడికిలి బిగియించిన,**
**సమతమమత కోరి మీరు**
**చేసినదే పోరట,**
**అలుపెరుగక వినువీధుల**
**ఎగసినదే బావుటా**
**॥ఉద్యమాల॥**

**గమనిక :** యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.

# వలస పాలనలో ఉపాధ్యాయుడు



కృష్ణకుమార్
NCERT మాజీ డైరెక్టర్

బ్రతకలేని బడిపంతులు అనే మాట వినడమేగానీ ఈ తరం వాళ్లకు అనుభవంలో ఎన్నడూ లేదు. సంఘాల పోరాటాలు, నాయకుల త్యాగాలతో ఇప్పుడేదో స్థిమ్మితంగా ఉన్నాంగానీ గతంలో మన స్థితి ఎలా ఉండేదో తెలుసుకోవడానికి ఈ వ్యాసం ప్రచురిస్తున్నాం. ఇవి కృష్ణ కుమార్ వ్రాసిన Political agenda of education తెలుగు అనువాదం (తెలుగు సేత: కాత్యాయని) "విద్య" నుండి గ్రహింపబడినది.

– సంపాదకులు

**పందొమ్మిదవ శతాబ్దపు మధ్యకాలంలో వలసవాద ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యావిధానం ప్రారంభమైన నాటి నుండి పాఠ్య ప్రణాళికలూ – బోధనవిధానాలు ఎన్నికలో ఉపాధ్యాయుడికి అప్పటిదాకా వున్న అధికారం అంతరించి పోయింది.** ప్రభుత్వం నిర్ణయించిన పాఠ్య ప్రణాళికా, అచ్చు పాఠ్య పుస్తకాలూ ఉనికిలోకి రావటంతోనే దేశీయ సంప్రదాయానికి విద్యారంగంపై ఉన్న పట్టు సడలిపోయింది. పాఠశాల ల్లో బోధించాల్సిన పాఠ్యాంశాలనూ, పాఠ్యపుస్తకాలనూ నిర్దేశించడమే గాక, వాటిని ఎంత కాలవ్యవధిలోపల పూర్తి చెయ్యాలో కూడా ప్రభుత్వ మే నిర్ణయిస్తోంది. వీటితోబాటుగా మరో ముఖ్యమైన మార్పు కూడా ప్రారంభమయింది – తన విద్యార్థి ప్రదర్శించే ప్రతిభను బట్టి అతన్ని ఉత్తీర్ణుడిని చెయ్యటమనే అవకాశం ఉపాధ్యాయుడి చేతల్లోంచి జారిపోయి, ఇంకెవరో అధికారులు నిర్ణయించే ప్రమాణాలను బట్టి విద్యార్థి ప్రతిభ నిర్ణయించాల్సి వస్తోంది. ఈ నిర్ణయం చేసేది కొన్నిసార్లు పర్యవేక్షకాధికారులు కాగా, మరికొన్నిసార్లు ఇతర విద్యా సంస్థలకు చెందిన 'పరీక్షాధికారులు' అవుతున్నారు.

**ఉపాధ్యాయ వృత్తికి సంబంధించిన భౌతిక పునాదీ, హోదా, వలసపాలన ప్రారంభంలో పెనుమార్పులకు లోనయ్యాయి. గతంలో ఉపాధ్యాయుడిని స్థానిక ప్రజలే పోషించుకునే విధానం ఉండేది. ఇప్పుడతడు నెలవారీ వేతనం పొందే ప్రభుత్వోద్యోగిగా మారాడు. విద్యాబోధన కూడా ప్రభుత్వం అందించే సేవలలో ఒకటిగా మారటం వల్ల విద్యా సంస్థల్లో ప్రవేశాలూ, హాజరు పట్టీలు, పరీక్షల నిర్వహణా, జమాఖర్చులూ వంటి విషయాలన్నిటినీ చూసుకోవాల్సిన గుమాస్తా పని కూడా ఉపాధ్యాయుడి మీదనే పడింది. వీటన్నిటికీ తోడుగా తపాలా సరంజామాను సమకూర్చుకోవటమూ, జనాభా లెక్కల సేకరణలో పాలు పంచుకోవటమూ, పాఠ్యపుస్తకాలను పంపిణీ చెయ్యటమూ వంటి అదనపు బాధ్యతలను కూడా ఉపాధ్యాయుడే నిర్వహించాల్సి వస్తోంది.** వీటిలో కొన్ని రకాల పనులకు స్వల్ప మొత్తాల్లో వేతనం లభిస్తుండగా, మరికొన్నిటిని ఉచితంగానే చెయ్యకతప్పదు. ఈ విధమైన బాధ్యతలన్ని టిలో భాగస్వామ్యం వహించటం వల్ల ఉపాధ్యాయుడికీ, ప్రభుత్వానికీ సంబంధాలు బలపడుతూ వచ్చాయి. ఐతే ఈ సంబంధంలో ఉపా ధ్యాయుడిది ఎప్పుడూ ప్రభుత్వానికి విధేయంగా వ్యవహరించాల్సిన దుర్భలమైన పాత్రే. అసలు ఉపాధ్యాయుడిని ఈ పనులన్నీ చెయ్యమని ఆదేశించటంలోనే ఉపాధ్యాయుడి హోదాను తగ్గించెయ్యటమూ, విద్యా బోధకులకు గతంలో ఉన్న ప్రత్యేకమైన గౌరవాన్ని కుదించెయ్యటమూ అనే లక్ష్యాలున్నాయి. పిల్లలకు విద్యాబోధన చెయ్యటంలో ఎదురయ్యే విద్యా సంబంధమైన సవాళ్లను ఈ వ్యవస్థ ఏ మాత్రమూ గుర్తించదు. అందులోనూ కళాశాల అధ్యాపకులను మేధావులుగా గుర్తిస్తున్నప్పటికీ, పాఠశాల ఉపాధ్యాయుడి స్థానం మాత్రం ఆఫీసుల్లో కిందిస్థాయి ఉద్యోగులవంటిదే. సెకండరీ పాఠశాలలు కళాశాల స్థాయికి దగ్గరగా ఉన్నవి కావటం వల్లనేమోగానీ, వాటిలో పనిచేసే ఉపాధ్యాయుల హోదా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకన్నా కొంచెం మెరుగ్గా ఉండేది. సెకండరీ పాఠశాలలకూ, ప్రాథమిక పాఠశాలలకూ విద్యా సంబంధమైన అనుబంధం ఉన్నప్పటికీ – ప్రాథమిక పాఠశాలల్లో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ కూడా, సమాజం దృష్టిలో ఇదొక అధమస్థాయి వృత్తిగానే కనబడుతోంది.

1854లో విద్యాచట్టం ఏర్పడిన వెంటనే ప్రతిష్ఠాత్మకమైన సివిల్ సర్వీసుల ద్వారా ఎన్నికైన వారినే విద్యాశాఖలో ఉన్నతాధికారులుగా నియమించనారంభించారు. ఈ పద్ధతి ఎక్కువకాలం కొనసాగలేదు. ఈ అధికారులను విద్యాశాఖలో కంటే రెవెన్యూ శాఖాధికారులు గానూ, జడ్జిలుగానూ నియమిస్తే బాగుంటుందని ప్రభుత్వం నిర్ణయించింది. (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, 1976) భారత విద్యాశాఖను ప్రత్యేకం గా ఏర్పాటు చెయ్యటం అవసరమని 1886లో పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచించింది. ఆ తర్వాత పదేళ్లకు రెండు విభాగాలతో కూడిన అత్యున్నత విద్యాశాఖ ఏర్పాటయింది. ఇందులో ఆంగ్లేయ అధికారు లతో కూడిన ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీస్, భారతీయ ఉద్యోగులతో కూడిన ప్రావిన్షియల్ ఎడ్యుకేషన్ సర్వీస్ అనే రెండు విభాగాలు ఏర్పాట య్యాయి. ఈ రెండు విభాగాల్లోని అధికారుల వేతనాల్లోనూ, సౌకర్యా ల్లోనూ, అధికార హోదాల్లోనూ ఎంతో అంతరం ఉంది. కానీ ఒక సాధారణ ఉపాధ్యాయుడి దృష్టి నుండి చూసినప్పుడు మాత్రం ఈ రెండు విభాగాల్లోని అధికారులూ పెద్ద వేతనాలతో, హోదాలతో వున్నవారుగానే కనబడతారు. **పందొమ్మిదవ శతాబ్ది చివరి రోజుల్లో ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి నెలజీతం సగటున 5 రూపాయల నుండి 15 రూపాయల మధ్యన ఉండగా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శాఖలో అధికారి పొందే వేతనం నెలకు 2000 రూపాయలు విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్ల జీతం రూ.100 నుండి రూ.500 దాకా ఉండేది.**

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుడికీ, విద్యాశాఖలోని ఉన్నతస్థాయి అధికారికీ మధ్య సంపాదనలోనూ, హోదాలోనూ, అధికారాలలోనూ తీవ్రమైన అంతరం ఉండేది. మామూలు ఉపాధ్యాయులేగాక, ప్రధానోపాధ్యాయులు కూడా పర్యవేక్షక అధికారులకు అణిగిమణిగి ఉండాల్సిందే. **అధికారులకు తమపై ఆగ్రహం కలిగితే ఏ శిక్షలు విధిస్తారోనన్న భయంతో వాళ్లను ప్రసన్నులను చేసుకోటానికి ఉపాధ్యాయులు ఎన్నో మార్గాలను అన్వేషించాల్సి వచ్చేది. అలాంటి కొన్ని ప్రయత్నాల జాబితా నొకదాన్ని మిల్‌బర్న్ రూపొందిం చాడు. ముఖస్తుతి, లొంగుబాటు, మితిమీరిన విధేయత, ఆంగ్లేయుల జెండాలను ఎగరవెయ్యటమూ, అధికారుల ముందు వినయంగా ప్రవర్తించని విద్యార్థులను తక్షణమే శిక్షించటమూ (మిల్‌బర్న్ 1914: 341–42) వంటి కొన్ని పద్ధతులు ఈనాడు అంతరించినా, మరొకొన్ని యథాతథంగా సాగుతూనే ఉన్నాయి.** ప్రేమ్‌చంద్ జీవిత చరిత్రను (రాయ్ 1972) చదివితే ఒక సబ్–డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ (ప్రేమ్‌చంద్ స్వయంగా ఈ ఉద్యోగం చేసిన వ్యక్తి) పర్యవేక్షణకు రాగానే ఒక గ్రామంలోని అక్కడి పాఠశాలలో ఎంత

అలజడి చెలరేగేదో అర్థమ వుతుంది. ప్రేమ్‌చంద్ 1909లో రాసిన ఒక వ్యాసంలో "దురదృష్ట వశాత్తూ ప్రభుత్వం దృష్టిలో ఇంతపెద్ద ఎత్తున ఇన్‌స్పెక్షన్లను నిర్వహిం చడం కేవలం తమ ఆదేశాలు అమలవుతున్నాయో, లేదో గమనించ టానికేనన్న అభిప్రాయం బలంగా ఉంది" (1962:116) అని ధైర్యంగా నిర్మొహమాటంగా ప్రకటించాడు.

ప్రేమ్‌చంద్ ఈ విషయాలు రాసే నాటికి ఒక ప్రాథమికోపాధ్యా యుడి నెల జీతం, సబ్-డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జీతంలో ఐదోవంతూ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జీతంలో పదోవంతూ ఉండేది. ఇన్‌స్పెక్షన్ ఉద్యో గులకు లభించే అదనపు కానుకల పాటి జీతం కూడా ఉపాధ్యాయుడికి లభించేదికాదు. ఐతే ఉద్యోగుల హోదానూ, అధికారాన్నీ కేవలం జీతాలతో మాత్రమే లెక్కించలేం కూడా. ఒక పాఠశాలలోని విద్యార్థుల ప్రతిభను పరీక్షించి, తద్వారా వాళ్లకు బోధించే ఉపాధ్యాయుడి పరిజ్ఞా నాన్ని అంచనావేసే అధికారం ఇన్‌స్పెక్టర్ చేతిలో ఉండటం వల్లనే అతనిముందు ఉపాధ్యాయులు అంతగా భయపడిపోయేవారు. ఇన్‌స్పెక్టర్‌కు తమమీద అసంతృప్తి కలిగితే ఏ మారుమూల ప్రదేశానికో బదిలీ చేయిస్తాడన్న భయం కూడా వాళ్లను వెంటాడుతూ ఉండేది. ఎటువంటి భద్రతనుకానీ, ఆత్మగౌరవాన్ని కానీ నిలుపుకోవటానికి వీల్లేనంత దుర్బలమైన స్థానంలోకి ఉపాధ్యాయుడు జారిపోయాడు. ఉపాధ్యాయుడు తన వృత్తిని ఎంత సమర్థంగా నిర్వహించగలుగు తున్నాడో అంచనావేస్తూ ప్రశంసాపత్రాలను అందించటమో, వేతనాలను పెంచటమో చేసే అధికారం ఇన్‌స్పెక్టర్లదే.

దేశీయ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు లభించే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రాథమిక స్థాయి ఉపా ధ్యాయులకు ఇంత తక్కువ జీతాలను నిర్ణయించింది ప్రభుత్వం. ఈ వేతనాల విధానం న్యాయమైనదేనని హర్టాగ్ (1939) అనే అధికారి వాదించాడు. గ్రామీణ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చే వేతనానికి అదనంగా విద్యార్థుల నుండి డబ్బు అందుతుందని అధికారుల అభిప్రాయం. అందుకే అతనికి కొద్ది మొత్తంలో వేతనం ఇస్తే సరిపోతుందని వాళ్లు నిర్ణయించారు. ఉపాధ్యాయుడి ఆదాయాన్ని గురించి అధికారులకున్న అంచనాలకు ఒక ఉదాహరణగా **అలెగ్జాండర్ డఫ్ రాసిన ఒక లేఖను చూడవచ్చు.** 1858లో రాసిన ఈ లేఖలో బెంగాలీ ఉపాధ్యాయుడికి విద్యార్థుల నుండి 'డబ్బు రూపంలోనూ; కూరగాయలూ, బట్టల రూపంలోనూ ఆదాయం వస్తుంది' (రిచీ 1922: 141) అంటాడు డఫ్.

గ్రామీణ ఉపాధ్యాయుడి ఆదాయాన్ని గురించి లాల్‌బిహారీ డే (1969) కూడా ఒక పట్టికను ప్రకటించాడు. ఆయన ఇచ్చిన వివరాల ప్రకారం, ప్రతి విద్యార్థి నెలనెలా దాదాపు రెండేసి రూపాయలు చెల్లిస్తాడు. అదికాక ప్రతి విద్యార్థి ప్రతినెలలోనూ బియ్యమూ, పప్పులూ, కూరగాయలూ, ఉప్పు, నూనె వంటి పదార్థాలన్నిటితో కూడిన 'సిద్ధ'ను సమర్పిస్తాడు. ఒక్కొక్క విద్యార్థి ఇచ్చే 'సిద్ధ'తో ఉపాధ్యాయుడికీ, అతని భార్యా పిల్లలకూ ఒకరోజు మూడు పూటలా భోజన వసతి సమకూ రుతుంది.ముప్పైమంది పిల్లలు తెచ్చే 'సిద్ధ'తోనే అతని కుటుంబానికి నెలరోజుల పాటూ భోజనం ఖర్చులన్నీ గడచిపోతాయి (పై.ఉ.455). ఇది కాక కొందరు పిల్లలు ప్రతిసాయంత్రమూ పంతులుగారి హుక్కాకు సరిపడినంత పొగాకు తెచ్చిస్తూ ఉంటారు. అంతేగాక పండగలూ, పంటకోతలూ వంటి సందర్భాలన్నిటికీ ఉపాధ్యాయుడికి కానుకలు అందుతూనే ఉంటాయి. కాబట్టి 'ఈ వస్తువులన్నిటినీ లెక్కగట్టి చూస్తే బెంగాలీ గురుమహాశయుడు పైకి చెప్పుకుంటున్నంత పేదరికాన్నేమీ అనుభవించటం లేదని అర్థమవుతుంది' (పై.ఉ.456) అంటాడు డే. బహుశా ఈ వివరణనంతటినీ ఇవ్వటం ద్వారా భారతీయ పాఠశా లల్లోని ఉపాధ్యాయులు కనబడుతున్నంత పేదవాళ్లు కారనీ, వాళ్లకు కొద్దిపాటి జీతాలు ఇస్తే సరిపోతుందనీ ప్రభుత్వాధికారులకు, డే సూచించదలచుకున్నాడు.


ఐతే, **పాఠశాలలు ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చి ఉపాధ్యాయులకు ప్రభుత్వమే జీతం చెల్లించటం మొదలయ్యాక, డే చెప్పిన ఆదాయ మార్గాలన్నీ మూసుకుపోయాయి. ఇటు ప్రభుత్వం చెల్లించే స్వల్ప వేతనాలూ, అటు గ్రామస్థుల నుండి సాయం అందకపోవటమూ ఒక్కసారే జరగటంతో, ఉపాధ్యాయులు ఆర్థికంగా చితికిపోయారు.** వలస ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామీణ ఉపాధ్యాయుడుగా పనిచెయ్య టమే ఒక శాపంగా పరిణమించింది.

పందొమ్మిదవ శతాబ్దంలో అందుబాటులోకి వచ్చిన ఇతర వృత్తులకూ, అధ్యాపక వృత్తికీ ఎంతో భేదం ఉన్నది. లాయర్లూ, ఇంజినీర్లూ, డాక్టర్లూ, బ్రిటిష్ ప్రభుత్వంలోని ఇతర అధికారులూ సంపాదించే జీతాలకూ, ఉపాధ్యాయుల జీతాలకూ పోలికే లేదు. 1854 నివేదిక వెలువడిన అర్థశతాబ్దం తర్వాత కూడా దేశంలోని మూడు ప్రెసిడెన్సీల్లోనూ ప్రాథమికోపాధ్యాయుడి జీతం నెలకు 5 రూపాయల నుండి 15 రూపాయల లోపే. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందుతూ నిర్వహించే కొన్ని పాఠశాలల్లో 5 రూపాయల జీతం ఇవ్వటం కూడా అరుదుగానే కనబడేది. **బొంబాయిని మినహా యిస్తే మిగిలిన అన్ని చోట్లా ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న ప్రాథమి కోపాధ్యాయుడికైనా సరే, 10 రూపాయల జీతానికి మించి లభించేది కాదు. ఉత్తరాదిలో చాలా తక్కువ వేతనం, యునైటెడ్, ప్రావిన్సెస్‌లో ఇది మరింత తక్కువగా ఉండేది. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభదినాల్లో కూడా యునైటెడ్ ప్రావిన్సెస్‌లోని ఎయిడెడ్ పాఠశాలల్లో 4 రూపాయల వేతనానికి పనిచేసిన ఉపాధ్యాయులున్నారు. రోజుకు నాలుగణాల కూలి సంపాదించే శ్రామికుడు కూడా ఉపాధ్యాయుడితో పోలిస్తే మెరుగనే చెప్పాలి. (ప్రేమట్ చంద్, 1962)**

ఇంత స్వల్ప వేతనాలతో పనిచెయ్యాల్సి రావటం వల్ల ఉపాధ్యాయ వృత్తిలోకి రావటానికి ఎవరూ సిద్ధపడని పరిస్థితి వచ్చింది. **ఇంకే దారీలేని నిస్సహాయులు మాత్రమే ప్రాథమికోపాధ్యాయులుగా ఉద్యో గాల్లోకి వస్తుండేవారు. ఈ ఉపాధ్యాయులకు వచ్చే జీతాలతో ప్రాణాలు నిలుపుకోవటం కూడా కష్టమేనని మెస్టన్ (1936) చేసిన వ్యాఖ్యల్లో ఏ మాత్రమూ అతిశయోక్తి లేదు.** ఈ కారణం వల్లనే ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాల్లోకి వచ్చే అభ్యర్థుల సంఖ్య అతిస్వల్పంగా ఉంటోందంటాడు ఆయన. తపాల ఆఫీసుల్లోనూ, వడ్డీ దుకాణాల్లోనూ, ట్యూషన్లు చెప్పటం లోనూ అదనపు శ్రమ చేసి, మరికాస్త డబ్బు సంపాధించేందుకు ఉపా ధ్యాయులు ఆగచాట్లు పడుతుండే వారని చెప్తాడు మెస్టన్. కానీ ప్రతి ఉపాధ్యాయుడికీ ఈ పనులు లభించటం కూడా కష్టమే. గతంలో లాగా విద్యార్థుల కుటుంబాల నుండి అందే కానుకలు కూడా వాళ్ల కిప్పుడు ఆగిపోయాయి. తపాలా సామగ్రి అమ్ముతూ, కాసిని డబ్బులు సంపాదించటానికి ప్రయత్నించే ఆనాటి ఉపాధ్యాయుల కడగండ్లను ప్రేమ్‌చంద్ ఇలా వర్ణించాడు.

పోస్టాఫీసుల్లో చాకిరీ నానాటికీ ఎక్కువవుతూ ఉంటుంది. దానికి ప్రత్యేక సమయాన్ని నిర్ణయించడం ఉపాధ్యాయుడు దగ్గరికి వచ్చి తమ పని చేయించుకుంటారు. పాపం, ఈ నిస్సహాయ ఉపాధ్యాయుడికి కష్టం. గ్రామ భూస్వాములు, రైతులూ వాళ్లకు సమయం దొరికినప్పుడు ఉపాధ్యాయుడికి వాళ్ల పని చెయ్యక తప్పదు. ఇది నియమాలకు విరుద్ధమని అతడు గనుక అన్నాడంటే భూస్వాములకు ఆగ్రహం కలిగి, పోస్టు మాస్టర్ జనరల్ వద్ద ఫిర్యాదు చెయ్యటమో, ఉపాధ్యాయుడి హోదాను కించపరుస్తూ ఏ సమయంలో వచ్చినా దూషించటమో చేస్తారు. ఆ భయంతో ఉపాధ్యాయుడు వాళ్ళ పనిచేసి పెట్టవలసి వస్తుంది. (ప్రేమ్ చంద్ 1962).

# నగదు రహిత వ్యవస్థ ఎవరికి లాభం?



వి. శ్రీనివాసరావు
దళిత సోషన్ ముక్తిమంచ్ జాతీయ నాయకులు


వెనకటికి ఒక దేశంలో దొంగలు పడ్డారు. దొంగల్ని పట్టుకోలేని రాజు ఇంటికో కుక్కను ఇచ్చి పోషించుకొని కాపలాపెట్టుకోమన్నాడు. అసలే కరువు కాటకాలతో ఉన్న జనం కుక్కలకు తిండి పెట్టలేక ఇంటిముందే కట్టేసుకున్నారు. దాంతో కడుపుమండిన కుక్కలు అరవటం ప్రారంభించాయి. ఆ గోల తట్టుకోలేని రాజు కుక్కలున్న ఇంటియజమానులకు శిక్ష వేశాడు. ఇప్పుడు అనుసరిస్తున్నందున విధానం ఇలానే ఉంది. నల్ల డబ్బున్న కుబేరులను శిక్షించడం చేతగాక జనంపై ప్రతాపం చూపుతున్నారు. అధికారానికి రాకముందు అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు. 93శాతం నల్లధనం విదేశాల్లో ఉందని, దాన్ని వెనక్కి తెచ్చి ప్రతిఒక్కరి ఖాతాలో జమచేస్తామని వీరవాగ్దానం చేశారు. వెనక్కి తేలేదు సరికదా కనీసం విదేశీ బ్యాంకులిచ్చిన నల్లకుబేరుల పేర్లు బయటపెట్టడానికి నిరాకరించారు. ఆ తర్వాత అందరికీ ఆర్థిక స్వాతంత్ర్యం అంటూ జనం అడక్కపోయినా ప్రధాని జన్‌ధన్ యోజన పేరుతో జీరో బ్యాలెన్స్ అకౌంట్లు ఓపెన్ చేశారు. ఈ అకౌంట్లలో డబ్బువచ్చి పడిపోతుందని జనం ఎదురుచూశారు. ఆ ఆశలు ఆవిరయ్యాయి. 75శాతం అకౌంట్లు జీరో బ్యాలెన్స్ అని బయటకు పొక్కడంతో నవ్వులపాలవుతామని ప్రభుత్వం అందరి అక్కౌంట్లలో రూపాయి చొప్పున జమచేయించింది. దీంతో జీరోబ్యాలెన్స్ అకౌంట్ల సంఖ్య తగ్గిపోయింది. ఈ విషయం ఖాతాదార్లకే తెలియదు. ఇప్పుడు పెద్దనోట్లరద్దుతోపెద్ద తలకాయలన్నీ ముందు జాగ్రత్తపడి తప్పించుకున్నారు. మరికొందరు దొడ్డిదోవన మార్చేసుకున్నారు. ఇక మధ్యలో ఉన్న చిన్నాచితక కుబేరులు తమ దగ్గరున్న పాతనోట్లను తమకు తెలిసినవారి ద్వారా కమీషన్లు ఇచ్చి మార్పించేసుకున్నారు. పనిలోపనిగా జన్‌ధన్ ఖాతాల్లో దాదాపు రెండున్నర లక్షలకోట్ల రూపాయలు జమయ్యాయి. ఇది ఎవరిదో ఖాతాదార్లకైనా తెలుసో లేదో ప్రశ్నార్థకం. ఖాతాదార్లకు తెలియకుండా రూపాయి జమచేసిన వారికి లక్షలు జమచేయడం తెలియదనుకోలేం కదా. అసలీ జన్‌ధన్ ఖాతాలను ప్రారంభించినప్పుడే ఇలాంటి నల్లధన్నాన్ని చట్టబద్ధం చేయడానికి వనరుగా ఉపయోగించుకుంటున్నారా అనేది అనుమానమే. అడక్కుండా ప్రారంభించిన ప్రధానే ఇప్పుడీ ఖాతాదార్లపై చర్య తీసుకుంటామని హూంకరిస్తున్నారు. అంటే అటు ఇటు చేరి చివరకు అమాయకులైన పేద జన్‌దన్ ఖాతాదార్లే బలిపశువులౌతారన్న మాట. విదేశీ నల్లధనం తెచ్చి రూ. 15 లక్షలు జమచేస్తామని చేసిన వాగ్దానం జన్‌ధన్ ఖాతాదార్లను శిక్షించే దగ్గర ముగిసింది.

పెద్దనోట్లు రద్దుచేస్తూ అవినీతి, నల్లదనం, ఉగ్రవాదం, నకిలీనోట్ల నిర్మూలనకే అంటూ కేకలు పెట్టిన ప్రధాని ఇప్పుడు చల్లగా రూటుమార్చి నగదురహిత ఆర్థికవ్యవస్థ నిర్మించడమే లక్ష్యంగా ప్రకటించారు. కేంద్రప్రభుత్వం మాటలకు, చేతలకు ఉన్న అంతరం దీన్నిబట్టి అర్థమౌతున్నది. అంతేకాదు పెద్దనోట్ల రద్దుతో నల్లడబ్బు బయటకు లాగి దాన్నంతా ప్రజాసంక్షేమానికి ఖర్చు పెడతామని ప్రగల్భాలు పలికి పదిరోజులు కూడాకాక ముందే అదే నల్లకుబేరులకు రాయితీలు ప్రకటించి దొంగలు దొంగలు ఊళ్ళు పంపచుకున్నట్లు 'నల్ల' దొంగలతో రాజీపడి దొంగ డబ్బులో సగం వాటా ఇవ్వడానికి చట్టం చేస్తోంది. వారి అసలు లక్ష్యం అవినీతి నిర్మూలన కాదని, నగదు రహిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమని స్పష్టమౌతున్నది.

నగదు రహిత ఆర్థిక వ్యవస్థ అంటే జనం డబ్బుతో సరుకులు కొనడం మానేసి ఇంటర్నెట్ (ఆన్‌లైన్) ద్వారా డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి లావాదేవీలు నిర్వహించడం. తద్వారా లావాదేవీలన్నీ రికార్డు అవుతాయి కాబట్టి అవినీతి ఆగిపోతుందని చెబుతున్నారు. ఇది నిజమా? ప్రపంచ దేశాల అనుభవం చూసినా, మనదేశ అనుభవాన్ని పరిశీలించినా ఇది తప్పు అని తేలుతుంది.

ప్రపంచంలోనే దాదాపు నూటికి నూరు శాతం లావాదేవీలు జరుగుతున్న దేశం స్వీడన్. అక్కడే అనేక కుంభకోణాలు జరిగి ప్రధానమంత్రులే మారిపోయిన సంగతి మనకు తెలుసు. ఆ తర్వాత స్థానంలో అమెరికా, బ్రిటన్ తదితర దేశాలున్నాయి. ఇవేవీ అవినీతిరహిత దేశాలు కాదు. మనదేశంలో ప్రఖ్యాతిగాంచి 2జి స్కాం నుంచి బొగ్గుస్కాం వరకూ ఏవీ నగదుతో జరిగిన లావాదేవీలుకాదు. దేశ సంపదను పణంగా పెట్టిన అవినీతి కుంభకోణాలు ఇవి. పెద్దనోట్ల రద్దుగానీ, ఆన్‌లైన్ లేదా ఇంటర్నెట్ లావాదేవీలుగానీ ఇలాంటి కుంభకోణాలను నిరోధించలేవు. ఆన్‌లైన్ లేదా ఇంటర్నెట్ లావాదేవీలుగానీ ఇలాంటి కుంభకోణాలను నిరోధించలేవు. పైగా నగదు ద్వారా జరిగే అవినీతి లావాదేవీలు ఎక్కడో ఒకచోట బైటపడతాయి. ఆన్‌లైన్‌లో జరిగే అక్రమ లావాదేవీలు ఎవరికీ కనిపించవు. ఉదాహరణకు అనేక భారతీయ కంపెనీలు ఆఫ్ఘనిస్తాన్, సింగపూర్,దుబాయి, ఆఫ్రికా లాంటి అనేక దేశాల్లో కాంట్రాక్టులు, అనేక వ్యాపారాలు నిర్వహిస్తున్నాయి. ఇక్కడేదైనా కంపెనీ ఒక రాజకీయనాయకుడికి లంచం ఇవ్వదలచుకుంటే ఆఫ్ఘనిస్తాన్ అక్కౌంట్‌నుంచి స్విట్జర్లాండ్ అక్కౌంట్‌కు బదలాయిస్తే అది ఎవరికీ తెలియదు. స్విట్జర్లాండ్ నుంచి అదే డబ్బు ఏదో ఒక సూట్‌కేస్ ద్వారా విదేశీ పెట్టుబడి పేరుతో దేశంలోకి ప్రవేశిస్తుంది.

ఇలాంటి వాస్తవాలు అనేకం తాజాగా వెలువడిన పనామా పేపర్స్‌లోఉన్నాయి. దేశం లోపల జరిగే కార్యకలాపాలను ఆన్‌లైన్‌ద్వారా చట్టబద్ధంగా నిర్వహించి అందులో రాబోయే లాభాలకు ముందుగానే బ్యాంకులోనే పన్ను వసూలవుతుంది. కానీ ఇక్కడొక మతలబు ఉన్నది. దేశంలో పెద్దపెద్ద కార్పోరేట్ కంపెనీలన్నీ రెండుఖాతాలు నిర్వహిస్తుంటాయి. ఒకటి షేర్ మార్కెట్ కోసం. పత్రికల్లో బహిరంగంగా ప్రకటించే త్రైమాసిక అకౌంట్లు పెద్దఎత్తున లాభాలు చూపిస్తుంటాయి. ఆ ప్రాతిపదికపై వారి షేర్ల ధరలు పెరుగుతాయి. ఆ లాభమంతా మధ్యతరగతి పొదుపుదార్ల నుంచి కార్పోరేట్ జేబుల్లోకి చేరుతుంది. రెండో అకౌంట్ సంవత్సరానికి ఒకసారి ఆదాయ పన్ను విభాగానికి సమర్పించేది. మొదట స్వల్ప లాభాలు చూపించి కొద్దోగొప్పో పన్ను కడతారు. ఆ వెంటనే అనుబంధ అకౌంట్లు సమర్పిస్తారు. ఇందులో లాభాలు తగ్గించడం లేదా నష్టాలు చూపించడం చేస్తారు. తాము ముందుగా ఎక్కువ పన్ను కట్టామని, ఇప్పుడు ఆదాయం తగ్గింది కాబట్టి తమ పన్ను వాపసు చేయాలని ఆదాయపన్ను విభాగానికి దరఖాస్తు పెట్టుకుంటారు. ఇలాంటి కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఐదు నుంచి ఆరు లక్షల కోట్ల రూపాయలు వెనక్కి




# ఎస్ఎస్‌సి - 2017 మోడల్ టెస్ట్ పేపర్లు

యుటియఫ్ అకడమిక్ విభాగం ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు (తెలుగు & ఇంగ్లీషు మీడియం) నిత్యనూతనంగా రూపొందుతూ గత రెండు దశాబ్దాలుగా విజయవంతంగా ప్రచురించబడుతున్నాయి.

విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు విశేషంగా చూరగొంటున్నాయి. అన్ని సబ్జెక్టులకు మూడ ప్రశ్నాపత్రాలు మరియు జవాబులతో పాటు అదనపు సమాచారం పొందుపరచబడు తున్నవి.

మార్చి 2017 టెస్ట్ పేపర్లు నూతన సిసిఇ పద్ధతిలో తయారు చేయబడ్డాయి. డిసెంబర్ మూడవ వారానికి అందుబాటులో ఉంటాయి. కావలసిన వారు స్థానిక యుటియఫ్ కార్యాలయాలు లేదా కార్యకర్తల ద్వారా పొందవచ్చు.

**వెల రూ.50/-**

**ఐక్యఉపాధ్యాయ ప్రచురణలు**

చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02

**నగదు రహిత వ్యవస్థ ఎవరికి లాభం?**

తిరిగి ఇచ్చేస్తున్నది.ఇది ఫోరగాన్ టాక్స్ క్రింద కేంద్రబడ్జెట్ పేపర్లలో చూపిస్తారు. ఈ అక్రమాల్లో ఎక్కడా బదిలీలు, లావాదేవీలు కనబడవు. లాభానికి, నష్టానికి మధ్యఉన్న ఈ అందరం తర్వాత నల్లడబ్బుగా మారుతుంది. కానీ ఇది చట్ట బద్ధంగా బ్యాంకు అకౌంట్లలోనే నిల్వ ఉంటుందనేది మనం మర్చిపోకూడదు.

అలాగే విదేశీ వ్యాపారాల్లో దిగుమతి పేరుతో ఇన్వాయిస్ రూపంలో కూడా నల్లధనం చలామణి అవుతుంది.అంటే రాచమర్యాదలతో మన దేశం డబ్బు విదేశాలకు తరలిపోతుంది.అలాగే రుణాల రూపంలో తీసుకొని ఎగ్గొట్టినట్లు చెబుతున్న రూ. 11లక్షలకోట్లు ఎక్కడికీ పోయుంటాయో ఊహించవచ్చు. ఆ డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తులు కనబడవు. భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారు.ఆఖరికి బ్యాంకులు నిరర్థక ఆస్తుల క్రింద వీటిని ప్రకటిస్తుంటాయి. ఇదంతా చట్టబద్ధంగా రూపాంతరం చెందిన నల్లడబ్బే. కృష్ణా గోదావరి (కెజి బేసిన్) లో ఒఎన్‌జిసి నుంచి రియలెన్స్ కంపెనీ అక్రమంగా తరలించిన గ్యాస్ విలువ రూ.17 వేల కోట్లని, తిరిగా రాబట్టాలని జస్టిస్ షా కమీషన్ సిఫార్సుచేసింది. అయినా ప్రభుత్వం ఉలుకూ పలుకూ లేకుండా ఉన్నది. దీన్ని ప్రజల భాషలో దొంగతనంకాక ఏమనాలి? నగదు రహిత ఆర్థిక వ్యవస్థ ఇలాంటి అవినీతిని ఎలా నిరోధిస్తుందో చెప్పాలి? మోడికి అత్యంత సన్నిహితుడు అదానీ ఆస్ట్రేలియాలో పెట్టుబడులు పెట్టేందుకు స్టేట్‌బ్యాంకు రూ. 6వేలకోట్లు రుణం ఇచ్చింది. ఇప్పటికే బ్యాంక్ రుణాల ఎగవేతలో, పన్ను కట్టనివారి జాబితాలో అదానీ పేరు సువర్ణాక్షరాలతో లిఖించి ఉన్నది. అయినా ఏ ధైర్యంతో ఇన్ని వేల కోట్లు సమర్పించుకున్నారు. దీన్నేమనాలి? ఇలాంటి అవినీతిని అరికట్టడానికి ఆన్‌లైన్ అకౌంట్ విధానం ఎలా ఉపయోగపడ్తుంది. కాబట్టి నగదురహిత ఆర్థికవ్యవస్థ అవినీతిని నిర్మూలించదు. దాని లక్ష్యం వేరే ఉన్నది.

గత కొన్ని సంవత్సరాలుగా చిల్లర వ్యాపారంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించాలని ప్రయత్నం జరుగుతోంది. దీనికి ప్రజల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురైంది. దానికి ప్రభుత్వాలు తలొగ్గక తప్పలేదు. ఇప్పటికే అమెజాన్, ఫ్లిఫ్‌కార్ట్ మొదలుకొని పేటియం వరకూ అనేక అంతర్జాతీయ ఫైనాన్స్ కంపెనీలు ఆన్‌లైన్ వ్యాపార లావాదేవీల్లో ప్రవేశించాయి.ఆన్‌లైన్ ద్వారా రిటైల్ వ్యాపారం జోరుగా సాగుతోంది.దాన్ని పెద్దఎత్తున బ్యాంకులు ప్రోత్సహిస్తున్నాయి. చివరికి మోడి బొమ్మలను పేటియం, జియో లాంటి కంపెనీలు ప్రచారానికి ఉపయోగించుకుంటున్నాయి. ఈ ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా మనం చెల్లించే డబ్బులో 0.11 శాతం మాస్టర్‌కార్డ్, వీసావంటి కంపెనీలకు పోతుంది. ఈ రూపంలో ఇప్పటి వరకు వందలకోట్లు మన సరిహద్దులు దాటిపోతున్నది. ఓలా, ఊబర్ వంటి టాక్సీ కంపెనీలు తక్కువ ఛార్జీతో ప్రయాణీకులను చేరవేస్తుంటాయి.ఇవి కూడా విదేశీ పెట్టుబడులతో నడుస్తున్న సంస్థలే.స్థానిక టాక్సీ కంపెనీలు దివాళా ఎత్తిన తర్వాత వారి ఆధిపత్యం మొదలవుతుంది. ఇలా చిల్లర వ్యాపారం, రవాణా, తదితర రంగాల్లో ఐదు కోట్ల మందికి పైగా నిరుద్యోగులవుతారు. వీటి స్థానంలో వచ్చే ఉపాధి 20శాతానికి లోపే ఉంటుంది.ఇలా ఆన్‌లైన్ లావాదేవీలు పూర్తిస్థాయికి చేరుకుంటే నిరుదోగ్యం పెరగటం, మన సంపద విదేశాలకు తరలడం తప్ప మరేమీ సాధించలేం.ఆఖరికి మన ఆర్థిక వ్యవస్థపై అంతర్జాతీయ పెట్టుబడి పట్టు సాధిస్తుంది.ఈ లక్ష్య సాధన కోసమే పెద్ద నోట్లపై సర్కారు ఇన్ని డ్రామాలాడుతోంది. – ( ప్రజాశక్తి సౌజన్యంతో)

# క్లాస్‌రూమ్



సివి కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

క్లాస్‌రూం అనగానే మనకు గుర్తుకు వచ్చేది ఒక గది, ఆ గదిలో నల్లబల్ల, కుర్చీ టేబులు, కుర్చీలో టీచరు. ఎదురుగా విద్యార్థులు. ఇది మన కంటికి కనిపించే భౌతిక స్వరూపం. మన ఊహల్లోకి కూడా ఇదే వస్తుంది.

టీచర్ శక్తి సామర్థ్యాలు, అంకితభావం, బోధనా పద్ధతులు, పిల్లలకూ టీచరుకు మధ్య ఉన్న మానవ సంబంధాలు, క్లాసు రూంలో ప్రజాస్వామ్యం – ఇలాంటివి కంటికి కనిపించవు. కంటికి కనిపించని ఈ విషయాలే క్లాస్‌రూమ్‌కు ప్రాణం. ఆ గది కేవలం ప్రాణం లేని శరీరం వంటిది. మన కళ్లకు ఎప్పుడూ శరీరమే కన్పిస్తుంది. ప్రాణం ఉందా లేదా అని పట్టించుకోం.

క్లాసురూం అనేది అత్యున్నతమైనచోటు. మానవ జాతి ఇప్పటి వరకు సంపాదించిన జ్ఞానం, శాస్త్ర సాంకేతిక విషయాలు, చరిత్ర, సంస్కృతీ సాహిత్యాలు, వివిధ కళలు వంటి అనేక విషయాలు తరం నుండి మరో తరానికి అందించే ప్రదేశం. భవిష్యత్తు తరాలు విజ్ఞాన వంతులుగా, బాధ్యతగల పౌరులుగా రూపుదిద్దుకొనే ప్రదేశమే క్లాస్ రూం. ఇది చాలా పెద్ద విషయంగా అనిపించవచ్చు. కాని ఒక జాతిగాని దేశంగాని క్లాస్‌రూం నుండి ఆశించేది ఇదే.

ఇలాంటి పని చేయాల్సిన క్లాస్‌రూం ఎందుకు విఫలమవుతున్నది? దీనికి అనేక కారణాలు ఉన్నాయి. వాటినన్నిటిని ఇక్కడ చర్చించడం కష్టం. రెండు ప్రధాన కారణాల గురించి వివరించడానికి ప్రయత్నిస్తాను. (1) క్లాసురూం యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోవడం. (2) పిల్లలు ఎలా నేర్చుకొంటారో శాస్త్రీయమైన అవగాహన లేకపోవడం.

1) **క్లాసురూం స్వభావం :** పదిమంది ఒకచోట చేరితే అది గుంపు స్వభావాన్ని సంతరించుకొంటుంది. కాబట్టి క్లాసురూంది గుంపు స్వభావం. గుంపుకు కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉంటాయి. గుంపుకు ఒక లక్ష్యం ఉండదు. గుంపు వినోదం పొందడానికీ లేదా విధ్వంసం సృష్టించడానికీ మాత్రమే ఉపయోగపడుతుంది. అది విధ్వంసంలోనూ వినోదం పొందుతుంది.

గుంపుకు ఆవేశం ఎక్కువ. తాత్కాలిక భావోద్వేగాలు పొందడానికి ప్రయత్నిస్తుంది. తనను తాను హిప్నటైజ్ చేసుకొంటుంది.

గుంపు గొర్రెల మందవంటిది. ముందూ వెనుకాచూడదు. మూర్ఖత్వం ఎక్కువ. విచక్షణ తర్కం వంటివి ఉండవు. గుంపులో వ్యక్తిగా ఎవరికీ సొంత ఆలోచన ఉండదు.

ఇష్టం లేకుండా ఒక చోటకు చేర్చబడిన గుంపుకు మరింతగా విధ్వంసం సృష్టించే స్వభావం ఉంటుంది. మన క్లాస్ రూం ఇలాంటిదే. వారి మనస్సులు విధ్వంసంవైపూ, బోధనా విషయాలపైనా వ్యతిరేకం గానూ ఉంటాయి. గిచ్చడం, కొట్టడం, ఒకరిపై ఒకరు తంటాలు చెప్పుకోవడం – ఇవన్నీ ఇందులో భాగమే.

టీచర్ తను చెప్పేది పిల్లలు శ్రద్ధగా వినాలను కొంటాడు. పిల్లలు కూడా బాగా చదువుకోవాలనీ టీచర్ చెప్పేది శ్రద్ధగా వినాలని క్లాసు రూమ్‌కు వస్తారు. కాని పిల్లలకు అది సాధ్యంగాదు. గుంపులో చేరగానే వ్యక్తిగత అదుపును కోల్పోతారు. ఎగరాలని, పెద్దగా అరవాలనీ ఏదో ఒకటి చేయాలనిపిస్తుంది. క్లాసురూం బయట కనిపించే దృశ్యాలను చూస్తూనో, శబ్దాలు వింటూనో, మరేదో ఆలోచిస్తూనో ఉంటారు. టీచర్ చెప్పే విషయాలు తప్ప మిగిలినవన్నీ పిల్లల్ని ఆకర్షిస్తాయి. ఆ మిగిలినవన్నీ క్లాసురూం బయట ఉంటాయి. పిల్లలు ఎప్పుడెప్పుడు బయటకు పారిపోదామా అని ఎదురు చూస్తూ ఉంటారు. మరీ ముఖ్యంగా పదేళ్ళలోపు పిల్లల్ని పట్టి ఉంచడం చాలా కష్టం.

ఐతే క్లాస్‌రూం ఎందుకూ పనికి రాదా?


క్లాసురూం పిల్లల్ని ఉత్సాహపరచడానికీ, సూచనలు ఇవ్వడానికీ, పిల్లలకు పని అప్పగించడానికీ, పిల్లలు చేసిన పని (చదువుకు సంబంధించిన పని) మంచి చెడ్డలు విశ్లేషించడానికీ సలహాలు ఇవ్వడా నికీ, సందేహాలు తీర్చడానికి ఉపయోగపడుతుంది.

2) **పిల్లలు ఇలా నేర్చుకొంటారు :** పిల్లలు చెబితే నేర్చుకోరు. చేస్తే నేర్చుకొంటారు. పిల్లలు చేస్తూ, చర్చించుకొంటూ నేర్చుకోడానికి వీలుగా వారికి వెంటవెంటనే ఏదో ఒక పని పెట్టాలి. ఇందుకోసం టీచరు పిల్లల్ని జట్లుగా విభజించాలి.

**జట్టు :** జట్టులో ఎంతమంది ఉండాలి? జట్టు ఎలా పనిచేయాలి? ఇద్దరున్నది జట్టు కాదు. వాదన మాత్రమే ఉంటుంది. లేదా సర్దు బాటుతో ముగిస్తారు. ముగ్గురున్నది ఉత్తమమైన జట్టు – నల్గురున్నది కూడా పర్వాలేదు. ఇద్దరున్నది జట్టుగా ఉండలేదు. అది జంటగా మాత్రమే ఉంటుంది. జట్టుకు టీచర్ నాయకుడిని నియమించకూడదు. సభ్యులు పనిచేస్తూ ఉన్న క్రమంలో నాయకుడు సహజంగా ఏర్పడ వచ్చు. లేకపోయినా పర్వాలేదు.

జట్టు పనిచేయడంలో పరస్పర సహకారం, చర్చ ప్రధానంగా ఉండాలి. ఒకరిపై పూర్తిగా ఆధారపడి మిగిలిన వారు ఆలోచించ కుండా ప్రేక్షకుల్లా మిగిలిపోకూడదు. జట్టులో ఉన్నప్పటికీ ఎవరికి వారు స్వయంగా ప్రతి ఒక్కరూ ఏకాంతంలో పనిచేయడం నేర్చుకోవాలి. చూసికాపీ కొట్టుకోకూడదు. టీచర్ పిల్లల్ని గమనిస్తూ






# 2017 డైరీ రెడీ

2017 యుటియఫ్ డైరీ ఆకర్షణీయమైన డిజైను, మన్నికైన బైండింగ్, నాణ్యమైన పేపర్, విలువైన సమాచారంతో సిద్ధమైంది. డైరీతోపాటు అధ్యాపకదర్శిని 50 (2016లో వెలువడిన జిఓల పుస్తకం), రంగులవాల్ క్యాలెండర్ ఉచితం. అదనంగా కావలసివస్తే వాల్ క్యాలెండర్ రూ.15/-లు, స్టిక్కర్ క్యాలెండర్ రూ.3/-

కావలసిన వారు యుటియఫ్ జిల్లా శాఖలు, బాధ్యులకు అడ్వాన్స్ చెల్లించి మీ కాపీని పొందగలరు.

వెల ₹ 140




వ్యక్తిగతంగా ఆలోచించడానికి పనిచేయడానికీ ప్రోత్సహించాలి. మెదడుతో చేసే పని ఏకాంతంలోనే చేయాలి. ఇది ఆలోచించడానికి, ఆనందించడానికి అత్యున్నతమైన స్థితి.

**ఏకాంతంలో :** ఏకాంతం అనేది భౌతికంగా ఒంటరిగా ఉన్నట్లు కన్పిస్తుంది. కాని ఏకాంతంలో మనిషి ప్రతి క్షణం ప్రపంచంతో అనుసంధానమై ఉంటాడు. మానసికంగా ఆనందంగా వుంటాడు.

పుస్తకాలు చదువుతూనో, రాసుకొంటానో, ప్రయోగాలు చేస్తూనో, కళలు సృష్టిస్తూనో, ఆస్వాదిస్తూనో ఇలా ఏదో ఒక పనిచేస్తూ వుంటారు. కాబట్టి నేర్చుకోవడంలో, తెలుసుకోవడంలో ఏకాంతానిదే ప్రధాన పాత్ర.

మేధావులు, కవులు, కళాకారులు, శాస్త్రవేత్తలు తత్వవేత్తలు ఏకాంతాన్నే ఎక్కువగా కోరుకొంటారు. వాళ్ళు ప్రపంచానికి ఏదో ఒకటి ఇవ్వడానికీ, సమస్యల పరిష్కారానికీ, సృష్టి రహస్యాల గుట్టు విప్పడానికీ తీవ్రంగా ప్రయత్నిస్తూ ఉంటారు. ఇది మానవుడి అత్యుతన్నత స్థితి.

పిల్లల్ని కూడా ఏకాంతాన్ని ఆస్వాదించే దిశగా ప్రోత్సహించాలి. ఇందుకు మొదటి దశలో గ్రంథ పఠనం, గణితం, సంగీతం, ఉపయోగపడతాయి. కాని ఒంటరులుగా మిగిలిపోకుండా జాగ్రత్తపడాలి.

**ఒంటరిగా :** ఒంటరిగా ఉండడం వేరు ఏకాంతంగా ఉండడం వేరు. ఏకాంతంలో ప్రపంచంతో అనుసంధానమై ఉంటారు. ఒంటరితనంలో ప్రపంచంతో సంబంధాన్ని తెంచుకొని ఉంటారు. భౌతికంగా నల్గురితో కలిసి ఉన్నప్పటికీ ఎవరితో సంబంధం లేకుండా ఒంటరిగా మిగిలిపోయి ఉంటారు. ఒంటరి తనంలో దుఃఖమే ఉంటుంది. అసూయ, కోపం, భయం, ఓటమి, విచారం వంటివి ఆక్రమించి మనిషిని కృంగదీస్తాయి. ఎక్కడికో దూరంగా పారిపోవాలను కుంటారు. కాని ఎక్కడికీ పారిపోలేరు.

కొంతమంది పిల్లలు క్లాసురూంలో ఒంటరులైపోతారు. ఎక్కువ భాగం చదువులో వెనుకబడి ఉండడంవలన ఇది జరుగుతుంది. ఏవో న్యూనతా భావాలు మనస్సులో ఉండవచ్చు. ఇలాంటి స్థితిలో పిల్లలకు టీచర్ చెప్పే విషయాలు వినాలనిపించదు. అసలు టీచరు మీద స్కూలు మీద ఇష్టం ఉండదు. నేర్చుకొనేది ఏమీ ఉండదు. నటిస్తూ కాలక్షేపం చేస్తూ ఉంటారు. తనను తాను మభ్యపెట్టుకోడానికీ సహచరులను మభ్యపెట్టడానికీ రకరకాల అబద్ధాలు చెబుతూ ఉంటారు.

ఇంట్లో కూడా తల్లిదండ్రుల వత్తిడి ఎక్కువైనప్పుడు మరింత ఒంటరులై పోతారు. ఇంటినుండి పారిపోవడమో, లేదా ఆత్మహత్య చేసుకోవడమో జరుగుతుంది.

ఇలాంటి పిల్లలపై తల్లిదండ్రులు టీచర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి. వారి సమస్యల్ని సున్నితంగా పరిష్కరించాలి.

పిల్లలు గుంపులో కలిసిపోయి గుంపు స్వభావం సంతరించుకోకుండాను, ఒంటరిగా మిగిలిపోయి కృంగిపోకుండాను జాగ్రత్తపడాలి. ఒక మంచి జట్టులో ఉండేటట్లు పిల్లల్ని ప్రోత్సహించాలి. తన బిడ్డ స్నేహితుల్ని ఇంటికి పిలిపించి కుటుంబ సభ్యులకు పరిచయం చేయాలి. దీనివల్ల పిల్లల్లో రహస్యంగా ఉన్న అపరిమితమైన స్వేచ్ఛను, వెకిలి పనుల్ని నియంత్రణలో పెట్టవచ్చు.

పిల్లలు తాను తల్లిదండ్రుల వద్ద బాధ్యతారాహిత్యంగా ఉన్నప్పటికీ స్నేహితుల తల్లిదండ్రుల వద్ద బాధ్యతగా ఉంటారు. తమ స్నేహితుల్ని గౌరవించి స్వీకరించినందుకు పిల్లలు తల్లిదండ్రుల దగ్గర బాధ్యతగా ఉంటారు.

**ముగింపు :** టీచర్ మొదట క్లాస్‌రూం స్వభావాన్ని అర్థం చేసుకోవాలి. పిల్లల్ని గుంపునుండి విడదీసి జట్టులోగాని, ఏకాంతంలో గాని పనిచేసే విధంగా తన ప్రణాళికను రూపొందించుకోవాలి.

వారిచేత చేయించే పని విసుగు పుట్టకుండాను, భయపెట్టేటట్లు ఉండకుండాను జాగ్రత్తపడాలి. సుదీర్ఘమైన నీతిబోధలు, బెదిరింపులు పిల్లల్ని క్లాస్‌రూమ్‌కు వ్యతిరేకంగా చేస్తాయి. టీచర్ పిల్లలకు ఎంత సన్నిహితంగా ఉంటే క్లాస్‌రూమ్ అంతసౌఖ్యంగా ఉంటుంది. క్లాస్ రూమ్‌కు ప్రాణం వస్తుంది. ప్రాణం ఉన్న క్లాస్ రూమ్‌లో పిల్లలు విజ్ఞాన వంతులుగాను, బాధ్యతగల పౌరులుగాను తయారువుతారు.

# ఉద్యోగులు ఆదాయపు పన్ను 2016-17

2016-17 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి (01.04.2016 నుండి 31.03.2017 వరకు గల ఆదాయము) ఉద్యోగులు చెల్లింపు చేయవసిన అదాయపుపన్ను లెక్కింపు విధానము పరిశీలిద్దాము.

I. **వేతనాదాయంగా పరిగణించే అంశాలు:**

1. మూలవేతనము, డి.ఎ., హెచ్.ఆర్.ఎ., సి.సి.ఏ, ప్రోత్సాహిక ఇంక్రిమెంట్లు, ఐ.ఆర్. 2 వేతనబకాయిలు, వేతన అడ్వాన్స్, 3. పెన్షన్, 4.సరెండర్ లీవు, 5.బోనస్, 6.నూతన పెన్షన్ పథకంలో ప్రభుత్వ వాటా. 7. 15 వేలు మించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్

II. **వేతనాదాయంగా పరిగణించబడని అంశములు:**

1. గ్రాట్యుటీ, 2.కమ్యూటెడ్ పెన్షన్, 3.యల్.టి.సి., 4.పి.యఫ్ నుండి చెల్లింపులు, 5.టూర్/ట్రాన్స్‌ఫర్ టి.ఎ., డి.ఎ., 6. రిటైరైన తదుపరి సంపాదిత, అర్థజీతపు సెలవు నగదు, 7 కన్వేయన్స్ అలవెన్సు, 8. 15 వేలలోపు మెడికల్ రీయింబర్స్‌మెంట్, 9. ఎడ్యుకేషన్ అలవెన్స్.

III. **మినహాయింపు/ తగ్గింపు లభించే అంశాలు:**

**1. హెచ్.ఆర్.ఎ.:** సెక్షన్ 10 (13ఎ):1. వాస్తవంగా పొందిన హెచ్.ఆర్.ఎ.(బి) వేతనంలో 10 శాతం కంటే అదనంగా చెల్లించిన ఇంటి అద్దె అనగా చెల్లించిన అద్దె - (మూలవేతనం + డిఎ) × 10% (సి) వేతనంలో 40 శాతం (మెట్రో నగరాలైతే 50%) ఈ మూడింటిలో తక్కువైన మొత్తం, ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**గమనిక:** 1. స్వంత ఇంటిలో నివసిస్తుంటే హెచ్ఆర్ఎ మినహాయింపు వర్తించదు. హెచ్ఆర్ఎ నెలకు రూ.3000/-ల పైన ఉంటే రశీదు జతపరచాలి. 2. వాస్తవంగా చెల్లించిన ఇంటి అద్దె సంవత్సరానికి లక్ష రూపాయలకు మించితే రశీదులో ఇంటి యజమాని పాన్ నెంబరు తప్పనిసరిగా పేర్కొనాలి. పాన్ నెంబర్ లేనిచో యజమాని ఇంటిచిరునామా పూర్తిగా వ్రాయాలి.



**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**
ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు

**2. వృత్తి పన్ను:** (సెక్షన్ 16) : ఉద్యోగి ఆ సంవత్సరంలో పన్నుగా చెల్లించిన మొత్తం ఆదాయం నుండి తగ్గించబడుతుంది.

**3. ఎ) గృహ నిర్మాణ అప్పు: (సెక్షన్ 24బి):** గృహ నిర్మాణమునకు అప్పు తీసుకొని స్వంతంగా నివాసమున్నచో లేదా మరమ్మత్తుల కొరకు చెల్లించిన వడ్డీ రూ.30,000/-లు వరకు మినహాయింపు కలదు. 01.04.1999 తర్వాతలోను తీసుకొని, లోను తీసుకున్న మూడు సంవత్సరముల లోపు గృహ నిర్మాణం/ కొనుగోలు చేసి వుంటే 2,00,000/-ల వరకు మినహాయింపు పొందవచ్చును.

**బి) సెక్షన్ 80ఇఇ:** క్రింది షరతులతో 24'బి'కి అదనంగా మరొక రూ. 50,000/-లు. ఇంటి నిర్మాణ అప్పుపై వడ్డీని రాయితీగా పొందవచ్చు. (1) ఇంటి నిర్మాణం అప్పు 2016-17లో మంజూరు చేసి వుండాలి. (2) అప్పు 35 లక్షలలోపు ఉండాలి. (3) ఇంటి విలువ 50 లక్షలపైన ఉండాలి. (4) ఉద్యోగి పేరుతో మరో గృహం ఉండ రాదు.

**4. సెక్షన్ 80 సి క్రింద తగ్గింపులు:** 1. ఎల్ఐసి, జిఐఎస్,పిఎఫ్, ఎస్ఎస్‌పి, యూలిప్స్, అనుమతించిన మ్యాచువల్ ఫండ్ యూనిట్స్ పెన్షన్ ఫండ్, పిపియఫ్, పిఎల్ఐ కు చెల్లించిన ప్రీమియం/చందా. 2. గృహ నిర్మాణమునకు తీసుకున్న అప్పు తీర్చుటకు చెల్లించిన అసలు. 3. ఇద్దరు పిల్లలకు చెల్లించిన ట్యూషన్ ఫీజు, 4.పోస్టాఫీసు లేదా షెడ్యూల్ బ్యాంకులో కనీసం 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ చేసిన టర్మ్‌డిపాజిట్లు, 5. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీం 2004. 6. సుకన్య సంవృద్ధి అక్కౌంట్.

**5. సెక్షన్ 80 సిసిసి:** ఎల్ఐసి / కేంద్ర ప్రభుత్వం గురించిన పెన్షన్ స్కీమ్‌కు చెల్లించిన కంట్రిబ్యూషన్.

**6. సెక్షన్ 80 సిసిడి (1) :** నూతన పెన్షన్ స్కీమ్‌కి (కంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్) వేతనంలో చెల్లించిన 10 శాతం కంట్రిబ్యూషన్.

**గమనిక:** పైన తెలిపిన 4,5,6లకు చెందిన 80 సి, 80 సిసిసి, 80 సిసిడి(1) సెక్షన్‌ల క్రింద కలిపి మొత్తం 1.5 లక్ష గరిష్ట పరిమితి వరకు మాత్రమే మినహాయింపు వర్తిస్తుంది.

**80 సిసిడి (1బి) :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కి చెల్లించిన మొత్తం గరిష్టంగా మరొక రూ.50,000/-లను అదనంగా మినహాయింపు పొందవచ్చు. ఇది సేవింగ్స్ మాత్రం రూ.1,50,000/-లకు అదనం. కాంట్రిబ్యూటరీ పెన్షన్‌కు చెల్లించిన మొత్తం 80 సిసిడి(1) & (1బి) లలో విభించి చూపుకోవచ్చు.

**7. సెక్షన్ 80 సిసిజి:** వార్షిక ఆదాయం 12 లక్షలలోపు ఉన్న వారు రాజీవ్ గాంధీ ఈక్విటీ స్కీమ్ క్రింద గరిష్టంగా రూ.50,000/- వరకు పొదుపు చేసి గరిష్టంగా రూ.25,000/- వరకు పన్ను మినహాయింపు పొందవచ్చు.

**8. విరాళములు: (సెక్షన్ 80జి):** ముఖ్యమంత్రి/ప్రధానమంత్రి సహాయనిధికి చెల్లించే మొత్తం 100% కు, అనుమతించిన మత/స్వచ్ఛంద సంస్థలకు / రాజకీయ పార్టీలకు ఇచ్చిన విరాళాలలో 50 శాతం వరకు ఆదాయం నుండి మినహాయింపు లభిస్తుంది.

**9. వైద్యఖర్చులు: (సెక్షన్ 80 డిడిబి) :** ఉద్యోగి స్వంత/ ఆధారితుల తీవ్ర రోగాల చికిత్సకై చేసిన వాస్తవ ఖర్చులో రూ.40,000/-ల వరకు (60 సం॥ దాటిన వారికి 60,000/-లు, 80 సం॥లు దాటిన వారికి 80,000/-లు) మినహాయింపు కలదు. ఈ మినహాయింపు కొరకు 10(ఐ) పారంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పి.జి., డిగ్రీ కలిగిన న్యూరాలజిస్టు, అంకాలజిస్టు, హెమటోల జిస్ట్, యూరాలజిస్టు, ఇమ్యూనోలోజిస్టు, నెఫ్రాలజిస్టు లేదా స్పెషలిస్టు డాక్టర్ ధృవపత్రము జతచేయాలి.

**గమనిక:** పైన తెలిపిన 8వ అంశములలో 80 జి సెక్షన్‌లో 50% మినహాయింపు వర్తించే విరాళముల మినహాయింపు, 9వ అంశములో (సెక్షన్ 8డిడిబి) మినహాయింపులు డిడిఓలు చేయరాదని ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ సర్కులర్ ఇవ్వటం జరిగింది. జులై నెలలో ఐటి డిపార్ట్‌మెంట్‌కు దాఖలు చేసే రిటర్న్‌లో పై అంశములను చూపి మినహాయింపు కోరితే దాని తాలూకు చెల్లించి పన్ను రీఫండ్ చేయబడుతుంది.

**10. మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియం: (సెక్షన్ 80 డి):** ఉద్యోగి, భార్య/భర్త, పిల్లలకై చెల్లించిన ప్రీమియం రూ.25,000/-, తల్లిదండ్రులకై చెల్లించిన ప్రీమియం 25,000/- ల వరకు(సీనియర్ సిటిజన్స్ అయితే 30,000ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**11. వికలాంగ ఉద్యోగికి ప్రత్యేక తగ్గింపు:** (సెక్షన్ 80 యు) వైద్యాధికారి యిచ్చిన ధృవ పత్రమును బట్టి 40 % వైకల్యం గల వారికి రూ. 75వేలు, 80% కన్న ఎక్కువ వైకల్యము కలవారికి రూ.1,25,000/-లు వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**12. వికలాంగులైన ఆధారితుల ఖర్చు:** (సెక్షన్ 80 డిడి): మానసిక/ శారీరక/

వైకల్యము గల ఆధారితుల వైద్యం, నిర్వహణ పోషణకై చేసిన ఖర్చులను రూ.75,000/- ల వరకు మినహాయింపు లభిస్తుంది. తీవ్ర వైకల్యమైతే, 1,25,000/-ల వరకు మినహాయింపు వర్తిస్తుంది.

**13. విద్యారుణం:** (సెక్షన్-80ఇ) ఉద్యోగి, భార్య/భర్త, పిల్లల ఉన్నత చదువులకై తీసుకున్న అప్పుపై చెల్లించిన వడ్డీని ఆదాయంలో నుండి 7 సం॥ల వరకు లేదా అప్పు తీరే వరకు ఏది ముందైతే అప్పటి వరకు మినహాయింపు వర్తిస్తుంది.

IV. **పన్ను రేట్లు:** పైన తెలిపిన III అంశములోని 1 నుండి 13 అంశము వరకు మినహాయింపులన్నిటిని మొత్తం ఆదాయం నుండి తీసివేసిన తర్వాత మిగిలిన మొత్తం (పన్ను విధించిన దగిన ఆదాయం) నకు కింద తెలిపిన విధంగా పన్ను లెక్కించాలి.

| వ సం | పన్ను విధించదగిన ఆదాయం | పన్ను (60 సం॥ల లోపు స్త్రీ పురుషులందరికీ |
|---|---|---|
| 1. | 2.5 లక్షల వరకు | లేదు |
| 2. | 2.5లక్షల నుండి 5లక్షల వరకు | 2.5 లక్షలు దాటిన ఆదాయం పైన 10% |
| 3. | 5లక్షల నుండి 10లక్షల వరకు | 25 వేలు+ 5 లక్షలు దాటిన ఆదాయంపై 20% |
| 4. | 10 లక్షల పైన | 1,25,000+10 లక్షలు దాటిన ఆదాయంపై 30% |

**పన్ను రిబేటు:** పన్ను విధించదగిన ఆదాయం 5 లక్షలలోపు ఉన్నట్లయితే పై పట్టిక ప్రకారం లెక్కించిన పన్నులో గరిష్టంగా 5 వేల వరకు రిబేటు ఇస్తారు (సెక్షన్ 87ఎ)

**విద్యాసెస్సు:** రిబేటు పోను మిగిలిన పన్ను పై 3% విద్యా సెస్సు విధించబడుతుంది.

**గమనిక:** 60 సం॥ వయస్సు దాటిన వారికి 3 లక్షల వరకు 80 సం॥ వయస్సు దాటిన వారికి 5 లక్షల వరకు పన్నులేదు.

V. **పన్ను చెల్లించవలసిన విధానం:** డ్రాయింగ్ అధికారుల రాబోవు సం॥ కాలానికి ముందుగానే చెల్లించవలసిన పన్నును అంచనా వేసి, ప్రతినెలా జీతపు బిల్లులో మినహాయించాలి. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఆ క్వార్టర్‌కు చెల్లించిన పన్ను వివరాలను ఆన్‌లైన్‌లో ఫారం 24Q సమర్పించాలి. మార్చి, ఏప్రిల్, మే మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జులై 31లోపు జూన్, జూలై, ఆగష్టు మాసముల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును అక్టోబరు 31లోపు, సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ నెలల జీతాల బిల్లులో మినహాయించిన పన్నును జనవరి 31లోపు డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి మాసముల జీతపు బిల్లులో మినహాయించిన పన్నును మే 15 లోపు 24Q ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇది పూర్తిగా డ్రాయింగ్ అధికారుల భాధ్యత. ఫారాలు పంపటానికి టిన్ ఫెసిలిటీ సెంటర్లను ఉపయోగించు కోవచ్చు.

VI. **సమర్పించవలసిన ఫారాలు:** డ్రాయింగ్ అధికారులు ప్రతి క్వార్టర్‌కు 24Qను సమర్పించాలి. ప్రతి ఉద్యోగి ఫారం - 16ను ఫిబ్రవరి నెల జీతాల బిల్లుతోపాటు ట్రెజరీ అధికారులకు సమర్పించాలి.

5 లక్షల పైన ఆదాయం కలవారు జూలై 31లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్నుశాఖకు రిటర్ను సమర్పించాలి. 5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు కూడా రిఫండ్ రావాల్సిన పన్ను ఉన్నచో ఈ ఫారం సమర్పిస్తే అదనంగా చెల్లించిన పన్నురిఫండ్ చేస్తారు.

**గమనిక:** 1. ప్రతి ఉద్యోగి పాన్ నెం., ప్రతి డి.డి.ఓ టాన్ నెం. కలిగి ఉండాలి. 2. ముందు సంవత్సరాలకు సంబంధించి ఏవైనా అరియర్సు డ్రా చేసి ఉన్నచో ఫారం 10 ఇ సమర్పించి మినహాయింపు పొందవచ్చు. 3. డిడిఓలు ట్రెజరీ కార్యాలయం నుండి బిన్ తీసుకోవాలి. ☯

**COMPUTATION OF INCOME TAX FOR THE**
**FINANCIAL YEAR 2016-2017 (MODEL SHEET)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | Name of the Employee | : | ............................... | | |
| 2. | Designation | : | ............................... | | |
| 3. | Name of the Office Address | : | ............................... | | |
| 4. | Salary Income | : | | | |
| a) | Pay | : | | Rs. | 5,25,000 |
| b) | DA | : | | Rs. | 45,250 |
| c) | HRA | : | | Rs. | 63,000 |
| d) | CCA | : | | Rs. | - |
| e) | Spl.Pay/PP | : | | Rs. | - |
| f) | Other allowances | : | | Rs. | 480 |
| | Gross Total Income: | | | Rs. | 6,33,730 |
| 5. | H.R.A. Exemption. (Least of the following) | | | | |
| i) | HRA actually received | : | 63,000 | Rs. | |
| ii) | Rent paid in excess of 10% of Salary | : | 68,350 | Rs. | |
| iii) | 40% of Salary | : | 2,28,100 | Rs. | |
| | Least of the Above 3: | | | Rs. | 63,000 |
| 6. | Total Income(4-5): | | | Rs. | 5,70,730 |
| 7. | Deductions | : | | | |
| a) | P Tax (u/s 16) | : | | Rs. | 2,400 |
| b) | Intrest Paid on Housing Loan (u/s 24-b) | : | | Rs. | - |
| c) | Medical Reiumb-ersment if any | : | | Rs. | - |
| | Total (A to C) | : | | Rs. | 2,400 |
| 8. | Net Income (6-7) | : | | Rs. | 5,68,330 |
| 9. | Deductions Under Chapter VI-A (Section 80C.80-CCC, 80CCD(i) Maximum 1.5 Lakhs) | | | | |
| a) | GPF | : | | Rs. | Nil |
| b) | A.P.G.L.I. | : | | Rs. | 13,800 |
| c) | GIS | : | | Rs. | 720 |
| d) | Housing Loan Prl. amount | : | | Rs.. | - |
| e) | Tuition Fees | : | | Rs. | 45,000 |
| f) | NSC | : | | Rs. | - |
| g) | LIC | : | | Rs. | 35,700 |
| h) | CPS 80CCD(1) | : | | Rs. | 54,700 |
| | Total (80C,80CCC, 80CCD(i) | : | 1,50,000 | Rs. | 1,50,000 |
| 10. | Total Income (8-9) | : | | Rs. | 4,18,330 |
| | Deductions Under Chapter VI-A | | | | |
| 1) | Medical Insurance(80-D) | : | | Rs. | - |
| 2) | Handicapped Dependent (80 DD) | : | | Rs. | - |
| 3) | Medical Treatment (80 DDB) | : | | Rs. | - |
| 4) | Int. Paid on Edn. Loan (80E) | : | | Rs. | 24,000 |
| 5) | Donations C.M. Relief Fund (80G) | : | | Rs. | 3,028 |
| 11. | CPS 80CCD(1B) | : | | Rs. | 2,245 |
| 12. | Aggregate of deductible above(10 to 11) | : | | Rs. | 29,273 |
| 13. | Net Taxable Income(10-12) | : | | Rs. | 3,89,057 |
| | Rounded to | : | | Rs. | 3,89,060 |
| 14. | Tax Payable on total Income | : | | Rs. | 13,906 |
| 15. | Rebate(Sec. 87A) | : | | Rs. | 5,000 |
| 16. | Net Tax | : | | Rs. | 8,906 |
| 17. | Add. Surcharge | : | | Rs. | - |
| 18. | Education Cess(3%) | : | | Rs. | 267 |
| 19. | Tax Payable (14+15+16) | : | | Rs. | 9,173 |
| 20. | Less: Already paid Tax | : | | Rs. | - |
| 21. | Tax Payable/Refundable | : | | Rs. | 9,173 |

*Sign of the Employer* *Sing of the Employee*

# జిల్లాల కౌన్సిల్ సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి
### విద్య ప్రైవేటీకరణను ఆపాలి - యుటియఫ్



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్య ప్రైవేటీ కరణను ఆపాలని యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నవంబర్ 12న పాలకొండ శ్రీవాసవీ తిరుమల కళ్యాణ మండ పంలో యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. రాము ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, రవాణా తదితర రంగాలను కార్పోరేట్లకు అప్పజెప్పాలని చూడటాన్ని తీవ్రంగా దుయ్య బట్టారు. ఉద్యమాల ద్వారా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొడతామని హెచ్చరించారు. ముందుగా యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు కుప్పిలి కామేశ్వరరావు ఆవిష్కరించారు.

యుటియఫ్ కౌన్సిల్ సమావేశాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిస్తూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకై నవంబర్ 29న యుటియఫ్ ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ కార్య క్రమాన్ని లక్షలాదిమంది ఉపాధ్యాయులతో నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తెస్తామని తెలిపారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ఎంఇఓ, జెఎల్ తదితర ప్రమోషన్లు కల్పించాలని, పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడ్ చెయ్యాలని, రేషనలైజేషన్, ఉపా ధ్యాయ పోస్టుల రద్దును ఆపాలని, స్పెషల్ టీచర్ల నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని, 2008 డిఎస్‌సి టీచర్ల, మున్సిపల్, గిరిజన సంక్షేమ, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పిఆర్‌సి అరియర్లు, డిఏ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు ప్రసంగిస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా ఉపా ధ్యాయ సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం నికరంగా కృషి చేస్తున్న యుటియఫ్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర కార్యదర్శి నివేదికను, జిల్లా కోశాధికారి పొందూరు అప్పారావు ఆర్థిక నివేదికను, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎస్.మహేష్ ఆడిట్ నివేదికను ప్రవేశపెట్టారు. కార్యదర్శి ఆర్థిక నివేదికలను జిల్లా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల ఐక్య కార్యాచరణతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అందుకు నాయకత్వం వహిస్తున్న యుటియఫ్‌ను అభినందించారు.

జిల్లా సహాధ్యక్షులు ఎం.వాగ్దేవి, బమ్మిడి శ్రీరామమూర్తి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రామలక్ష్మి, జిల్లా కార్యదర్శులు ఆరిక భాస్కరావు, పి.ధర్మారావు, ఎస్.జగదీశ్వరరావు, కె.గౌరినాయుడు, ఎస్.జగదీశ్వర రావు, డి.ప్రకాశరావు, జి.చంద్రశేఖరనాయుడు, కె.వైకుంఠరావు, ఉమాశంకర్, జి.విజయకుమారి, ఎల్.బాబురావు, జె.చినబాబు, కె.వి. శ్రీరామమూర్తి, జి.కోదండరావు, కె.చంద్రరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ బొడ్డే పల్లి జనార్ధనరావు, సి.మురళి, తులసీదాస్, కె.శ్రీనివాసరావు, ఏపి మహిళా టీచర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, హెడ్ మాస్టర్ల సంఘ నాయకులు గుంట కేశవరావు, జెవివి అధ్యక్షులు పద్మనాభం, 38 మండలాల, 2 పట్టణాలు, 1 ఐటిడిఏ మొత్తం 41 మండల పట్టణ యూనిట్ల నుండి నాయకత్వం జిల్లా కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### నూతన విద్యా విధానం ముసాయిదాను సవరించాలి



యుటియఫ్ విజయనగరం జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 20న సంస్థానం ఉన్నత పాఠశాలలో జరిగాయి. తొలుత యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి డి.రాము ఆవిష్కరించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ కౌన్సిల్ సమావేశాలను యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా విద్యారంగంలో సంక్షోభం తలెత్తిందని అన్నారు. ఫలితం గా గుణాత్మక విద్యకంటే ప్రచార ఆర్భాటాలకే ప్రాధాన్యతనిస్తుందని అన్నారు.

ప్రభుత్వం పాఠశాలలను, మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే పనిలో ఉందని, అంతేకాక విద్యాహక్కు చట్టాన్ని తలదన్నే విధంగా సంస్కరణలు వస్తున్నాయన్నారు. టీచర్లను బోధనకు పరిమితం చేయకుండా అన్ని రకాల ప్రభుత్వ కార్యక్రమాలను పాఠశాలలు కేంద్రంగా నిర్వహించమనడం సరైనది కాదన్నారు. విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టడానికి ప్రణాళికలు వేస్తున్నారని, 2016 నూతన విద్యా విధానం ముసాయిదాను సంస్కరించాలన్నారు.

ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం.అజశర్మ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా తప్పనిసరి అని,

పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఇరిగేషన్, గిరిజన విశ్వ విద్యాలయం, ఉపాధి అవకాశాలను అభివృద్ధి చేయకుండా ఈ ప్రాంతం వెనుకబాటు తనం పోదని అన్నారు. విద్యారంగాన్ని ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని, ప్రభుత్వం పెన్షన్ విధానం పునరుద్ధరించాలని అందుకు పోరాటాలను ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను మండలికి పంపించాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ యుటియఫ్ నిరంతరం ప్రత్యమ్నాయాలు చూపుతూ, విద్యారంగ పరిరక్షణకు పాటు పడుతుందని అన్నారు. హెల్త్‌కార్డులు, పిఆర్‌సి ఎరియర్సుపై రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని అన్నారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి నివేదికను ప్రవేశ పెట్టారు. సంవత్సర కాలంలో సంఘం చేపట్టిన కార్యక్రమాలు, విద్యారంగంలో ఉపాధ్యాయుల పరిస్థితి, పాఠశాలల సర్వేలు, సిపిఎస్ పోరాటాలు, పాఠశాలల్లో యుటియఫ్ ఉపాధ్యాయుల కృషిని వివరించారు. నివేదికపై 38 మండల/ పట్టణ శాఖల నుండి ప్రతి నిధులు చర్చించారు. గిరిజన, మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై భవిష్యత్ కర్తవ్యాలు, పోరాటాలు ప్రకటించారు.

రాష్ట్ర కార్యదర్శి డి.రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణా రావు, గౌరవాధ్యక్షులు ఎం.శివవర్మ, సహాధ్యక్షులు ఎస్.మురళీ మోహన్, జి.నిర్మల, కోశాధికారి రమేష్ పట్నాయక్‌లు మాట్లాడారు. 21మంది జిల్లా కార్యదర్శులు పాఠశాలలు, ఉపాధ్యాయ, సామాజిక సమస్యలపై 50 తీర్మానాలను కౌన్సిల్‌లో ప్రతిపాదించారు.

అనంతరం విజయనగరం జిల్లా యుటియఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ వ్యవహరించారు.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు అల్లూరి శివవర్మ, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఎస్.మురళీమోహనరావు, జి.నిర్మల, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, కోశాధికారి జె.రమేష్‌చంద్ర పట్నాయక్.

**కార్యదర్శులు :** ఎన్.వెంకటరావు, జి.వెంకటరావు, ఎ.రాములప్పడు, ఎన్.శ్రీరాములు, ఎం.కృష్ణారావు, టి.రమేష్, ఎం.అప్పలనాయుడు, ఎ.సత్యశ్రీనివాసు, జె.ఎ.వి.ఆర్.కె.ఈశ్వరరావు, పి.శ్రీనివాసరావు, పి. మధుసూదనరావు, వై.స్వామినాయుడు, జి.పార్వతి, పి.లక్ష్మణ, వి.ప్రసన్నకుమార్.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ ఎస్.నాగరాజు, సభ్యులు ఎ.కుసుమన్న, జి. రాజారావు, బి.బంగార్రాజు, టి.ఎ.ఎన్.సత్యరావు, కె.త్రినాథరావు, జివివి ప్రసాద్.

### మోడల్ స్కూల్ టీచర్లకు పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

ఏపి మోడల్ స్కూల్ టీచర్లకు పిఆర్‌సి వెంటనే ప్రకటించి అమలు చేయాలని, ఖాళీలలో నియామకాలు పూర్తిచేయాలని, హాస్టల్ వార్డెన్స్ నియామకాలు చేయాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రాయితీలు, ప్రయోజనాలు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం శ్యామల స్టడీ సర్కిల్‌లో ఏపి మోడల్ స్కూల్ టీచర్ల ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 6న లక్ష్మునాయుడు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి గుంట లక్ష్మీనారాయణ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. బి.సురేష్ ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు బి.శ్రీరామ మూర్తిలు సందేశమిచ్చారు.

గొంటి గిరిధర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా ఏపి మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

గౌరవాధ్యక్షులు సిహెచ్.కృష్ణారావు, అధ్యక్షులుగా గుంట లక్ష్మీ నారాయణ, ప్రధానకార్యదర్శి బడగల సురేష్, అసోసియేట్ అధ్యక్షులు ఎస్.కిశోర్‌కుమార్, ,కోశాధికారి పి.రాజు, వైస్ ప్రెసిడెంట్స్ కవితా సాహు, పి.శ్రీధర్, లక్ష్మ నాయుడు, ఆర్.శ్రీనివాసరావు, కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, నూక ఉమ, టి.ప్రసాద్, టి.జీవన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం జిల్లా**

### విద్యా ప్రైవేటీకరణను తిప్పికొట్టాలి



విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను, నూతన జాతీయ విద్యా విధానాన్ని తిప్పికొట్టాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా 38వ మహాసభలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నవంబర్ 13న జరిగాయి. ముందుగా యుటియఫ్ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు రాపేటి రామకొండల రావు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మహాసభలకు జిల్లా అధ్యక్షులు కెకె జాజులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాము మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ ప్రైవేటీకరణకు పూనుకొంటుందని అన్నారు. యుటియఫ్ కార్యకర్తలు పాఠశాలలను పరిరక్షించుకొనే బాధ్యతలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యావిధానం దేశంలో వివిధ వర్గాల మధ్య అంత రాలను పెంచుతుందని, అందువల్ల దానిని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మరో ముఖ్య అతిథి ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధానకార్యదర్శి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పిడిఎఫ్ అభ్యర్థి ఎ.అజశర్మ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వ్యతిరేక చర్యలను చేపడుతుందని విమర్శించారు. ఐక్య పోరాటాల ద్వారా వీటిని తిప్పి కొట్టి, ఉపాధ్యాయ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారు లేకుండా చేసుకునేందుకు ఎమ్మెల్సీ స్థానాలను చేజిక్కించుకోవడానికి అధికార పార్టీ అన్ని అడ్డదారులు తొక్కుతుందని విమర్శించారు. నీతి, నిజాయితీ తో పనిచేస్తూ సామాన్యుల సమస్యలపై గళమెత్తే, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలను వినిపించే వారు పిడిఎఫ్ అభ్యర్థులని చెప్పారు.

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ :* టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **ప్రసూతి సెలవును ఏదైన సెలవుతో కలిపి వాడుకో వచ్చునా?**

**- కె.నాగరాజు, నెల్లూరు**

**జవాబు :** ఎఫ్ఆర్ 101(ఎ) ప్రకారం మెడికల్ సర్టిఫికెట్ జత పరిచి అర్హతగల సెలవును ప్రసూతి సెలవుతో కలిపి (ముందు, వెనుక) వాడుకొనవచ్చును.

ప్రశ్న : **నేను తెలుగుమీడియం ఎస్‌జిటిగా పనిచేయుచున్నాను. తదుపరి ఎస్ఎస్‌సి, డిగ్రీ ఉర్దూ మీడియంతో చేసి యున్నాను. నేను స్కూల్ అసిస్టెంట్ (బయో లాజికల్ సైన్స్) పోస్టుకు ప్రమోషన్‌కి అర్హుడ నేనా?**

**- ఎస్ఎం భాషా, కడప**

**జవాబు :** జిఓ ఎంఎస్ నం.38; తేది. 19.11.2014 ప్రకారం ఉన్నత అర్హతలు పొందిన తర్వాత ఎస్ఎస్‌సి పాస్ అయితే అర్హత ఉండదు.

ప్రశ్న : **నా యొక్క ప్రస్తుత వయస్సు 57 సం॥లు. గతంలో నేను ఏపిజిఎల్ఐ పెంపుదలచేసి అదనపు భీమా ప్రతిపాదనలు పంపలేదు. ఇప్పుడు పంపితే బాండు వస్తుందా?**

**-బి.సూర్యనారాయణ, తుని**

**జవాబు:** జిఓ 36; తేది.05.03.2016 ప్రకారం 55 సం॥లలో ప్రీమియం పెంపుదల చేసినప్పటికీ 55 సం॥లు దాటిన తరువాత దరఖాస్తు చేస్తే బాండు ఇవ్వడం జరగదు.

ప్రశ్న : **నాకు ఇరువురు పిల్లలు వారి ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కొరకు దరఖాస్తు చేయగా ఒక్కొక్కరికి 1000/-లు మాత్రమే ఇస్తానంటున్నారు. రూ.2500/- చెల్లించుట లేదు సరియైనదేనా? స్కూల్ అసిస్టెంట్ లకు ఈ సౌకర్యం లభిస్తుందా?**

**- హరిబాబు, నెల్లూరు**

**జవాబు :** పిఆర్‌సి సిఫార్సులలో ట్యూషన్ ఫీజు రూ.2500/-లను పెంచాలని ప్రతిపాదించినది. కాని ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడలేదు. అందువలన ఒక్కొక్క పిల్లవానికి రూ.1000/-లు వంతున చెల్లిస్తారు. మెమో నం.7215/ఎస్ఇ-..... /12, తేది.02.05. 2012 ప్రకారం 4వ తరగతి మరియు నాన్‌గెజిటెడ్ ఉద్యోగులందరికీ ఈ సౌకర్యం వర్తిస్తుంది.

ప్రశ్న : **నేను 2014 డిఎస్‌సి ద్వారా ఎంపికబడి 13.06. 2016న విధులలో చేరాను. మాకు ట్రైనింగ్ లేదు కాని జీతము 01.06.2016 నుండి చెల్లించారు. కావున ఎస్ఆర్‌లో చేరిన తేదీ ఏ విధంగా నమోదు చేయాలి.**

**- ఎ.భానుప్రకాష్, తిరువూరు, కృష్ణా**

**జవాబు :** జీతం ఒకటవ తేదీ నుండి చెల్లించినారు. కావున చేరిన తేదీ కూడా నుండి జూన్ 1గానే సేవా పుస్తకములో నమోదు చేయాలి.

ప్రశ్న : **నేను రెండు రోజులు ఏపి హెచ్ఆర్‌డిఏ, బాపట్లలో చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారిగారి ఉత్తర్వుల మేరకు హాజరయ్యాను. నాకు టిఏ, డిఏ చెల్లించలేదు. నేను ఎలా క్లెయిమ్ చేయాలి?**

**- పివి రమేష్, శ్రీకాళహస్తి, చిత్తూరు**

**జవాబు :** మీకు డైరెక్టర్ ద్వారా క్లెయిమ్ చేయవలసి వుంటుంది. మీ జిల్లా విద్యాశాఖాధికారికి క్లెయిమ్ చేసుకోండి.

ప్రశ్న : **నేను 31.10.2016 నుండి 14 రోజులు అర్ధజీతపు సెలవు పెట్టియున్నాను. 29.10.2016 ఆప్షనల్ సెలవుగాను, 30.10.2016 ఆదివారం సెలవు ప్రకటించినారు. ఆ రెండు రోజులు నేను ప్రిఫిక్స్‌గా అనుమతి పొందచ్చా?**

**- బి.వి.నరసింహారావు, గుంటూరు**

**జవాబు :** వాడుకోవచ్చు. మెమో నం.86595/1210/ఎఫ్ఆర్-1/7 ఆర్థిక; తేది.29.05.1961 ప్రకారం ఐచ్ఛిక సెలవు దినాలు, పరిహార సెలవు దినాలను సఫిక్స్ లేదా ప్రిఫిక్స్‌గా వాడుకొనవచ్చు.

ప్రశ్న : **అర్ధజీతపు సెలవు ముందు అనుమతించిన ప్రిఫిక్స్‌కు ఏ జీత భత్యాలు చెల్లించాలి?**

**- .......**

**జవాబు :** అనుమతించిన ప్రిఫిక్స్ లేదా సఫిక్స్‌లను డ్యూటీ పీరియడ్‌గా పరిగణించి డ్యూటీ పీరియడ్ వేతనం చెల్లించాలి.

ప్రశ్న : **అర్ధజీతపు సెలవు కాలమునకు హెచ్ఆర్ఏ సగమే చెల్లిస్తామంటున్నారు. సరియైనదేనా?**

**- ఎన్.ప్రశాంతి, కోడూరు**

**జవాబు :** సరియైనది కాదు. జిఓ నం.28 ఆర్థిక; తేది.09.03. 2011 ప్రకారం 6 నెలల వరకు హెచ్ఆర్ఏ పూర్తిగా చెల్లించాలి.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ **(ikyopadhyaya1975@gmail.com)** లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటిఎఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనిపై పెద్దఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకుండా, పర్యవేక్షణాధికారులు లేకుండా చేస్తే విద్యా ప్రమాణాలు ఎలా మెరుగు పడతాయని ప్రశ్నించారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వై.ఏ.ఆర్.కె.ప్రసాద్ కార్యదర్శి నివేదికను, కోశాధికారి టి.అప్పారావు ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ దాసరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎస్.నాగరాజు, టి.చిట్టిబాబు, ఎస్.జగ్గారావు, వి.మహేష్, గారా రాజబాబు, ఎ.సత్యనారాయణ, ఉషారాణి, జాకీర్ అలీ, రాష్ట్ర కౌన్సిలర్స్ పి.నీలకంఠం, ఎస్.పద్మ, ఆడిట్ కన్వీనర్ జి.చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

### ఐక్యఉద్యమాలతోనే హక్కుల సాధన - యు.టి.ఎఫ్. తూ.గో.జిల్లా కౌన్సిల్ విద్యాసదస్సులో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి



ప్రయివేటీకరణ పేరుతో పేదలకు విద్యను దూరం చేసే పాలక వర్గాల ప్రయత్నాలను ఉపాధ్యాయులు విశాల ఐక్యఉద్యమాల ద్వారా తరిమికొట్టాలని యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. నవంబరు 12, 13 తేదీలలో జరిగిన యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కౌన్సిల్ సమావేశాలలో భాగంగా జరిగిన విద్యాసదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ విద్యాసదస్సుకు యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసంలో "జాతీయ విద్యావిధానం 2016" అనే అంశంపై ఐ.వి మాట్లాడారు. డిటెన్షన్ విధానం తీసుకురావడం వల్ల విద్యార్థులు డ్రాపౌట్ అవుతారన్నారు. పాడెగట్టడానికి ఈ విధానం దోహదపడుతుందన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలన్నారు. మధ్యాహ్నభోజన పథకం నిర్వహణను స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించే కుట్ర దీనిలో దాగుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి అయిన లౌకికరాజ్యం అనే దానికే విఘాతం కలిగించేలా ఈ ప్రతిపాదనలున్నాయన్నారు. మహిళలు ఉద్యమాలలో మరింత చురుకైనపాత్ర పోషించాలన్నారు. అంతర్జాతీయ పరిణామాలను, వర్తమాన రాజకీయ పరిస్థితులను ఉపాధ్యాయులు అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 'విద్యారంగం సవాళ్లు - ప్రజాస్వామ్యం' అనే అంశంపై నాగార్జున యూనివర్శిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి ప్రసంగించారు. విద్యార్థి పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి కావలసిన పరిజ్ఞానాన్ని అందించవలసిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం చోటు చేసుకుంటున్న అంతర్జాతీయ పరిణామాణాలను గురించి తెలియజేశారు. ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు సదస్సుకు విచ్చేసి ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. డిసిసిబి వైస్ ఛైర్మన్ మరియు మాజీ జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ డి.జనార్ధనరావు మాట్లాడుతూ తనకు యు.టి.ఎఫ్ తో ఎప్పటినుండో సాన్నిహిత్యం ఉందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.నరసింహారావు సమావేశానికి విచ్చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడానికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. యం.పి.పి శ్రీమతి టేకుమూడి అనంతలక్ష్మి లక్ష్మణరావు, ఎ.యం.సి ఛైర్మన్ మందాల గంగాసూర్యనారాయణ, స్థానిక సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. సదస్సులో యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, మండల విద్యాశాఖాదికారి మందాల వీరభద్రరావు, జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.యం.యమ్.ఆర్. ప్రసాద్, కెవివి సత్యనారాయణ, కెవిపియస్. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.అప్పల స్వామి, జె.రూపస్ రావు, స్థానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంశెట్టి నాగేశ్వరి, విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు కటకంశెట్టి వివి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసదస్సు ప్రారంభానికి ముందు జరిగిన పతాకావిష్కరణలో భాగంగా జాతీయ పతాకాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, యస్.టి.ఎఫ్.ఐ పతాకాన్ని యు.టి.ఎఫ్ మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.రాఘవులు, యు.టి.ఎఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త కెవివి సత్యనారాయణ ఎగురవేశారు. అనంతరం అమరజీవులు చెన్నుపాటి లక్ష్మయ్యగారి చిత్రపటానికి సీనియర్ కార్యకర్త కాశి ద్రోణాచార్యులు, అప్పారి వెంకటస్వామి గారి చిత్రపటానికి ఐ.వెంకటేశ్వరరావు, డి.రామిరెడ్డిగారి చిత్రపటానికి మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.రాఘవులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

### కార్యకర్తలకు తగు దిశానిర్దేశం చేసిన జిల్లా కౌన్సిల్ సమావేశాలు

### ప్రతినిధుల సభను ప్రారంభించిన ఆర్.యస్.ఆర్.

నవంబర్ 12వ తేదీ మధ్యాహ్నం జరిగిన ప్రతినిధుల సభకు అధ్యక్ష వర్గంగా జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్. అరుణకుమారి వ్యవహరించారు. సంతాప తీర్మానాలను జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్ ప్రవేశపెట్టారు. అధ్యక్షోపన్యాసంలో జిల్లాలో యు.టి.ఎఫ్ సభ్యత్వం 15వేలు మైలురాయి దాటడం, జనరల్ ఫండ్ వసూలలో కూడా జిల్లా ప్రథమ స్థానంలో ఉండడం, నేటికి అన్ని మండల/పట్టణ/నగర శాఖలు కౌన్సిల్స్ జరుపుకుని నిర్మాణాలు పూర్తిచేసుకోవడం వెనుక కార్యకర్తలు సైనికులుగా పనిచేయడమే కారణమన్నారు. ప్రతినిధుల సభను ఉభయగోదావరి జిల్లాల టీచర్ యం.ఎల్.సి రాము సూర్యారావు ప్రారంభించారు. యు.టి.ఎఫ్ కార్యకర్తలు చూపిస్తున్న ఆదరాభిమానాలు తాను మరువలేనివన్నారు. ఏ విషయమైనా తనను అడగడాన్ని హక్కుగా భావించాలని కోరారు. సంఘ కార్యకలాపములతో కూడిన నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి కె.వి.ప్రసాద్ బాబు, కుటుంబ సంక్షేమ పథకం నివేదికను ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి.రమణ, ఆర్థిక నివేదికను కోశాధికారి డి.యస్.నాగేశ్వర

రావు, ఐక్యోపాధ్యాయ పత్రిక నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, ప్రచురణల నివేదికను జిల్లా కార్యదర్శి టి.వి.జి.జి. ఆర్.ఆర్. చక్రవర్తి, మహిళా ఉపసంఘం నివేదికను కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి యం.విజయగౌరి, మున్సిపల్ ఉపసంఘం నివేదికను కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు, ఏజన్సీ ఉపసంఘం నివేదిను కన్వీనర్ మరియు జిల్లా కార్యదర్శి ఇ.చైతన్యకిరణ్, ఎయిడెడ్ ఉపసంఘం నివేదికను కన్వీనర్ మరియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు తరపున జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వర రావులు ప్రవేశపెట్టారు. కుటుంబ సంక్షేమ పథకం నిబంధనావళి సవరణలను పథకం జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్. ప్రసాద్ ప్రవేశపెట్టారు.

రెండవరోజు నవంబర్ 13వ తేదీన నివేదికలపై జరిగిన చర్చలలో భాగంగా 60 శాఖల బాధ్యులు రిపోర్టులు ఇచ్చారు. ప్రతినిధుల సభకు సంఘీభావం తెలియజేయడానికి జిల్లా జె.ఏ.సి ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం వచ్చారు. జె.ఏ.సిలో యు.టి.ఎఫ్ పోషిస్తున్న పాత్రను ఆయన కొనియాడారు. నివేదికలు, తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించ బడ్డాయి. తదుపరి జరిగిన ఎన్నికలను రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ నిర్వహించారు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

**ఆఫీసు బేరర్స్ :**

గౌరవాధ్యక్షులు జి. ప్రభాకరవర్మ, అధ్యక్షులు డివి.రాఘవులు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.అరుణ కుమారి, జోగా అప్పారావు, ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు, కోశాధికారి కె.వి.ప్రసాద్ బాబు, కార్యదర్శులు యస్.జ్యోతిబసు, బేతినీడి శ్రీనివాసరావు, యం. విజయగౌరి, పి.కృష్ణయ్య, ఇ. చైతన్యకిరణ్, ఎన్.విశ్వనాద్, జె సత్య నారాయణ, జి.అప్పలనాయుడు, యం.ఆర్.సి.మోహన్, యం వేంకటేశ్వరరావు, ఎ.షరీఫ్, టి.జి.వాషింగ్టన్, టి.వి.జి.జి.ఆర్. ఆర్.చక్ర వర్తి, పి.నాగేశ్వరరావు, యస్.యస్.వి.చలపతి, వి.సోనీ, పెంకే వెంకటేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, వి.చంద్రశేఖరరావు.

**ఆడిట్ కమిటీ :**

కన్వీనర్ : వి.వి.రమణ, మెంబర్స్ : పెన్నాడ శ్రీనివాసరావు, యం.రాంబాబు, ఇ.వి.యస్.యస్.ఆర్. ప్రసాదరావు, ఇ.రాంబాబు, జి.హెచ్.యస్.పి వర్మ, ఆర్.హరనాధ్.

## పశ్చిమగోదావరి జిల్లా

### ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థ పరిరక్షణకోసం ఉపాధ్యాయులు పాటుపడాలి



యుటియఫ్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 21న స్థానిక ఎన్జిఓ హోమ్‌నందు జిల్లా శాఖ అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన జరిగాయి. కౌన్సిల్ సమావేశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నానాటికీ విద్యారంగానికి కేటాయింపులు తగ్గిస్తూ విద్యాకార్పొరేటీకరణ, ప్రైవేటీకరణలను ప్రోత్సహిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించుకోవడానికి ఉపాధ్యాయులంతా కష్టపడి పనిచేసి ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాల పెంపుదలకు కృషి చేయాలని, ఉపాధ్యాయ పోస్టులు రేషనలైజేషన్ ద్వారా రద్దు చేయాలని సిఫార్సు చేయడం, విద్యారంగ మనుగడకు ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. 2010లో పార్లమెంట్ విద్యాహక్కు చట్టాన్ని ఆమోదించిన తరువాత దేశవ్యాప్తంగా ఒక లక్షాయాభైవేల పాఠశాలలను రద్దు చేశారని, 5 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్‌లో 30% నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా ప్రీప్రైమరీ పాఠశా లలను ప్రారంభించాలని, సిసిఇ విధానాన్ని ఉపసంహరించాలని, ఉపాధ్యాయులకు మార్కులు, పాఠశాల కార్యక్రమాలను ఆన్‌లైన్ చేసే బోధనేతర పనుల నుండి మినహాయించి, విద్యాబోదనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ విడుదల చేసి జిపిఎఫ్ పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఇంగ్లీషు మీడియం బోధించడానికి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇచ్చే విధంగా సంవత్సరానికి ఒకేసారి బడ్జెట్ విడుదల చేయాలని, ప్రమోషన్లు, నియామకాల ప్రక్రియను చేపట్టాలని, హెల్త్‌కార్డుల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖ బోధనోపకరణాల మేళాల పేరుతో పాఠశాలలు మూసివేసి ప్రతినెలా పనిదినాలు వృధాచేయడం వలన విద్యార్థులకు నష్టం కలుగుతుందన్నారు. భవిష్యత్తులో పాఠశాలల్లో మాత్రమే బోధ నోపకరణాలు ప్రదర్శిస్తామని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిఎస్ ప్రకాశరావు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదించారు.

జిల్లా మహిళా అధ్యక్షురాలు వి.కనకదుర్గ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. అనంతరం కార్యదర్శి నివేదిక, ఆర్థిక నివేదికలపై చర్చ జరిపి, ఏకగీవ్రంగా ఆమోదించారు.

కౌన్సిల్ సమావేశాలలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్.జగన్మోహనరావు, కోశాధికారి పివి నరసింహారావు, జిల్లా కార్యదర్శులు ఎం.వి.శ్యాం బాబు, ఎ.కె.వి.రామభద్రం, వి.శంకరుడు, ఎం.ఐ.విజయకుమార్, విబివిఎస్ సుబ్రహ్మణ్యం, ఆర్.రవికుమార్, పి.విష్ణుమూర్తి తదితరులు మాట్లాడారు.

## కృష్ణా జిల్లా

### ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

యుటియఫ్ కృష్ణా జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 21న నాగాయలంక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోవడంతో విద్యా విధానం అస్థవ్యస్థంగా

మారిందన్నారు. సమస్యల సాధనలో ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతున్న ఏకైకసంఘం యుటిఎఫ్ అనీ,ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు యుటిఎఫ్ నిరంతరకృషిచేస్తుందన్నారు. జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎస్‌పి మనోహర్ కుమార్ మాట్లాడుతూ యుటియఫ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. యుటియఫ్ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుంచి స్థానిక యుటియఫ్ భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. యుటియఫ్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపిపి గోపాలకృష్ణ ఆవిష్కరించగా, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని నాగయలంక సీనియర్ కార్యకర్త జిల్లా కార్యవర్గ సభ్యులు డిఎస్ఎస్ భట్టార్ మరియు యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆవిష్కరించారు. తదుపరి నాగాయలంక పురవీధులలో భారీర్యాలీ అనంతరం కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సింహాద్రి రమేష్‌బాబు, కాంగ్రెస్ నేత మత్తి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు ఆవుల బసవయ్య, తెలుగు లోగిలి అధ్యక్షులు పేర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి వర్రె రాధాకృష్ణ, బి.కనకారావు, శివకోటేశ్వరరావు యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి గోపాలకృష్ణ, మండల యుటియఫ్ నాయకులు బండ్రెడ్డి సాంబశివరావు, డి.నవజీవన్, సబ్బినేని సురేష్ తదితరులు పాల్గొని పర్యవేక్షించారు.



కార్యక్రమం అనంతరం నివేదికలపై చర్చ, సమాధానాలు, ఆమోదాలు నిర్వహించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర రావు పరిశీలకులుగా, రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు జి.వి. తాతారావు, అధ్యక్షులు ఎస్.పి.మనోహర్ కుమార్, సహాధ్యక్షులు ఎంఎస్‌సిరాజ్, కె.భగీరథి, ప్రధానకార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు.

**కార్యదర్శులు :** వి.రాధాకృష్ణ, షేక్ దస్తగిరి, డి.శ్రీనివాసరెడ్డి, కె.వరప్రసాద్,జె.లెనిన్‌బాబు,బి.కనకరావు, ఎండి షౌకత్ హుస్సేన్, కె.లక్ష్మీనారాయణ, జి.వెంకటేశ్వరరావు, ఎం.అగస్టిన్, డి.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య, జి.శాంతకుమారి, షేక్ సాయిరున్నీసాబేగం, బి.గోవర్ధనరావు, కె.మల్లిఖార్జునరెడ్డి, బి జి గోపాలకృష్ణ, జె.రాంప్రసాద్, టి.సీతారామయ్య.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ కె.వి.సుబ్బారావు, సభ్యులు పి.శ్రీరామమూర్తి, పి.శీనయ్య, పి.నాగేశ్వరరావు,షేక్ సైదాసాహెబ్, ఎల్.నరేంద్ర, డి.వెంకటేశ్వరరావు.

**గుంటూరు జిల్లా**

## విద్యారంగ కార్పొరేటీకరణను తిప్పికొట్టండి



యుటియఫ్ గుంటూరు జిల్లా నూతన కౌన్సిల్ సమావేశాలు విద్యా సదస్సు నవంబర్ 20,21 తేదీలలో బాపట్లలోని మున్సిపల్ హైస్కూల్ దాచూరి రామిరెడ్డి ప్రాంగణంలో జరిగాయి. నవంబర్ 20న జరిగిన ప్రారంభ సభలో జిల్లా శాఖ అధ్యక్షులు కె. నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రారంభ సభను రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యారంగ ప్రైవేటీకరణ విధానాల వలన విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. పరీక్షా విధానాల్లో సంస్కరణల ప్రభావంతో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్ర వత్తిడికి గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగాలన్నారు. విద్యా ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలన్నారు.

ప్రధానవక్త మాజీ ఎమ్మెల్సీ కె.నాగేశ్వర్ ప్రసంగిస్తూ విద్యాహక్కు చట్టంలో నిర్దేశించిన ప్రమాణాలు నేటికి అమలుకావడం లేదన్నారు. కామన్ స్కూల్ వ్యవస్థ అమలు చేసినప్పుడే ప్రతి బిడ్డకూ ఒకే రకమైన విద్య లభిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ ప్రసంగిస్తూ విద్యారంగంలో వ్యాపార ధోరణి పెరుగుతుందని, విద్యారంగ పరిరక్షణపై ప్రభుత్వానికే స్పష్టత లేదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంకై విద్యా కమీషన్‌ను నియమించాలని కోరారు.

సమావేశంలో బాపట్ల ఎంపిపి మాను విజేత, విద్యా వికాస వేదిక కన్వీనర్ జి.ప్రభుదాసు, సీనియర్ నాయకులు ఎన్.కోటేశ్వరరావు, వై. భాస్కరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఆదిశేషారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. జిల్లా కార్యదర్శి జె.వినయ్‌కుమార్, రమేష్, సహాధ్యక్షులు ఎండి గౌస్‌లు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

అనంతరం జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన రెండువేల మంది ఉపాధ్యాయులతో పట్టణంలో భారీ ప్రదర్శన జరిగింది. సాయంత్రం జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ సమావేశాలను ప్రారంభించారు. ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కె.జోజయ్య కౌన్సిల్‌నుద్దేశించి ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు కార్యదర్శి నివేదిక, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్ కుమార్ ఆర్థిక నివేదిక, జిల్లా ఆడిట్ కన్వీనర్ కె.చంద్రశేఖర్ ఆడిట్ నివేదిక, జి. శివపూర్ణయ్య పత్రిక నివేదికలను ప్రవేశపెట్టారు.

నవంబర్ 21న రెండవరోజు కౌన్సిల్ సమావేశాలు కొనసాగాయి. ముఖ్య అతిథి రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావేత్తలు, మేధావుల సూచనలు పాటించక పోవడం వలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఆర్‌సి బకాయిలు, కరువు భత్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల మూసివేస్తే సహించమన్నారు. అనంతరం 57 మండలాలు, 8 పట్టణాల నుండి హాజరయిన కౌన్సిల్ సభ్యులు నివేదికలపైన, ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. పలు తీర్మానాలను చర్చించి ఆమోదించారు.

అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పరిశీలకులుగా, రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, సహాధ్యక్షులు జి.విజయసారథి, బి.ఆదిలక్ష్మి, ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్.

**కార్యదర్శులు :** కె.శ్రీనివాసరావు, కె.సాయిప్రసాద్, ఎం.కళాధర్, జి.శివపూర్ణయ్య, ఎస్‌కె గాలిబ్‌సాహెబ్, పిఐ పాల్‌రాజు, ఎండి గయాసుదౌల, బి.నరసింహారెడ్డి, జె.వినయ్‌కుమార్, టి.అరుణ్‌కుమార్, డి.లక్ష్మీపార్వతి, ఇ.వెంకటరెడ్డి, ఎ.నాగకుసుమకుమారి, ఎన్.సుందరరావు, జి.శాంతారావు, యు.రాజశేఖర్, సిహెచ్.ఆదినారాయణ, కె.జైనాథ్, బి.ప్రభాకరరావు.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్, సభ్యులు కె.రమేష్, జె.రామ్‌ప్రసాద్, ఎన్‌వి జగీష్‌కుమార్, జెవిడి నాయక్, టి.వెంకటేశ్వర్లు, పి.సత్యానందం.

## ప్రకాశం జిల్లా

### చీరాలలో యుటియఫ్ 42వ కౌన్సిల్ సమావేశం




ప్రకాశం జిల్లా యుటియఫ్ జిల్లా శాఖ 42వ కౌన్సిల్ సమావేశాలు చీరాల పట్టణంలో 2016 నవంబర్ 12,13 తేదీలలో ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా చీరాల పట్టణంలో 2016 నవంబర్ 13వ తేదీన భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ చీరాల టౌన్, చీరాల రూరల్, వేటపాలెం, చినగంజాం, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు మండల శాఖల ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీకి అగ్రభాగాన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా నాయకత్వం పి.రమణారెడ్డి, ఓ.వి.వీరారెడ్డిలు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన కార్యకర్తలతో డప్పులతో, యుటియఫ్ జెండాలు, బ్యానర్లు, ప్లే కార్డులతో 'ర్యాలీ' హోరెత్తింది. సుమారు 1000మంది కార్యకర్తలతో జరిగిన ర్యాలీ చీరాల ప్రాంతంలో ఉద్యమ ప్రతిష్ఠను ఇనుమడింపజేసింది.

జిల్లా కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షతన 'విద్యాసదస్సు' జరిగింది. ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు, రాష్ట్ర బాధ్యులు, జిల్లా నాయకత్వం, స్థానిక అధికారులు, ప్రధానోపాధ్యాయులు సుమారు 1200 మందికిపైగా యుటియఫ్ సభ్యులు, 400మంది మహిళలు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర కార్యదర్శి కొవ్వెూజు శ్రీనివాసరావు సదస్సు ప్రారంభిస్తూ యుటియఫ్ ప్రకాశం జిల్లా శాఖ 42 కౌన్సిల్ చీరాల పట్టణంలో జరగడం ఆనందదాయకమన్నారు.

శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఇలాంటి విద్యాసదస్సులు ఏర్పాటు చేయడంలో రాష్ట్రంలోనే ఒక ఒరవడి తెచ్చారన్నారు. ఈ సదస్సుకు ఎక్కువమంది మహిళలు రావడం గొప్ప పరిణామన్నారు. ఎమ్మెల్సీలుగా మేము శాసనమండలి వేదిక విద్యారంగ వియాలపై అనేకసార్లు చర్చ జరిపామన్నారు. సమస్యలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. సిపిఎస్‌ని రద్దు చేయాలని వాయిదా తీర్మానం యిచ్చామన్నారు. పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, విదేశీ పరిజ్ఞానం అందుపుచ్చుకొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానంలో మాత్రం విదేశీ విషయాల పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. అభివృద్ధి చెందిన దేశాలో మాతృ భాషలోనే విద్య ఉందన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గడచిన 6 సం॥ల కాలంలో ప్రజల మధ్య ఉండే, ఉద్యోగ, అధ్యాపక, ఉపాధ్యాయ పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి శాసనమండలిని వేదికగా చేసుకుని కృషి చేశామన్నారు. పిడిఎఫ్‌లో సభ్యులుగా ఉంటూ విద్యారంగ అభివృద్ధికి జరిగే చర్చల్లో పూర్తిగా పాల్గొన్నామన్నారు. ప్రభుత్వం రెగ్యులర్‌గా ఖాళీల భర్తీ చెయ్యడం వేరు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్‌ను రెగ్యులర్ చెయ్యలేదు. ఉపాధ్యాయుల సర్వీసురూల్స్ పరిష్కరించలేదన్నారు. అప్‌గ్రేడేషన్, ఎయిడెడ్, మున్సిపల్ సమస్యల పరిష్కారంపై సాచివేత వైఖరిలో ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన స్థానాన్ని మనం నిలబెట్టుకొనేందుకు కృషి చేయాలన్నారు.

ఈ సదస్సులో జిల్లా గౌరవాధ్యక్షులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి రమణారెడ్డి, చీరాల, వేటపాలెం, ఎంఇఓలు రత్నకుమారి, మోహనరావు, జెవివి చీరాల కు॥రా రామారావు పాల్గొని ప్రసంగించారు.

12వ తేదీన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలలో ప్రకాశం జిల్లా శాఖ చురుకుగా పాల్గొంటుందని, సభ్యత్వ, జనరల్‌ఫండ్ వసూలులో కూడా అగ్రగామిగా ఉందన్నారు. కుటుంబ సంక్షేమ పథకం సక్రమంగా అమలు చేస్తున్నందుకు అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకొని పనిచేయాల్సిన అవసరం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసే వరకు యుటియఫ్‌గా మనం పోరాటం చేస్తామన్నారు. సర్వీస్ రూల్స్ అప్‌గ్రేడేషన్, కంప్యూటర్ డేటా ఎంట్రి కష్టాలు, టీచర్లని సేర్వే పేరుతో తక్కువ చేసి మాట్లాడటం జరుగుతుందన్నారు. పదోన్నతులు డిఇఓ ఇవ్వకపోవడం పోరాటానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి కార్యదర్శి నివేదికను, ఎస్.రవి ఆర్థిక నివేదికను, కుటుంబ పథక నివేదికను జె.కేశవరాజు, ఆర్థిక నివేదికను వివిఎస్‌కె రాజేశ్వరరావు ప్రవేశ పెట్టారు.

నివేదికలపై చర్చించుకొని చర్చలు జరిపారు. తదుపరి ఎస్.సంజీవ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస రావు ఎన్నికల పరిశీలకుల నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సహాధ్యక్షులు ఓ.వి.వీరారెడ్డి, పి.రాజసులోచన, ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, కోశాధికారి ఎస్.రవి.

**కార్యదర్శులు :** జె.కేశవరాజు, జి.నాగేశ్వరరావు, ఎస్.పాపారావు, పి.రమణారెడ్డి, ఎన్.రామచంద్రారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, ఎ.శ్రీనివాస రావు, ఆర్ఎం జాన్సీపాల్, సిహెచ్.ఉమామహేశ్వరరావు, కె.వెంక టేశ్వర్లు, ఎస్‌వి కొండారెడ్డి, కెవి ప్రసాద్, బి.శ్రీరాములు, ఎం.జానమ్మ, ఎం.సర్వేశ్వరరావు, ఎన్.చిన్నస్వామి, యం.శ్యాంరాజ్, బి.పిచ్చిరెడ్డి, బి.కోటిరెడ్డి.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ యు.చెంచయ్య, సభ్యులు జి.సూరిబాబు, జి.మధుసూదనరావు, ఎం.రాము, ఎస్‌కె అబ్దుల్‌హై, వి.వెంకటరెడ్డి

## నెల్లూరు జిల్లా

### నూతన కౌన్సిల్ సమావేశం



యుటియఫ్ నెల్లూరు జిల్లా ఎంసిఎస్ కళ్యాణ మండపంనందు దాచూరి రామిరెడ్డి ప్రాంగణంలో యుటియఫ్ జిల్లా 42వ కౌన్సిల్ నవంబర్ 20,21 తేదీల్లో జరిగాయి. నవంబర్ 20న జాతీయ పతాకాన్ని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు బి.రమణయ్య, యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు టి.కొండాచారి ఆవిష్కరించారు. అనంతరం ఏబిఎం కాంపౌండు నుండి విఆర్‌సి, ఎస్-2 థియేటర్స్ మీదుగా ఎంసిఎస్ కళ్యాణ మండపం వరకు సుమారు 1000మంది ఉపాధ్యాయులు విద్యారంగంపై ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రారంభసభ యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు ఆహ్వానం పలుకగా, యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.తులసీ రాంబాబు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథి ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉపాధ్యాయుల మీద తీవ్రమైన దాడి జరుగుతుందన్నారు. విద్యారంగం నీరుగారిపోవడానికి ఉపాధ్యాయులే కారణమని, ప్రైవేట్‌పరం చేస్తే గాని ఈ రంగం బాగుపడదని ప్రభుత్వం చెప్పడాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం వివిధ రకాల సర్వే చేయించుకుంటూ వాటి ఆధారంగా పాఠశాలకు, ఉపాధ్యాయులకు గ్రేడింగ్ ఇవ్వాలనే దుర్మార్గపు ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వమే విద్యను కొనసాగిస్తుం దన్న హామీ నూతన విద్యావిధానంలో ఎక్కడా ఇవ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగాన్ని కాపాడుకోవాలంటే విశాల ఉద్యమం అవసరమన్నారు. అందుకోసం తల్లిదండ్రులను కలుపుకొని ఉద్యమం చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ విద్యారంగం గురించి మాట్లాడాలన్నా, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలను కున్నా పిడిఎఫ్ అభ్యర్థులను రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు.

అనంతరం యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్యారంగంపై ప్రభుత్వానికి చిన్నచూపు ఉందన్నారు. విద్యారంగంలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికి ప్రభుత్వాలు వాటిని సమర్థవంతంగా నిర్వహించలేకపోవడం వల్లనే విఫలమయ్యాయన్నారు. ఉన్నత పాఠశాలల్లో హాజరు శాతం పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్న ప్రస్తుత తరుణంలో సిసిఇ మోడల్, మూల్యాంకన పరిస్థితుల్లో గందరగోళం లాంటి వాటి వల్ల విద్యారంగం చిన్నాభిన్నమై పోతుందన్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఒత్తిడి ఎక్కువైందన్నారు. యుటియఫ్ ప్రాతినిధ్యం చేయడం వల్లనే అసంబద్ధమైన యుపి స్కూల్స్ రేషనలైజేషన్ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. గురుకుల పాఠశాలల పేరుతో ఉన్న ప్రభుత్వ హాస్టళ్ళను ఎత్తివేశారు. చివరకు గురుకుల పాఠశాలలు కూడా ఒకటి, రెండు పెట్టి ప్రభుత్వం చేతులు దులిపేసుకుందన్నారు. ఇందుకోసం కూడా ఉద్యమం చేపట్టాల్సి ఉందన్నారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో పడిఎఫ్ పక్షాన శాసనమండలిలో ఎమ్మెల్సీలు చేసిన వివిధ ప్రాతినిధ్యాలు గురించి వివరించారు. ప్రజాపోరాటాల్లో పాల్గొంటూ అనేక నిరసనలు, ధర్నాలు, నిరాహారదీక్షల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించడంలో ముందుభాగాన పనిచేశామని తెలియ జేశారు.

కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, జెవివి జిల్లా అధ్యక్షులు పి.బుజ్జయ్య, రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, శ్రీదేవి తదితరులు ప్రసంగించారు. అనంతరం ప్రతినిధుల సభ జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు కార్యదర్శి నివేదిక, కోశాధికారి కె.నాగిరెడ్డి ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు.

రెండవ రోజు నవంబర్ 21న ప్రతినిధుల సభ పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాలు, నగరశాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొని కార్యదర్శి నివేదిక, ఉపాధ్యాయులపై చర్చించారు. అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీదేవి పరిశీలకులు గా, రాష్ట్ర కార్యదర్శి సి.చంద్రశేఖర్ ఎన్నికల అధికారిగా జిల్లా కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు యం.మస్తానయ్య, అధ్యక్షులు కె.తులసీ రాంబాబు, సహాధ్యక్షులు ఎన్.వి.సుబ్బారావు, వి.రమాదేవి, ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, కోశాధికారి కె.నాగిరెడ్డి.

**కార్యదర్శులు :** జి.వి.భాస్కర్, జిజె రాజశేఖర్, పి.జనార్ధనం, కె.చంద్ర శేఖరరెడ్డి, జివి చలపతి శర్మ, టి.స్వర్ణలత, ఎం.కుమారస్వామి, ఎ. మురళీధర్‌రావు, ఎస్.కె.ఖాజామొహిద్దీన్, వివి శేషులు, ఎస్‌కె నాయబ్, బి.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, ఎం.రామ్మూర్తి రాజు, బి.మాధవ రావు, ఎస్‌కె ఖాజావలి, ఎస్.కె.బాబు, జివి రత్నం, ఎంసి అచ్చయ్య.

## చిత్తూరు జిల్లా

### విద్యపై పర్యవేక్షణ కరువు

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవశ్యం ఉందని ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతిలోని రామతులసి కల్యాణ మండపంలో యుటియఫ్ ఆధ్వర్యంలో విద్యారంగం-పరిణామాలు అనే అంశంపై సదస్సు, 41వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 20న ప్రారంభమయ్యాయి. తొలుత నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. తరువాత యుటియఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు అధ్యక్షతన సదస్సు జరిగింది. సదస్సులో ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య రోజురోజుకు నీరు గారుతోందని విమర్శించారు. పర్యవేక్షకులు లేక విద్యారంగం కుదేల వుతోందని ఆరోపించారు. ఎంఈఓ, డివైఈవో పోస్టులను ఇన్‌చార్జిలకు అప్పగించడంతో ఈ సమస్య నెలకొందని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను నీరుగారుస్తూ కార్పొరేట్ విద్యకు కిరీటం పెడుతున్నారని దుయ్యబట్టారు. దశాబ్దాల కాలంగా ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదని ధ్వజమెత్తారు. కార్పొరేట్ కళాశాల్లో ఒత్తిడి భరించ లేక విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, వీరి చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల అభ్యున్నతికి పాటుపడే నాయకుల పక్షాన యుటియఫ్ ఉండాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమరావతిలో ఎడ్యుకేషన్ హబ్, విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తోందే తప్ప ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తోందే తప్ప ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటుచేస్తామని చెప్పక పోవడం దారుణమన్నారు. కేరళ తరహాలో ఒక్కో ఉన్నత పాఠశాల రూ.కోటి మంజూరు చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో 6%, రాష్ట్ర బడ్జెట్‌లో 20% విద్యారంగానికి కేటాయించాలని సూచించారు. సాయి సుధ ఆసుపత్రి అధినేత్రి డాక్టర్ సుధారాణి, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు రామానాయుడు, కుమార్‌రెడ్డి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తదుపరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు జి.రాధాకృష్ణ, అధ్యక్షులు ఎం.సోమశేఖరనాయుడు, సహాధ్యక్షులు టి.ఉత్తన్న, డి.నిర్మల, ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, కోశాధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి

**కార్యదర్శులు :** ఎన్.రవిప్రకాష్, కె.వరలక్ష్మి, కె.సూర్యప్రకాష్, పిఆర్ మునిరత్నం, డి.మునయ్య, టి.రఘుపతిరెడ్డి, కె.సదాశివారెడ్డి, సిపి ప్రకాష్, జి.పట్టాభి, జి.వి. రమణ, ఇ.చిన్నస్వామి, ఎస్.శివారెడ్డి, ఎం. పరంధామనాయుడు, పి.సుధాకర్‌రెడ్డి, టి.సుధాకర్‌నాయుడు, సి.జగన్ మోహన్‌రెడ్డి, వి.మధు, ఎన్.వాసు, కనకాచారి.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ కె.శేఖర్.

## కడప జిల్లా

### ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

నవంబర్ 20న కడప జిల్లా కౌన్సిల్ సమావేశం రాయచోటి పట్టణంలోని పర్యాటకశాఖ భవనంలోని నిర్వహించడం జరిగింది. కౌన్సిల్‌కు ముఖ్య అతిథిగా పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ యం.గేయానంద్ హాజరైనారు. మొదట మార్కెట్ ఉర్దు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎస్‌టిఎఫ్ఐ జెండాను రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, యుటియఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు ఎస్.ఓబుల్‌రెడ్డి ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం పర్యాటక శాఖ భవనంలోని సమావేశ మందిరంనందు జిల్లా అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. జిల్లా కార్యదర్శి ఎస్.జాబిర్ సంతాప తీర్మానాన్ని పెట్టినారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఎం.గేయానంద్ సమావేశంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ యుటియఫ్‌కే సాధ్యమని నొక్కి చెప్పారు. యుటియఫ్ ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయని, యుటియఫ్ చేసే పోరాటాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కౌన్సిల్ లోపల మరియు బయట ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకులు ప్రభుత్వ విద్యను తూట్లు పొడిచే విధానాలను తీసుకోస్తున్నారని అలాంటి విధానాలను ఉపాధ్యాయులు తిప్పి కొట్టాలని అన్నారు. విద్యార్థులకు బోధించాల్సిన ఉపాధ్యాయులను వెబ్ సెంటర్ల చుట్టూ తిప్పుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నదని ఇది సరైంది కాదని అన్నారు. ఇలా ఉపాధ్యాయులను వేధింపులకు గురి చేస్తే యుటియ్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు రావలసిన పిఆర్‌సి బకాయిలను వెంటనే చెల్లించాలని, నెలవారీ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజ డిమాండ్ చేస్తూ కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టారు. తర్వాత కడప జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు వ్యవహరించారు. కౌన్సిల్ సమావేశం విజయవంతంగా నిర్వహించడంలో ఎస్. నరేంద్ర, షామీర్, జి.శంకర్, జి.తిరుపతి, పి.రామచంద్ర, పి.నరేంద్ర రాజు, హెచ్.రమణ, బాలాజీ, గౌస్, దావుద్దీన్, కె.భాస్కర్, చెన్న కేశవులు, డి.ఉమాశంకర్ తదితరులు ఉన్నారు. సిఐటియు నాయకులు ఎ.రామాంజులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్.ఫయాజ్, ఏపిఎంఎస్ టిఎఫ్ నాయకులు నరేంద్రనాయక్, రాయలసీమ అభివృద్ధి వేదిక రాయచోటి కన్వీనర్ వై.వి.శివయ్య మరియు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాయలసీమ కార్యదర్శి రఘునాథరెడ్డి సహకరించారు.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, అధ్యక్షులు యం.విజయ్‌కుమార్, సహాధ్యక్షులు డి.క్రిష్ణారెడ్డి, రూతు, ప్రధానకార్యదర్శి ఎస్.వి.సుబ్బరాజు, కోశాధికారి బి.హరిప్రసాద్

**కార్యదర్శులు :** జెడ్.జయరామయ్య, ఎస్.జాబిర్, సి.రాజారమేష్, చెంగల్‌రాజు, వై.రవికుమార్, ప్రేమ్‌కుమార్, లక్ష్మీకుమార్, పి.మహేష్, ఎస్.రామాంజనేయులు, కె.నర్సింహరావు, లోకేశ్వర్‌రెడ్డి, నారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి. **ఆడిట్ కమిటీ :** కన్వీనర్ వై.మస్తానయ్య

## కర్నూలు జిల్లా

### నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి



ఉద్యోగుల, ఉపాధ్యాయుల సామాజిక భద్రతను దెబ్బతీసిన నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జెఏసి సెక్రటరీ జనరల్ ఐ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన పెన్షన్ పథకం రద్దు చేయాలని నవంబర్ 29న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని ఎస్‌టిఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెరేషన్ ఆఫ్ ఇండియా) నిర్వహిస్తున్నదని చెప్పారు. నవంబర్ 29న అన్ని రాష్ట్రాల నుండి లక్షలాదిమంది ఉపాధ్యాయుల తరుపున సుమారు 2500 మంది ఉపాధ్యాయులు ఇప్పటికే రిజర్వేషన్ చేసుకున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగుల వేతనాలలో 10% మినహాయించి ప్రభుత్వం 10% జమచేసి అంతర్జాతీయ స్టాక్ మార్కెట్‌లో పెన్షన్ గ్యారంటీ లేకుండా చేసిందన్నారు. లాభాలు స్టాక్ బ్రోకర్లకు, నష్టాలు ఉద్యోగుల నెత్తిమీద పెట్టటం దుర్మార్గమని, కావున ఈ పథకాన్ని రద్దు చేయాల్సిందేనని, రద్దు అయ్యేవరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన "నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా" ఈ దేశానికి సరిపడదన్నారు. మాతృభాషలకు ప్రాధాన్యత తగ్గించటం, సంస్కృతానికి పెద్దపీట వేయటం, 6వ తరగతి నుండి డిటెన్షన్ పద్ధతి ప్రవేశపెట్టటం, 10వ తరగతిలో 'ఎ' లెవల్ 'బి' లెవల్ పరీక్షలు పెట్టటం, సామాజిక సంస్థలకు మధ్యాహ్న భోజన పథకం, యోగా వంటి వాటిలో ప్రవేశం కల్పించటం వంటి ప్రతిపాదనలకు యుటియఫ్, ఎస్‌టిఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిపడిన 10 నెలల పిఆర్‌సి అరియర్స్ వెంటనే చెల్లించాలని, జనవరి-జులై-2016 డిఏలను విడుదల చేయాలని, స్పెషల్ టీచర్లకు సర్వీస్‌లకు నోషనల్ ఇంక్రిమెంట్లు యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్. నరసింహుడు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేష్‌కుమార్, అధ్యక్షులు డి.రామశేషయ్య, కోశాధికారి బి.మాణిక్యంశెట్టి, జనార్ధన్, హనుమంతు, బి.ప్రతాప్, కె.శంకరరెడ్డి, ఏ.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### 40వ కౌన్సిల్ సమావేశం

యుటియఫ్ అనంతపురం జిల్లా 40వ కౌన్సిల్ సమావేశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అనంతపురంనందు నవంబర్ 20న అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు, పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఎమ్మెల్సీ డా॥ ఎం.గేయానంద్, రాయలసీమ అభివృద్ధివేదిక నాయకులు ఓబులు, రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్, కర్నూలు జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌కుమార్ హాజరైనారు. జిల్లాలోని 63 మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ యుటియఫ్ సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలని, శాసనమండలిలో పిడిఎఫ్‌గా వున్న ఎమ్మెల్సీలు ఉపాధ్యాయుల సంక్షేమం మరియు సమస్యలపై పోరాడుతున్నారని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలను గెలిపించాల్సిన బాధ్యత మీ మీద వుందని అన్నారు.

రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహుడు మాట్లాడుతూ సంఘ సభ్యత్వాన్ని పెంచుకోవడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. రాయలసీమ అభివృద్ధి నాయకులు ఓబులు మాట్లాడుతూ పెద్దనోట్లు 500,1000ల నోట్ల రద్దు వలన సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేసే బాధ్యత ఉపాధ్యాయుల మీదవున్నదని తెల్పారు. కర్నూల్ జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ సంఘ నిర్మాణము మీద దృష్టి పెట్టాలని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ జిల్లాలోని పని విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని, 10వేలకుపైగా సభ్యత్వాన్ని సాధించ వచ్చున్నారు. గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ యుటియఫ్ సొంత భవనానికి 8 లక్షలు అప్పు తీర్చడానికి కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర, కోశాధికారి రామకృష్ణలు నివేదికలను ప్రవేశ పెట్టారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్‌వివి రమణయ్య, ఉషారాణి కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, మారుతీ శ్రీనివాస్, జయ చంద్రారెడ్డి, వెంకట్రామిరెడ్డి, చెన్నారెడ్డి, సుధాకర్, చంద్రశేఖర్, రూత్, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.సాయినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. తర్వాత రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహ్మద్ జిలాన్ ఎన్నికల అధికారిగా జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి.

**జిల్లా కార్యదర్శి వర్గం :**

గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, అధ్యక్షులు ఎం.సుధాకర్, సహాధ్యక్షులు వి.గోవిందరాజులు, జి.ఉషారాణి, ప్రధానకార్యదర్శి ఎస్‌వివి రమణయ్య, కోశాధికారి ఎస్.జయచంద్రారెడ్డి

**కార్యదర్శులు :** వి.కోటేశ్వరప్ప, పి.ఈశ్వరయ్య, ఎంవి మారుతీ శ్రీనివాస్, వై.వెంకటరామిరెడ్డి, కె.చంద్రశేఖర్ నాయుడు, డి.మారుతీ ప్రసాద్, ఎస్.లక్ష్మీ నరసింహప్ప, జి.సూర్యనారాయణ, ఎంజి రవీంద్ర నాథ్, ఎం.రూత్.

**ఆడిట్ కమిటీ :** కన్వీనర్ యం.రాజేంద్ర సభ్యులు ఆర్.సలాద్దీన్, సి. గోపాల్, జి.నరేష్, వై.జోజప్ప, కె.సిద్ధన్న.

# అవిశ్రాంత యోధుడు పి.బి.ముత్తారావు

యుటియఫ్ ఉద్యమ నిర్మాతలలో ప్రముఖులు, తూర్పు గోదావరి జిల్లా ఉమ్మడి ఫెడరేషన్‌కు, అనంతరం యుటియఫ్‌కు మూడు దశాబ్దాలపాటు అధ్యక్షుడుగా పనిచేసిన పంపనబోయిన ముత్తారావు 2016 నవంబర్ 16న అమరులైనారు. పిబి ముత్తారావుగా ఆయన పేరు జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో చిరస్మరణీయమైనది. ఆయన వయస్సు 92 సం॥లు.

ముత్తారావు 15.06.1927న తూర్పుగోదావరి జిల్లా తుని ప్రాంతంలోని చేపూరు గ్రామంలో జన్మించారు. 1951లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించారు. 1953లో ఆంధ్ర రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌లో సభ్యునిగా చేరి కార్యకర్తగా పనిచేశారు. అనతికాలంలోనే 1954లో రాజమండ్రిలో జరిగిన జిల్లా కౌన్సిల్‌లో ఆ సంఘానికి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

**యుటియఫ్ ఆవిర్భావంలో కీలక భూమిక :**

1972లో సంఘ పాలసీ ఆయిన సమైకాంధ్రకు భిన్నంగా జై ఆంధ్ర ఉద్యమాన్ని బలపర్చాలని ఆనాటి రాష్ట్ర నాయకత్వం తీసు కొన్న నిర్ణయాన్ని తూర్పుగోదావరి జిల్లా శాఖ వ్యతిరేకించింది. నాయకత్వం ఒంటెత్తు పోకడలు పోయి ఆనాటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఉన్న పిబి ముత్తారావు, ఎ.వెంకటస్వామిలను, పిమ్మట మొత్తం జిల్లా శాఖనే రద్దుచేసింది. ఈ పరిస్థితులలో చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించింది. అనంతరం 1974 అక్టోబర్ 21,22 తేదీలలో రాజమండ్రిలో ప్రథమ మహాసభ నిర్వహించుకొన్నది. ఈ కార్యక్రమాలన్నిటిలోనూ ముత్తారావు గారు కీలక పాత్రను పోషించారు. యుటియఫ్ ఆవిర్భావం నుండి తూర్పుగోదావరి జిల్లాశాఖకు అధ్యక్షులుగా ఎన్నికై 1983లో పదవీ విరమణ చేసే వరకు అధ్యక్షులుగా పనిచేశారు. పదవీ విరమణ అనంతరం మరణించే వరకు రైతు సంఘం నాయకునిగాను, పెన్షనర్ల సంఘం నాయకుని గానూ, పోలవరం ప్రాజెక్టు సాధనా సమితి నాయకునిగానూ రాజ మండ్రి ప్రాంతంలో వివిధ ప్రజా ఉద్య



మాలకు తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉండేవారు.

ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య వారి స్ఫూర్తితో ఉపాధ్యాయ ఉద్యమంలో ప్రవేశించిన ముత్తారావు ఎంతో మంది కార్యకర్తలను తయారుచేసి ఉద్యమానికి బలమైన పునాది వేశారు. అచ్చ తెలుగు ఆహార్యం పంచెకట్టు, పైన కండువాతో, ఆప్యాయమైన పలకరింపుతో కార్యకర్తలు సుదీర్ఘ కాలంపాటు ఉద్య మంలో పనిచేసే విధంగా స్ఫూర్తినిచ్చేవారు. తొమ్మిది పదుల వయస్సులో కూడా రాజమండ్రి నగరంలో సైకిల్‌పైనే ప్రయాణం చేస్తూ సమావేశాలకు హాజరయ్యేవారు. చెన్నుపాటి లక్ష్మయ్య మనుమ రాలు స్రవంతిని తన చిన్న కుమారుడు మురళికి వివాహం చేసి, తన కోడలిగా తెచ్చుకొని లక్ష్మయ్య పైన, సంఘం పైన తన అభిమానం చాటుకున్నారు.

ముత్తారావు మరణం యుటియఫ్ ఉద్యమానికి తీర్చలేని లోటు. ఆయన ఉద్యమ జీవితం రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఆయనను నిరంతరం గుర్తు చేసుకోవడానికి రాజమండ్రిలోని యుటియఫ్ జిల్లా ప్రాంతీయ కార్యాలయానికి కా॥ పిబి ముత్తారావు యుటియఫ్ హోమ్ అని నామకరణం చేశారు. కా॥ పిబి ముత్తారావు మృతికి యుటియఫ్ రాష్ట్ర కమిటీ, యుటియఫ్ తూర్పు గోదావరి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశాయి.



**ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు**

| | | | |
|---|---|---|---|
| విడి పత్రిక | - | ` | 15.00 |
| సంవత్సరం చందా | - | ` | 150.00 |
| అర్ధ దశాబ్ది (5 సం॥లు) | - | ` | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | - | ` | 1250.00 |

**ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు**

| | | | |
|---|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | - | ` | 30,000 |
| 2వ కవర్ పేజీ (కలర్) | - | ` | 20,000 |
| 3వ కవర్ పేజీ (కలర్) | - | ` | 20,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | - | ` | 10,000 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్ | - | ` | 11,000 |



## చెన్నుపాటి వర్ధంతి సభలు జరపండి

ఉపాధ్యాయ ఉద్యమ పితామహులు అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సభలను ప్రతి యేటా నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది డిసెంబర్ 9 నుండి నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలు నిర్వహించాలని యుటియఫ్ కోరుతున్నది.

ఈ సందర్భంగా ప్రభుత్వం విద్యారంగ వ్యతిరేక సంస్కరణలను, వర్తమాన విద్యారంగం, ఉపాధ్యాయ ఉద్యమం ఎదర్కొంటున్న సవాళ్ళను ఉపాధ్యాయులకు వివరించి, అమర జీవుల త్యాగపూరిత జీవితాల స్ఫూర్తితో పోరాటాలకు ఉపాధ్యాయులను సిద్ధం చేయాలని యుటియఫ్ కోరుతున్నది.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

**శ్రీకాకుళం జిల్లా**

**సీతంపేట :**

శ్రీకాకుళం జిల్లా ప్రాజెక్టు అధికారిగా నియమితులైన శివశంకర్ ఐఏఎస్‌ను యుటియఫ్ సీతం పేట, ఐటిడిఏ శాఖలు నవంబర్ 16న మర్యాదపూర్వకంగా కలవడమైనది. ఈ సందర్భంగా ఐటిడిఏ పరిధిలో గల అప్‌గ్రేడ్ అయిన గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సబ్జెక్టు టీచర్స్ పోస్టులకై తగు చర్యలు తీసుకొనుట, జిఓ ఎంఎస్ నం.233 ప్రాప్తికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2825 ఉపాధ్యాయ పోస్టులకు ఎస్‌పి నుండి నోటిఫైడ్ ఏజెన్సీలో గల ట్రైబల్ ఆశ్రమ పాఠశాలలకు మంజూరు కాబడి శ్రీకాకుళం జిల్లాకు 22 పోస్టులు కేటాయించిన వాటికి హెడ్ ఆఫ్ అకౌంట్సు తెప్పించి ఆ పోస్టులు భర్తీ చేయుట, ఐటిడిఏ సీతంపేట పరిధిలో గల ఖాళీగా ఉన్న జిపిఎస్ (పిఓ) ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయుట, ట్రైబల్ ఆశ్రమ పాఠశాలలో 4వ తరగతి ఉద్యోగుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయుట, పండిట్, పిఇటీల అప్‌గ్రేడేషన్ జిఓ ఎంఎస్ నం.144ను ట్రైబల్ డిపార్టు మెంట్‌కు కూడా వర్తించే విధంగా చర్యలు తీసుకొనుట, నూతన పిఆర్‌సి ప్రాప్తికి ట్రైబల్ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేయుచున్న సిఆర్‌టిల జీతాలు ఎన్‌హన్స్‌మెంట్ చేయుట, ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని పే సెంటర్స్ ను రీ-ఆర్గనైజేషన్ చేయుట, 2000-2001 విద్యా సంవత్సరంలో జిపిఎస్ (పిఓ) పాఠశాలలో ఎస్‌జిటిగా నియమించబడిన అన్‌ట్రైనింగ్ సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయుట తదితర సమస్యలన్నింటిపై ప్రాజెక్టు ఆఫీసర్‌కు ప్రాతినిధ్యం చేయడమైనది.

జిల్లా అధ్యక్షులు రెడ్డిమోహనరావు, జిల్లా కార్యదర్శి ఆరిక భాస్కర రావు, ఐటిడిఏ శాఖ అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు, మహిళా కార్యదర్శులు కె.కృష్ణారావు, పి.నారాయణ, హెచ్‌ఎం పల్లి, పొట్నూరి పద్మశ్రీ, హెచ్‌ఎం దోనుబాబు, హెచ్.శ్రావణి, హెచ్‌ఎం సీతంపేట హెచ్. సింహాద్రి, బి.గాసయ్య, సీతంపేట మండల శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సహాధ్యక్షులు, కార్యదర్శులు పి.కృష్ణారావు, బి.సోమయ్య, బి.జయప్రకాష్, జి.శ్రీరాములు, బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

### సి.పి.యస్. రద్దు కోరుతూ ర్యాలీలు మరియు తహశీల్దార్లకు వినతి పత్రాలు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ నవంబర్ 29న ఢిల్లీలో జరిగే ర్యాలీకి సన్నాహకంగా తూర్పుగోదావరి జిల్లాలో అన్ని మండల/పట్టణ/నగర శాఖల ఆధ్వర్యములో ర్యాలీలు జరిగాయి. అనంతరం తహశీల్దార్లకు సి.పి.యస్ రద్దు కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు. ఆత్రేయపురంలో జరిగిన ర్యాలీలో ఉభయ గోదావరి జిల్లాల టీచర్ యం.ఎల్.సి రాము సూర్యారావు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ మండల శాఖ ర్యాలీలో జిల్లా గౌరవ అధ్యక్షులు డి.వి. రాఘవులు, రాజమండ్రి రూరల్ మండల మరియు పట్టణ శాఖల ర్యాలీలలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్.అరుణకుమారి, పిఠాపురంలో జరిగిన ర్యాలీలో జిల్లా కోశాధికారి కె.వి.ప్రసాద్ బాబు, ఆత్రేయపురం, రావులపాలెం, కడియంలలో జరిగిన ర్యాలీలలో జిల్లా కార్యదర్శి యస్.జ్యోతిబసు, మలికిపురంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, చింతూరులో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య, రాజానగరంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి యం.విజయగౌరి, సఖినేటిపల్లిలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వనాథం, ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోనలలో జరిగిన ర్యాలీలలో జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, రామచంద్ర పురంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి యం.ఆర్.సి.మోహన్, అమలాపురంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వర రావు, గోకవరంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, రంగం పేటలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి టి.జి.వాషింగ్టన్, గండేపల్లిలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, కాజులూరులో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి యస్.యస్.వి.చలపతి, కె.గంగవరం, ఐనవిల్లిలలో జరిగిన ర్యాలీలలో జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వర రావు, రౌతులపూడిలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి ఆర్.వి.రమణ మూర్తి, పెద్దాపురంలో జరిగిన ర్యాలీలో జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖర రావులు పాల్గొన్నారు.

నవంబర్ 20న భద్రాచలం నందు టి.యస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యములో కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేయాలని కోరుతూ జరిగిన ర్యాలీకి ఎ.పి.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.యస్.యస్.ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి.యస్.యు.టి.ఎఫ్ బాధ్యులతో పాటు యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా బాధ్యులు జి.ప్రభాకరవర్మ, టి.కామేశ్వరరావు, టి.జి.వాషింగ్టన్, యటపాక ప్రధాన కార్యదర్శి బి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### మండపేట 14.5 శాతం ఇంటి అద్దె గెజిట్ విడుదల

10వ పి.ఆర్.సిలో మండపేట మున్సిపాలిటీని కేటగిరీ 2గా గుర్తిస్తూ, ఈ పురపాలక సంఘ పరిధి నుండి 8 కి॥మీ॥లోపు ఉన్న కార్యాలయాలలోను, పాఠశాలలలోను పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంటి అద్దె 14.5 శాతం వర్తించేలా ఉత్తర్వులు ఇచ్చారు. దీనికనుగుణంగా మండపేట పురపాలక సంఘ పరిధి నుండి 8 కి॥మీ॥ లోపున గల గ్రామాలు, ఆవాసప్రాంతాలు గుర్తిస్తూ దూరపు ధృవపత్రములు యు.టి.ఎఫ్ కృషి మేరకు పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది తయారు చేసి ఇచ్చారు. వీటిని ఆధారం చేసుకుని మండపేట 14.5 శాతం ఇంటి అద్దె దస్త్రానికి జిల్లా కలెక్టర్ వారు ఆర్.సి.నెం.186/2016 తేది.7/11/2016 ద్వారా గెజిట్ విడుదల చేశారు. మండలాలలో ఇంజనీరింగ్ సిబ్బందిచే దూరపు ధృవపత్రములను తయారుచేయించడం దగ్గర నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దస్త్రం ఆమోదం వరకు పూర్తిగా యు.టి.ఎఫ్ జిల్లా కృషి మేరకు జరిగింది. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్.ఆరుణ్ కుమార్‌గారికి ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వారికి, సిబ్బందికి, పంచాయితీరాజ్ యస్.ఇ గారికి, రాజమండ్రి ఇ.ఇగారికి, అనపర్తి, మండపేట డి.ఇల వారికి, సదరు మండలాల ఇంజనీరింగ్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దీని ద్వారా అనపర్తిలోని పులగుర్త, పెదపర్తి, కుతుకులూరు, రామవరం గ్రామాలు, మండపేటలోని ఏడిద, సావరం, కొత్తూరు, సీతానగరం, ఆర్తమూరు, తాపేశ్వరం, పేకేటిపాకలు, ఇప్పనపాడు, పాలతోడు, మారేడుపాక, జడ్.మేడపాడు, ద్వారపూడి, చినద్వారపూడి, వేములపల్లి గ్రామాలు, కపిలేశ్వర పురంలోని నేలటూరు, వల్లూరు, నిడసనమెట్ట గ్రామాలు, రాయ వరంలోని మాచవరంర, సోమేశ్వరం గ్రామాలు, ఆలమూరులోని గుమ్మిలేరు, మోదుకూరు గ్రామాలలో పనిచేసే ఉద్యోగ, ఉపాధ్యా యులకు 14.5 శాతం ఇంటి అద్దె లభిస్తుంది.

గుంటూరు జిల్లా

## వేధింపులు ఆపకపోతే ఆందోళన

**మంగళగిరి :** ప్రభుత్వ నిబంధనలకు భిన్నంగా వ్యవహరిస్తూ, ఉపాధ్యాయులకు మానసిక వేధింపులకు గురిచేస్తున్న మంగళగిరి మున్సిపల్ కమీషనర్ తన వైఖరిని విడనాడకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని యుటియఫ్ గుంటూరు జిల్లా మరియు యుటియఫ్ మంగళగిరి పట్టణశాఖ నాయకులు హెచ్చరించారు. నవంబర్ 26న మంగళగిరి మున్సిపల్ కమీషనర్‌ను కలిసి ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నా ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు నిర్వహించడం, ఉపాధ్యాయులను సాయంత్రం సమయంలో కార్యాలయానికి పిలిచి, రాత్రి పొద్దుపోయేవరకూ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ మానసిక వేదనకు గురిచేయడం తగదన్నారు. ఉపాధ్యాయులు నివాస ధృవపత్రాలు, విద్యుత్ బిల్లులు, గ్యాస్ కనెక్షన్ వివరాలు కోరుతూ ఉత్తర్వులు జారీ చేయడం, వివరాలు అందించని వారి హెచ్ఆర్ఏ నిలిపివేస్తామని బెదిరించడం సరికాదన్నారు. వేతన బకాయిలు గురించి అడగటానికి కార్యాలయానికి వచ్చి మహిళా ఉపాధ్యాయులను అవహేళనగా మాట్లడటం తగదన్నారు. కమీషనర్ తన వైఖరి మార్చుకుని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలన్నారు.

కమీషనర్‌ను కలిసిన వారిలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎం. హనుమంతరావు, సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, జిల్లా కార్యదర్శులు యు.రాజశేఖర్, సీనియర్ నాయకులు డి.మాలకొండయ్య, ఎన్.కుమార్‌రాజ, మంగళగిరి పట్టణశాఖ అధ్యక్షులు యు. ఏడు కొండలు, ప్రధానకార్యదర్శి సైదానాయక్, కోటి రెడ్డి, రెహమాన్, నిర్మల, టి. శ్రీనివాసరావు, రోజ్‌రాణి, ఎ.వెంకటేశ్వర రావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా

కడప కార్పొరేషన్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా వున్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ భర్తీ చేయాలని నగర మేయరు మరియు కమీషనర్ వారికి కడప జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరపున వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3 సం॥లుగా కార్పొరేషన్ పరిధి ఉన్నత పాఠశాలల్లో వున్న హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్, పోస్టులు భర్తీ చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా ప్రమాణాలు పెంచాలంటే అర్హులకు ప్రమోషన్స్ ఇస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించిన వారవుతారు. అలా కాకుండా యేండ్ల తరబడి ప్రమోషన్స్ ఇవ్వకపోవటం నగర ఉన్నత పాఠశాలలను బలహీన పరచటమే అన్నారు. డిసెంబర్ 10లో ప్రమోషన్స్ ఇవ్వకపోతే డిసెంబర్ 17న కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు. అధికారులు ప్రమోషన్స్ ఇవ్వటానికి కలెక్టర్ జోక్యం చేసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి.లక్ష్మిరాజ (యుటియఫ్), నాయకులు జయరామయ్య, ఎం.క్రిష్ణయ్య పి.వెంకట్రామిరెడ్డి, జి.శ్రీనివాసులు, ఎస్.రామమోహన్ రెడ్డి, ఎస్వి రమణారెడ్డి, ఎల్.బాలశౌరిరెడ్డి, బి.శివారెడ్డి, ఎస్.హిదయతుల్లా, ఇక్బాల్, ఎం.శివార్జున, ఎస్.వి.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

## పాఠశాల నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలి

పాఠశాల నిధుల మంజూరుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నరసింహులు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.రామశేషయ్య, కె.సురేష్‌కుమార్ కోరారు. డిసెంబర్ 2న ఉపాధ్యాయుల పదోన్నతులు, పాఠశాల నిధులు, కన్నడ పాఠశాల సహాయ పోస్టులకు మంజూరుపై డిఇఓని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్ల నుంచి వివిధ కేటగిరిల్లో ఎలాంటి పదోన్నతులు చేపట్టలేదన్నారు. ప్రస్తుతం గ్రేడ్-2 ఉపాధ్యాయ ఖాళీలు 30 ఉండగా పాఠశాల సహాయక ఖాళీలు 100, పాఠశాల ప్రధానోపాధ్యాయ ఖాళీలు 80 ఉన్నాయని తెలిపారు. సకాలంలో పదోన్నతులు లేనందువల్ల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నష్టం వాటిల్లుతోందని చెప్పారు.

2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని పాఠశాలలకు సర్వశిక్ష అభియాన్ ద్వారా రావాల్సిన పాఠశాల నిర్వహణ నిధులు ఇప్పటివరకూ మంజూరు కాలేదని తెలిపారు. స్టేషనరీ, మరమ్మతు, విద్యుత్ బిల్లు, పాఠశాల పరిశుభ్రత, టిఎల్ఎం మెటీరియల్ సమకూర్చుకోలేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆదోని డివిజన్‌లోని హాలహర్వి, హొళగుంద, కౌతాళం, ఆదోని మండలాల్లో కన్నడ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలల్లో దాదాపు 5వేలమంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. 8 ఉన్నత పాఠశాలలకు కన్నడభాష పాఠశాల సహాయకుల పోస్టులు నేటి వరకు ఒక్కటి కూడా మంజూరు కాలేదన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తక్షణమే కన్నడ పాఠశాల గ్రేడ్-1 కన్నడ భాష పండిట్ పోస్టులను మంజూరు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శులు జె.సుధాకర్, హేమంత్‌కుమార్, సంధ్యారాణి పాల్గొన్నారు.

**SMS Alert**

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు.

**- సంపాదకవర్గం**

# సదస్సులు, సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

### కెజిబివి టీచర్లను రెగ్యులరైజ్ చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి)లో పనిచేస్తున్న సిఆర్‌టి టీచర్లను, స్పెషల్ ఆఫీసర్ల సర్వీస్‌లను రెగ్యులరైజ్ చేయాలని, పెరిగిన వేతనం సత్వరం పెంచాలని, మెటర్నటీ లీవ్‌లను మంజూరు చేయాలని, రెగ్యులర్ టీచర్లకు కల్పించే రాయితీలను సదుపాయాలను కల్పించాలని కెజిబివి టీచర్ల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం పిఎస్ఎన్ఎం ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాకుళం జిల్లా కెజిబివి టీచర్ల ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వాగ్దేవి అధ్యక్షతన కెజిబివి టీచర్ల జిల్లా కమిటీ సమావేశం నవంబర్ 6న జరిగింది.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ కెజిబివి టీచర్ల పోరాటానికి యుటియఫ్ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నదని తెలిపారు. టీచర్లను వేధిస్తే ఉపాధ్యాయుల ఆత్మ గౌరవానికి భంగం కల్గిస్తే సహిస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, సహాధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రెడ్డిమోహనరావు, బమ్మిడి శ్రీరామమూర్తి, చౌదరి రవీంద్ర, ఏపి మహిళా టీచర్ల ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బి.ధనలక్ష్మి, కెజిబివి టీచర్ల ఫెడరేషన్ నాయకులు శైలజ, శారదాదేవి తదితరులు ప్రసంగించారు. కెజిబివిలకు మేట్రిన్స్‌లను నియమించాలని సమావేశం తీర్మానించింది.

**తూర్పుగోదావరి జిల్లా**

**రాయవరం :**

### నూతన విద్యా విధానంపై విద్యా సదస్సు

తేదీన జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, పసలపూడి నందు నవంబర్ 15న యు.టి.ఎఫ్ రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో విద్యాసదస్సు జరిగింది. రాయవరం మండల శాఖ గౌరవాధ్యక్షులు కె.ఏడుకొండలు ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. సదస్సులో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు ప్రసంగించారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనపై జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడారు. సదస్సులో జిల్లా కార్యదర్శి యం.ఆర్.సి.మోహన్, పరిసర మండలాల బాధ్యులు జి.సుధాకర్, పంపన వెంకటేశ్వరరావు, సలాది శ్రీనివాస్, యం.వి.వి.సత్యనారాయణ, కె.జి.కె.రెడ్డి, డి.ఏడుకొండలు, వి.వి.నరసారెడ్డి, యం.ప్రదీప్‌కుమార్, మండల విద్యాశాఖాధికారి ఎన్.నాగరాజు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్, జి.మునిరెడ్డి, యం.ఐ.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ పి.బి.ముత్తారావుగారి స్మృతి - సంస్మరణ సభలు

యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ తొలి అధ్యక్షులు కా॥పి.బి.ముత్తారావు మరణించారు. ఉమ్మడి ఫెడరేషన్ తూర్పు గోదావరి జిల్లా శాఖకు అధ్యక్షునిగా ఆయన పనిచేశారు. నవంబర్ 16న రాజమండ్రిలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలు జరిగిన రోటరీ స్మశాన వాటిక యందు యు.టి.ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షు లు జి.ప్రభాకరవర్మ అధ్యక్షతన సంతాపసభ జరిగింది. సంతాప సభలో సి.పి.యం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి దువ్వాశేషబాబ్జీ మాట్లాడు తూ ముత్తారావుగారి జ్ఞాపకాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావలసిన అవసరం ఉన్నదన్నారు. ప్రజాశక్తి మేనేజర్ టి.యస్.ప్రకాష్ మాట్లాడు తూ నిబద్ధత కలిగిన నాయకుడు ముత్తారావు అని కొనియాడారు. యు.టి.ఎఫ్ మాజీ రాష్ట్రకార్యదర్శి పి.పుల్లయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఫెడరేషన్ కాలంలో చెన్నుపాటి అనుచరుడిగా పనిచేసి అదే ఒరవడితో యు.టి.ఎఫ్‌ని నిర్మించారన్నారు.జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబూరావు మాట్లాడుతూ అనేక నిర్బంధాలనెదుర్కొని ఉద్యమాలను నిర్మించారని అన్నారు. ఎ.వి.యస్‌గారి కుమారులు హైకోర్టు సీనియర్ న్యాయవాది అప్పారి సత్యప్రసాద్ మాట్లాడుతూ తనకున్న కుటుంబ సాన్నిహిత్యం, బంధుత్వం వల్ల వారి నుండి అనేక విషయాలు నేర్చుకున్నానన్నారు. సీనియర్ నాయకులు ఆర్.ప్రసాదరావు తనకు ముత్తారావు ప్రత్యక్ష గురువన్నారు. సి.పి.యం రాజమండ్రి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలో చొరవచూపేవారన్నారు. మాజీ జిల్లా కార్యదర్శి ఆర్.పి.దేవవాణి, సీనియర్ నాయకులు జానకీరామ్, ముత్తారావుగారి బంధుమిత్రులు మాట్లాడారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ఆహ్వానం పలికగా ఈ సంతాప సభకు ముత్తారావుగారి కుమారులు పి.మురళీకృష్ణ వందన సమర్పణ చేశారు. ఉభయగోదావరి జిల్లాల టీచర్ యం.ఎల్.సి రాము సూర్యారావు, మాజీ యం.ఎల్.సి కచ్చా జార్జి విక్టర్, యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ ఎన్.అరుణ కుమారి, యస్.జ్యోతిబసు, బేతినీడి శ్రీనివాసరావు, ఎన్.విశ్వనాథ్, యం.విజయగౌరి, టి.జి.వాషింగ్టన్, ఎ.షరీఫ్, యం.వెంకటేశ్వరరావు, సి.హెచ్.వి.రమణలు హాజరై నివాళులు అర్పించారు.

**అమలాపురం :**

నవంబర్ 17న ఎంప్లాయిస్ హోమ్, అమలాపురం నందు జిల్లా కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన పి.బి.ముత్తారావు గారి సంతాపసభ జరిగింది. సభలో సీనియర్ నాయకులు అప్పారి ఉమామహేశ్వరరావు, కడలి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. అమలాపురం ఎంప్లాయిస్ హోమ్ పరిసర మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

**సీతానగరం :**

నవంబర్ 22న మండల విద్యావనరుల కేంద్రం, సీతానగరం నందు సీతానగరం మండల అధ్యక్షులు ఆర్.పాపారావు అధ్యక్షతన పి.బి.ముత్తారావుగారి సంతాప సభ జరిగింది. సీనియర్ నాయకులు ఆర్.ప్రసాదరావు ముత్తారావుగారు ఉద్యమాన్ని నిర్మించిన ఘట్టాలను వివరించారు. సంతాప సభలో రాష్ట్రకౌన్సిలర్ యస్.త్రిమూర్తులు, మండల శాఖ బాధ్యులు కె.నాగేశ్వరరావు, ఆర్.పి.దేవవాణి, యం.తాతాజీ, కె.ఆర్.ఎ.రామకృష్ణ, వి.రత్నప్రసాద్, ఎ.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పి.గన్నవరం :**

తూర్పుగోదావరి పి.గన్నవరం యుటియఫ్ మండలశాఖ ఆధ్వర్యం లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయులు మండల తహశీల్దార్ బి.బేబిజ్ఞానాంబకు నవంబర్ 25న వినతిపత్రం అందజేసినారు. అనంతరం సుమారు 30మంది ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించి మానవహారం పాటించారు.

అనంతరం మండల యుటియఫ్ అధ్యక్షులు కత్తుల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్ కట్టా సురేష్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో 1,64,000 ఉద్యోగ, ఉపాధ్యాయులు, దేశ వ్యాప్తంగా 46,33,792మంది ఉద్యోగులు ఈ పథకంలో వుండి నష్టపోతున్నారని, చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల గౌరవ అధ్యక్షులు, ఎస్. సత్యం, ప్రధానకార్యదర్శి కెవి రమణ, సీనియర్ నాయకులు గెద్దం ఆనందరావు, గుప్తా, కెవి దుర్గాదేవి, బి.అచ్చుతాకుమారి మరియు పలువురు సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**

### 29న యుటియఫ్ చలో పార్లమెంట్

నూతన పెన్షన్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ అఖిలభారత స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఈ నెల 29వ తేదీన చేపట్టిన 'చలో ఢిల్లీ'ను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ ఐ. ప్రసాదరావు కోరారు. ప్రత్తిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నవంబర్ 19న జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎస్ విధానాన్ని తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీక రించాలని, కామన్ సర్వీస్ రూల్స్ రప్పించి, విద్యారంగంలో ఖాళీగా వున్న ఎంఇఓ, జూనియర్ లెక్చరర్స్, డిప్యూటీ డిఇఓ పోస్టులను త్వరిత గతిన భర్తీ చేయాలని ప్రసాదరావు ప్రభుత్వాన్ని కోరారు. యుటియఫ్ మండల గౌరవాధ్యక్షులు సిహెచ్ సత్యనారాయణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు శింగిలి దేవి, చిట్టిబాబు, రాపర్తి రామలింగేశ్వర రావు, ఎస్‌వి సూర్యనారాయణ, ఎంవి ప్రసాద్, చుక్కల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :**

తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురు మండల ఆఫీసు బేరర్ల సమావేశం వై.నాగేశ్వరరావు అధ్యక్షతన నవంబర్ 25న మండల విద్యావనరుల కేంద్రంలో జరిగింది. ముందుగా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, మొదటి తరం ఉద్యమ నాయకుడు చెన్నుపాటితో పరిచయం కలిగి, ఆయన ఆశయాల బాటలో ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ లోను, యుటియఫ్ స్థాపనలోను కీలకపాత్ర పోషించిన కామ్రేడ్ పిబి ముత్తారావు మృతికి ప్రముఖ సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీ కృష్ణ మృతికి సీనియర్ కార్యకర్త కె.సత్యనారాయణ ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు.

అనంతరం మండల ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసు ప్రవేశ పెట్టిన కార్యకలాపాలు, ఆఫీసు బేరర్ల పని విభజన నివేదికను చర్చించి సమస్యలు, ప్రాతినిధ్యాలు, పత్రిక, సంక్షేమ పథకం, మహిళా విభాగం, విద్యావికాస వేదిక, సమన్వయం తదితర విభాగాల పని విభజనను ఆమోదించి సంఘ కార్యకలాపాలు మరింత ఉత్సాహంతో ముందుకు తీసుకుపోవాలని నిర్ణయించారు. జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, జిల్లా, రాష్ట్ర రిపోర్టులు, స్టడీ సర్కిల్స్ నిర్వహణ గురించి వివరించారు.

సిపిఎస్ రద్దుకోసం ఈ నెల 29న చలో ఢిల్లీ విజయవంతం చేయాలని, జిల్లాలో పండిట్, పిఇటి తదితర కేడర్ల ప్రమోషన్లు జరపాలని, ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రప్పించి ప్రమోషన్లు ఇప్పించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలని, ఉపాధ్యాయులపై విద్యాశాఖ దాడులను తగ్గించి పాఠశాలల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, విద్యా వికాస వేదిక కార్య కలాపాలు విస్తృతపరిచి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని కోరుతూ తీర్మానించారు.

17మందికి 15మంది ఆఫీసు బేరర్స్ హాజరైన ఈ సమావేశంలో ఎ.కొండయ్య, టి.ఆర్.కె.గణపతిరావు, ఎమ్.భ్రమరాంబ, బి.పెద్దిరాజు, సిహెచ్ కేశవరావు, జె.శ్రీనివాస్, డిఆర్‌కె వర్మ, అలీనఖీ, ఎస్ఎల్ఎన్ ప్రసాద్, జి.నాగేశ్వరరావు, ఎమ్‌డిఎస్ హుస్సేన్, డి.సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడానికి, యుటియఫ్ సంఘాన్ని మరింతగా పటిష్టం చేయడానికి యుటియఫ్ కార్యవర్గం, సభ్యులు సమష్టిగా కృషి చేయాలని ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా పిలుపునిచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నవంబర్ 13న బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీల్లో బాపట్లలో జిల్లా సంఘ మహా సభలు, విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, విద్యా రంగంలో రాబోతున్న నూతన పోకడలు చర్చించి భవిష్యత్ కర్తవ్యాల ను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా నాయకులు ఎ.నాగేశ్వరరావు, ఎండి గౌస్, బి.ఆదిలక్ష్మి, పి.ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల :**




స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో యుటియఫ్ మాచర్ల, వెల్దుర్తి, దుర్గి శాఖల ప్రాంతీయ సమావేశం జరిగినది. ఈ సభకు వెల్దుర్తి శాఖ అధ్యక్షుడు ఎస్‌వివిఎస్ నాగరాజు అధ్యక్షతన వహించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యి సిపిఎస్ రద్దు కోరుతూ ఈ నెల 29న 'చలో ఢిల్లీ'కి సిపిఎస్ ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంతరావు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని, డిఏ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాచర్లకు 8 కి.మీ. దూరంలోని గ్రామాల ఉద్యోగులకు 14.5% హెచ్‌ఆర్‌ఏ దస్త్రం ప్రస్తుతం కలెక్టర్ కార్యాలయంలో ఉందనీ, వెంటనే వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎస్.గాలిబ్ సాహెబ్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.గోవిందు, జిల్లా ఆడిట్ మెంబర్ జెవిడి నాయక్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఉయ్యాల కోటేశ్వరరావు, కెవి నాగార్జునరాజు, ఏ.నాసర్‌రెడ్డి, విజె ఫ్రాంక్లిన్, ఏ.శ్రీనివాసరావు, సాగి శివరామయ్య, పి.బాబూరావు, పి.రామారావు, కె.కేశవరెడ్డి, ఎన్.రమేష్, బి.శ్రీనివాసరావు, పి.భాస్కర రావు, పి.పట్టాభిరామారావు, ఎస్‌కె ఆలీ ముస్తాఫా, బాల నాగమ్మ బాయి, జెవికెఎస్ ప్రసాద్, స్వామిప్రసాద్, మస్తాన్ షరీఫ్, వజ్రానంద్, హరిశంకర్, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాలలో చురుకుగా పాల్గొనాలి



**గుంటూరు :** యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ మహిళా ఉపాధ్యాయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 'మహిళా టీచర్స్ ఫోరం' వర్క్‌షాపు జరిగింది. యుటియఫ్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి అధ్యక్షన వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆలిండియా ఉమెన్ ఫోరం కో-కన్వీనర్ మరియు యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎం.విజయ గౌరి మాట్లాడుతూ మహిళా టీచర్లు అనేక రకాలుగా వివక్ష గురవు తున్నారని, లైంగిక వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పాఠశాలలను నాశనం చేసే విధంగా ఉంటున్నాయని, అటువంటి వినాశకర మార్పులను లోతుగా అర్థం చేసుకొని, వాటిని నిలువరించడానికి పోరాటం చేయాలని చెప్పారు. విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమ కోసం ఏపియుటియఫ్ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని మహిళా ఉపాధ్యాయులు కూడా సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా అటు ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడంతో పాటు, ఇటు మహిళా ఉపాధ్యాయుల సమస్యలను కూడా పరిష్కరిం చుకోవచ్చని అన్నారు.

ఆలిండియా ఉమెన్ ఫోరమ్ మెంబర్ మరియు స్టేట్ ఉమెన్ ఫోరమ్ కో-కన్వీనర్ సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ భారతదేశ మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయిపూలేని ఆదర్శంగా తీసుకొని మహిళా టీచర్లు పనిచేయాలని అన్నారు. ఎన్ని ఆటంకాలెదురైనా వాటిని అధిగమించి మహిళా ఉపాధ్యాయులు ఉద్యమాలలో ముందుకు రావాలన్నారు.

ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలపై పాఠ్యాంశాలలో గానీ, ప్రకటనలలో గానీ, ఏ స్థాయిలోనూ మహిళలపట్ల వివక్షతతో కూడిన అంశాలపై వివక్ష ఉండకూడదనీ, రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు అన్నింటా అమలు చేయాలని, మహిళా ఉపాధ్యాయులకు, బాలికల కు మరుగుదొడ్లు, విశ్రాంతి గదులలో నీటి సౌకర్యం కల్పించాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తీర్మానాలు చేశారు. బాలికలు అధికంగా ఉన్న పాఠశాలలకు మహిళా పిడిని ఇవ్వాలని, శానిటరీ నాప్‌కిన్స్ సరఫరా చేయాలని కోరారు.

అనంతరం జిల్లా స్థాయి ఉమెన్ ఫోరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు డి.లక్ష్మీపార్వతి, ఏఎన్ కుసుమకుమారి, ఎస్‌కె షకీలా బేగం, ఆర్.నిర్మల అన్ని మండలాల యుటియఫ్ సహాధ్యక్షులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**తిరుపతి :**

### ఎంఇఓల నియామకంలో సీనియార్టీ పరిగణించాలి

జిల్లా విద్యాశాఖాధికారి యిచ్చిన ఎంఇఓ నియామకాల ఉత్తర్వులు అసంబద్ధంగా వున్నాయని, సీనియార్టీని పాటించకుండా ఒక్కో మండలంలో ఒక్కో విధంగా వున్నాయని, వీటిని వెంటనే సవరించాలని లేని పక్షంలో ఆందోళన పూనుకుంటామని యుటియఫ్ చిత్తూరు జిల్లా శాఖ తిరుపతి కార్యాలయంలో నవంబర్ 17న ఏర్పాటుచేసిన సమావేశం డిమాండ్ చేసింది. సమావేశానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ సీనియార్టీ ప్రాతిపదికన నియామకాలు చేసి, ప్రధానోపాధ్యాయుల, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ జాబితాను వెంటనే తయారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, అధ్యక్షులు ఎం.సోమశేఖరనాయుడు ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి, కోశాధికారి ఎం.జనార్ధన్‌రెడ్డి, నాయకులు ఇ.చిన్నస్వామి, కె.ముత్యాలరెడ్డి, జివి రమణ, ఎం.నాగ భూషణం, బిర్లా నాయుడు, పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేయాలి - పార్లమెంట్ సభ్యులకు ప్రాతినిధ్యం

**తూర్పుగోదావరి జిల్లా**

**సి.పి.యస్. రద్దుకోరుతూ పార్లమెంట్ సభ్యులు శ్రీ తోట నరసింహంగారికి వినతి పత్రం**

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు కొరకు పార్లమెంట్‌లో ప్రస్తావించవలసినదిగా కోరుతూ నవంబర్ 26న యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రతినిధి బృందం కాకినాడ పార్లమెంట్ సభ్యులు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడర్ శ్రీ తోట నరసింహంగారికి వినతి పత్రాన్ని సమర్పించారు. పార్లమెంట్‌లో పి.ఎఫ్.ఆర్.డి.ఏ చట్టం రద్దు కొరకు ప్రయత్నించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతినిధి బృందంలో యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, జిల్లా కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శి సి.హెచ్.వి.రమణ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, కాకినాడ నగరశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.వి.వి. సుబ్బారావు, ఆర్.సూర్యచక్రం తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

2004 తరువాత నియమితులైన ఉపాధ్యాయ, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానం తిరిగి పునరుద్ధరించాలని, అందుకనుగుణంగా జరగబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చించాలని యుటియఫ్ చిత్తూరుజిల్లా శాఖ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు వి.వరప్రసాద్ రావు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.శివప్రసాద్‌లను కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.గుణశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్) విధానం ప్రకారం చెల్లిస్తున్న ఉద్యోగుల వాటా, ప్రభుత్వం వాటా పెన్షన్ నిధులు షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడం వలన ఉద్యోగి రిటైర్ అయిన తర్వాత చెల్లించే పెన్షన్ షేర్‌మార్కెట్‌లో విలువలపై ఆధారపడి చెల్లించబడుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో 1,64,000మందిపైగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని, కావున సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం కొనసాగించేలా రాబోయే పార్లమెంట్ సమావేశాలలో ఉపాధ్యాయ, ఉద్యోగుల పక్షాన చర్చించి వారి కుటుంబాలకు న్యాయం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎంపిలు ఇరువురూ సానులకూంగా స్పందించారు. వీరిని కలిసిన వారిలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఇ.చిన్న స్వామి, జివి రమణ, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగభూషణం, బండి మధుసూదన్‌రెడ్డి, దేవానంద్, మోహన్‌కుమార్ తదితరులు వున్నారు.

**అనంతపురం జిల్లా**

యుటియఫ్ అనంతపురం జిల్లాశాఖ ఆధ్వర్యంలో జెసి దివాకర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, అనంతపురం నియోజకవర్గం వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుచేసి పాతపెన్షన్ విధానం కొనసాగించేలా రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో ఉద్యోగులు, ఉపా ధ్యాయుల పక్షాన చర్చించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని అనంతపురం జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేయడమైనది.

జెసి దివాకర్‌రెడ్డి స్పందిస్తూ లిఖితపూర్వకంగా లేఖ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి, ఉద్యోగులు, ఉపాధ్యాయులు నష్టపోకుండా చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్ జిలాన్, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, కె.నాగేంద్ర, సహాధ్యక్షులు రమణయ్య, తాడిపత్రి ప్రాంత నాయకులు సూర్యనారాయణ, పెద్దన్, కిరణ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎస్ రద్దు కోరుతూ ఈ నెల 29న చేస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి**




**శ్రీకాకుళం జిల్లాల వంగర్‌లో** "సిపిఎస్ వద్దు - ప్రభుత్వ పెన్షన్ కావాలి" అని డిమాండ్ చేస్తూ వంగర యుటియఫ్ ఆధ్వర్యంలో ఒక రోజు నిరాహారదీక్ష నవంబర్ 22న జరిగింది. వంగర్ జెడ్‌పిటిసి సభ్యులు బొత్స వాసుదేవరావు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ అనేది ప్రభుత్వ ఉద్యోగి హక్కు దీనిని సాధించుటకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిపి ప్రతినిధి వై.దుర్గబాయి, మాజీ ఎంపిపి పైల వెంకటరమణ, మండల నాయకులు బొక్కెల సత్యం నాయుడు, బెజ్జిపురం త్రినాధరావులు శిబిరానికి హాజరై సంఘీభావం తెలియజేస్తూ సిపిఎస్ రద్దు కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోరుతూ యుటియఫ్ అనేక ఉద్యమాలు చేస్తున్నదని, దీని రద్దు కోరుతూ నవంబర్ 29న ఢిల్లీలో దేశంలో ఉన్న అందరు ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సంఘాలతో పనిలేకుండా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు బొత్స వెంకటరావు, పక్కి వాసు, కాంబోతుల రమణ, పల్ల మురళి, పి.శ్రీకర్, సిహెచ్. నారాయణరావు, వై.యేసోబు, తూముల సూర్యారావు, వి.ఉషారాణి, పి.జ్యోతి, సంతోషికుమారి, మల్లీశ్వరి, టి.జలజాక్షి తదితరులు పాల్గొన్నారు. ఎంపిడిఓ రామారావు పాల్గొన్నారు.

## ఏవి సత్యనారాయణ మృతి ఉద్యమానికి తీరని లోటు



ఏవిఎస్ అని గుంటూరు జిల్లా కార్యకర్తలచే ఆప్యాయంగా పిలువ బడే ఆత్మకూరి వెంకట సత్యనారాయణ (62) నవంబర్ 13న గుంటూరు జిల్లా తెనాలి లోని ఆయన స్వగృహంలో మరణించారు. ఎల్లప్పుడు నవ్వుతూ నవ్విస్తూ కనిపించే ఏవి సత్యనారాయణ గుంటూరు జిల్లా యుటియఫ్ కార్యదర్శిగా, యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్‌గాను, ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ల రచయితగా యుటియఫ్‌కు సేవలందించారు. ఐక్యఉపాధ్యాయ సంపాదక వర్గ సభ్యునిగా మార్చి 2006 నుండి ఫిబ్రవరి 2009 వరకు బాధ్యతలు నిర్వహించారు. 2014 ఫిబ్రవరిలో ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం కూడ వ్యాస రచయితగా పలు దినపత్రికలలో వ్యాసాలు వ్రాసేవారు.

ఆయన మృతదేహాన్ని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, విద్యా వికాస వేదిక కన్వీనర్ జి.ప్రభుదాస్, యుటియఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, సహాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, కార్యదర్శులు డెవిడ్‌రాజు, మహ్మద్ గయాసుద్దౌలా మరియు యుటియఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఆయన భౌతికకాయంపై యుటియఫ్ పతాకాన్ని కప్పి ఘనమైన నివాళి అర్పించారు. ఆయన మృతికి యుటియఫ్ రాష్ట్ర కమిటీ యుటియఫ్ గుంటూరు జిల్లా కమిటీ, యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకవర్గం సంతాపం తెలియజేశారు.

## అప్‌గ్రేడేషన్ పోస్టులు పాఠశాలకు కేటాయించాలి

జిల్లాల వారీగా విద్యార్థుల సంఖ్యనుబట్టి పండిట్స్, పిఇటి అప్‌గ్రేడేషన్ పోస్టులు మంజూరు చేసి ఉత్తర్వులు వెంటనే ఇప్పించాలని డిసెంబర్ 5న యుటియఫ్ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేసింది. ఆ మేరకు త్వరలో ఉత్తర్వులు ఇస్తామని పాఠశాల విద్యా సంచాలకులు కె.సంధ్యారాణి తెలిపారు. మెడికల్ బిల్స్ సత్వరమే పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

### మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్‌సి

మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 10వ పిఆర్‌సి వర్తింపజేయాలని కోరగా 2,3 రోజుల్లో ఉత్తర్వులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమతి హేమా మునివెంకటప్ప మరియు జాయింట్ సెక్రటరీ కె.నాగ మల్లేశ్వరరావులను కలిసి విజ్ఞప్తి చేయగా మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 10వ పిఆర్‌సి వర్తింపజేస్తూ 2,3 రోజుల్లో క్లియరెన్స్ ఇస్తామని చెప్పారు. యుటియఫ్‌తో పాటు మోడల్ స్కూల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ప్రభుత్వ ఉద్యోగులకు విద్యా ఋణము మంజూరుకై 2016-17 సం॥లో రెండు మరియు మూడు క్వార్టరులకు గ్రాంట్ విడుదల ఉత్తర్వు
   **జి.ఓ.ఆర్‌టి. నం.2227 ఆర్థిక, తేది.25.11.2016**
2. 2017 సంవత్సరానికి సాధారణ సెలవులు మరియు ఐచ్ఛిక సెలవుల జాబితా ఉత్తర్వు
   **జిఓ ఆర్‌టి నం. 2412, తేది.24.11.2016**
3. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకై జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ మరియు కన్సల్టివ్ సమావేశాలు నిర్వహించవలసిందిగా సూచనల ఉత్తర్వు
   **సిఎస్‌సి ఉత్తర్వు ఆర్‌సి నం.30/ఏఓ-1/2016; తేది.4.10.16**
4. రాష్ట్రంలో ఉప విద్యాశాఖాధికారి పోస్టులకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించుటకు సూచనల ఉత్తర్వు
   **సిఎస్‌సి ఉత్తర్వు ఆర్‌సి నం.20/2-1/2015; తేది.14.11.16**
5. పై ఉత్తర్వుకు సవరణ ఉత్తర్వు
   **సిఎస్‌సి ఉత్తర్వులు ఆర్‌సి నం.20/2.1/2015;తేది.30.11.16**

## పాఠకులకు గమనిక :

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగుతున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యథావిధిగా ప్రచురించ డానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం.

– సంపాదకవర్గం



### తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మృతికి సంతాపం

అన్నా డిఎంకె అధినేత్రిగా రాజకీయాల్లో ప్రవేశించి తమిళనాడు రాష్ట్రంలో పిన్న వయస్సులో ముఖ్యమంత్రి పదవీ చేపట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలతో సామాన్య ప్రజలను ఆకట్టుకున్న జయలిత మృతికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది.